# నవ్యయుగావతరణకు
# ఏకాదశ పుష్పాలు

మహాక్రాంతిదర్శి, వేదమూర్తి, తపోనిష్ఠ, యుగద్రష్ట, గాయత్రీ మంత్రద్రష్ట

**పండిత శ్రీరామశర్మ ఆచార్య** రచనల నుండి

సంకలన కర్త

**డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ** M.Sc., Ph.D.

# నవ్యయుగావతరణకు ఏకాదశ భృష్పాలు

ఎడిటర్: గురు సీతారామ్

శ్రీ ఖర నామ సంవత్సరం,
భాద్రపద శుద్ధ సప్తమి, ఆదివారం.
4.9.11

వెల: రూ. 140.00

ప్రతులకు:
పి. సీతారాముడు,
కోమటిగుంట,
కాళ్ల మండలము,
పశ్చిమ గోదావరి జిల్లా. 534 237.
ఫోన్ నెం. : 08816 - 241359,
90106 47325

డి.టి.పి. :
ఇంద్ర, కోమటిగుంట.

పబ్లిషర్స్ :
విశ్వకర్మ పబ్లికేషన్స్, కోమటిగుంట.

ప్రింటర్స్ :
సాయి ఆఫ్‌సెట్ ప్రింటర్స్, భీమవరం.

# నవ్యయుగావతరణకు
# ఏకాదశ పుష్పాలు

స్వర్గీయ శ్రీమతి దుక్కిపాటి శ్రీరంగనాయకమ్మగారి జ్ఞాపకార్థం
వారి అల్లుడు, కుమార్తె, శ్రీ జి. జయరామ్, జయప్రద దంపతులు,
హైదరాబాద్‌వారి సౌజన్యముతో
ఈ పుస్తకము పునర్ముద్రించబడినది



## విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | ఆలోచనా విధానములోని మార్పు పరిస్థితులను మారుస్తుంది | 6 |
| 2. | ఆలోచనా విధానంలో క్రాంతి (విచార క్రాంతి) (కామధేనువు - కల్పవృక్షము - పరసువేది) | 16 |
| 3. | నేటి యుగపు వాంఛ - ప్రతిభా పరిష్కారము మరియు సమయదానము | 24 |
| 4. | యుగశక్తిగా గాయత్రి అవతరణ - ప్రజ్ఞా అవతరణ | 34 |
| 5. | ఉపాసన - సాధన - ఆరాధన | 42 |
| 6. | గాయత్రి - సావిత్రి - కుండలిని | 52 |
| 7. | గాయత్రి మంత్ర మహాత్మ్యము | 64 |
| 8. | గాయత్రి శక్తిధారలతో సంబంధము పెట్టుకొనుటకు అనుష్ఠాన - పురశ్చరణ సాధనలు | 82 |
| 9. | యజ్ఞ విధానము యొక్క వైజ్ఞానికత | 95 |
| 10. | గాయత్రి విద్య మరియు మేధా యజ్ఞములు | 104 |
| 11. | తీర్థ పరంపర పునరుద్ధరణ - శక్తి పీఠ స్థాపన | 114 |



ఓం సాయి వేంకటేశ శ్రీరాం ఓం

పరిజనులకు నమస్కారము!

పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య సాహిత్యం నుండి డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు (మాస్టరుగారు) సంకలనం చేసిన 11 చిన్న పుస్తకాల సంపుటి 1997 ప్రాంతంలో శ్రీమతి ముక్కామల భవానీదేవిగారి (మాతాజీ, కాకివాయి) సౌజన్యముతో వెలువడినవి.

పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య యొక్క సుమారు 3600 పుస్తకాలు యొక్క సారాంశముగా ఈ 11 పుస్తకాలను మాస్టరుగారు అభివర్ణించారు.

పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య శత జయంతి సంవత్సరంగా పునః ప్రకాశము అయిన ఈ పుస్తకానికి విశేష ప్రచారం కలిగించవలసినదిగా పరిజనులను కోరుచున్నాను.

గురు సీతారామ్

నవ్యయుగావతరణకు ప్రథమ పుష్పము

# ఆలోచనా విధానములోని మార్పు పరిస్థితులను మారుస్తుంది

❋✧❋

✧ మారే కాలముతో పాటు ఆలోచనలు, ఆచరణ మారుతూ ఉంటాయి

✧ వ్యక్తి యొక్క వాస్తవిక సంపద అతని వ్యక్తిత్వము

✧ కాలాన్ని ఏ మాత్రము సదుపయోగము చేసుకున్నా, విపుల ధనరాశులు వర్షిస్తాయి

✧ శరీరము యొక్క కణకణములో సంపన్నత నిండివున్నది

✧ మనిషి వద్ద "శరీరము - మనస్సు - అంతః కరణము" అనే మూడు ఖజానాలు ఉన్నాయి

✧ సంపదను సదుపయోగము చేయగలిగేవారు ఈనాడు లేరనే చెప్పవచ్చు

✧ వ్యసనాలు, అపవ్యయము ఉన్నచోట సంపద ఉపయోగపడకపోగా,
అది ప్రమాదాలను కూడా కొనితెస్తుంది

✧ ఈనాటి కంటే వెయ్యో వంతు ఉపకరణాలు మాత్రమే పూర్వకాలంలో ఉన్నా,
అప్పుడే సుఖశాంతులు ఎక్కువ ఉండేవి

✧ శక్తిని సజ్జనులు మాత్రమే సదుపయోగం చేసుకోగలరు

✧ ఆధ్యాత్మిక భావనాత్మక స్థాయిని మార్చకుండా యుగ పరివర్తన జరుగదు

✧ రానున్న రోజులలో ఐక్యరాజ్య సమితి యొక్క కేంద్రము భారతదేశములో ఏర్పడుతుంది

✧ నూతన యుగపు మానవజాతి యొక్క 4 మానసిక లక్షణాలు
ఇంగిత జ్ఞానము - నిజాయితీ - బాధ్యత - ధైర్యము

✧ కుటీర పరిశ్రమలు వృద్ధి చెంది, తక్కువ జన సంఖ్య గల నగరములు పెరుగుతాయి

❋✧❋

బాల్యావస్థలో కుట్టించుకొన్న బట్టలు యువావస్థలో సరిపోవు.
కిశోర వయస్సులో కుట్టించుకొన్న బట్టలు ప్రౌఢస్థితిలో పనికిరావు.

వయస్సు పెరిగే కొలదీ శారీరిక పరివర్తన తప్పనిసరిగా జరుగుతుంది.
పెద్ద తరగతులలోకి చేరుతున్నపుడు ఆ స్థాయి పుస్తకములు సమకూర్చుకోవాలి.

❀ సమయము ఎల్లప్పుడూ ఒకేలాగా ఉండదు.

ప్రాచీన కాలములో వర్ణాశ్రమాల మీద ఆధారపడి అన్ని విధాలైన క్రియాకలాపాలు ఉండేవి.
ఇప్పుడు వాటిస్థానే క్రొత్త వ్యవస్థ జన్మిస్తోంది.

అతి ప్రాచీన కాలంలో రాళ్ళతో ఆనాటి మానవుడు ఆయుధాలు సమకూర్చుకొనేవాడు.
మధ్యకాలంలో ధనుర్బాణాలు, ఖడ్గములు, డాళ్ళు యుద్ధము యొక్క ప్రముఖ ఉపకరణాలు.
ఈనాడు ఆగ్నేయాస్త్రాలు లేకుండా ఏ పనీ జరుగదు.

❀ నమ్మకాలు, ఆలోచనలు, నిర్ధారణలు, క్రియాకలాపాలు సమయము యొక్క పరివర్తన వల్ల ప్రభావితము చెందకుండా ఉండవు.

శ్రీ ధర్మశాస్త్ర రచయితలు కూడ మారే కాలముతో పాటు నూతన నియమాలు ప్రతిపాదించారు.

ప్రాచీన కాలములో భూమిని త్రవ్వి గుహలు నిర్మించేవారు.
తరువాత పర్ణశాలలు నిర్మించడము ఎక్కువ సులభము, వీలు అనిపించింది.
ఈనాడు అనేక అంతస్థుల భవన నిర్మాణాలు ఇటుక, స్టీలు, కాంక్రీటు మొదలైన వాటితో జరుగుతున్నాయి.

❀ కాలము వెనుకకు మళ్ళదు.
నిరంతరము ముందుకు సాగుతూనే ఉంటుంది.
ప్రజల నమ్మకాలు, ఆలోచనా విధానాలు మారుతూ ఉంటాయి.

శ్రీ ఉపయోగపడని, పనికిరాని ప్రాచీన అలవాట్లను పూర్వజుల ప్రతిష్ఠను నిలబెట్టడానికి మొండిగా పాటించటము తెలివి అనిపించుకోదు.

## నిర్ధనులు ధనవంతులమనే ఆడంబరము ప్రదర్శించుట

రోమ్ నుండి భారత దర్శనం కోసం వచ్చిన దార్శనికుడు తిరిగి వెళుతూ ఉదాసీనముగా ఉన్నాడు. ఎందుకని అడుగగా అతను ఇలా అన్నాడు.

"ఎక్కువ మంది నిర్ధనులు ఉన్న భారతదేశములో
ధనవంతులమనే ప్రదర్శన, ఆడంబరము ఎక్కువ."

ఈ విధమైన ఆక్షేపణనే జపాన్ నుండి వచ్చిన శిష్యమండలి పునరుద్ఘాటించింది.

శ్రీ వ్యక్తి యొక్క వాస్తవిక సంపద అతని వ్యక్తిత్వము.

❋ మన దేశములో ధనవంతులుగా ఉండుట అంటే బద్ధకము, అపవ్యయము చేయుట అనే రెండు దుర్గుణాలు ఉన్నట్లే.

-- ఈ రెండింటి వల్ల దుర్వ్యసనముల ఒకపూర్తి బెటాలియన్ వెంటబడుతుంది.

పెళ్ళిళ్ళలో, ఇతరత్రా తిండికి వీరు చేసే ఖర్చులు చూస్తే వీరికి కుబేరుని ధనము ఎక్కడ నుండో లభించింది అనిపిస్తుంది.

ఈ విధమైన అనవసర ఖర్చులను అనేక కార్యక్రమాలలో చూడవచ్చును.

### *సగటు భారతీయుని బద్ధకము ఎంత ఎక్కువ అంటే,*

రోజుకి ఒక గంట కష్టపడి పనిచేయలేడు.
మిగతా కాలమంతా సినిమాలు చూచుట, ఆవారాల వలె తిరుగటమే.
పనిలేని మస్తిష్కములో ఏర్పడిన ఆలోచనల వల్ల పనికిరాని పనులు చేస్తాడు.

శ్రీ సర్వనాశనము అవుతున్న ఈ కాలమును ఏమాత్రము సదుపయోగము చేసుకోగలిగినా అనంత సామర్థ్యము, విపుల ధనరాశులు వర్షిస్తాయి.

చిల్లులున్న బిందెలోని చిల్లులను మూయగలిగితే నీరును నిలవ ఉంచుకొని దాహమును తీర్చుకొనగలము.

కాని శ్రమను సమయముతో కలుపలేని దౌర్భాగ్యమును ఏమనుకొనవలెను ?

❋ అనవసర ధనమును ప్రదర్శించుటకు ప్రేతపిశాచస్థాయి ఉన్మాదము శిరస్సునకెక్కి దిగకపోయిన ఏమి చేయగలము?

## మూడు రకముల ఉద్యానవన నిర్మాణములు :

శరీరము యొక్క కణకణములో సంపన్నత నిండి ఉన్నది.

① కాలమును, శ్రమను ఉపయోగించి శరీరములో ఉన్న అద్భుత సామర్థ్యములను వెలికి తీయ వచ్చును.

సువ్యవస్థిత, సర్వాంగ పూర్ణమైన పనిచేయుట వలన శ్రమ యొక్క మూల్యము పెరుగుతుంది, స్థాయి పెరుగుతుంది.

❋ సువ్యవస్థ, సర్వాంగములను మనస్సులో ఉంచుకొని చేసే శ్రమ, ప్రపంచంలోని ప్రగతిశీలురకు ఆశ్చర్యజనకమైన ఉన్నతిని ప్రసాదించి పెడుతుంది.

② సంపన్నత పొందుటకు కృషి చేయవలసిన ఇంకొక క్షేత్రము - విద్య.

విద్య యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొని దానిని సంపాదించుటకు ఉత్సాహము పెంచగలిగితే భౌతిక దృష్టిలో సమున్నతము చెందటానికి అవసరమైన వీలు సునాయాసముగా కలుగుతుంది.

పూజ్య గురుదేవులు జైలులో ఉన్నపుడు ఒక పాత ఇంగ్లీషు పేపరు ముక్క, బొగ్గు ద్వారా ఆంగ్లభాష నేర్చుకొన్నారు.

③ వ్యక్తి కృషి చేయవలసిన మూడవ క్షేత్రము - అంతఃకరణము.

❋ మానస సరోవరములోని జలములో మెదిలే తరంగాల వంటి భావ సంవేదనలు, గంగా భాగీరథిలో ఏర్పడే ఉత్తుంగ తరంగాల వంటి ఆలోచనలు ప్రతి అంతఃకరణములోనూ ఉంటాయి.

-- కఠోరత అనే బండరాయి అడ్డంగా ఉండుట వలన ఆ భావసంవేదనలు వెలికి రాలేకపోతున్నాయి.

శ్రీ సంకీర్ణ పరిధిని దాటి ఈ భావ సంవేదనలు బహిర్గతమయితే మనిషి ఉదారుడై, ఉచ్ఛస్థాయి సేవాసాధనాలు చేయడానికి తగిన శక్తిని పుంజుకొని ఋషివలె రూపొందుతాడు.

❋ నిజానికి మనిషి వద్ద శరీరము, మనస్సు, అంతఃకరణము అనే మూడు ఖజానాలు ఉన్నాయి. వాటి నుండి తన ఇష్టానుసారము (శ్రమతో) కావలసిన మణులను త్రవ్వి తీసుకొనవచ్చును.

***నేడు ఉన్న అతి పెద్ద రెండు సమస్యలు ఏమిటంటే,***

① ఇతరుల మీద ఆధారపడుట,

② స్వతంత్రముగా ఆలోచించలేకపోవుట,
చేయవలసినది జనాభిప్రాయమునకు విరుద్ధముగా ఉన్నప్పుడు దానిని ఆచరించలేకపోవుట.

***నేటి అతి భయంకర సమస్యలు ఏమిటంటే,***

మానవ చేతనత్వము యొక్క పరావలంబనము,
అంతఃస్ఫురణ మూర్ఛాస్థితిలో ఉండుట.

**దురుపయోగము జరిగితే లేమి ఎలా తగ్గుతుంది?**

మంచి విధానాలు లేక చెడు విధానాలు ఉపయోగించి సంపత్తి సంపాదించుట ఒక మెట్టు.

విపులమైన ధన సంగ్రహకర్తలు అనేకమంది ఉన్నారు.

కాని ఆ సంపత్తిని సదుపయోగము చేసే ప్రతిభ గలవారు లేరనే చెప్పవచ్చు.

- ధన సంపాదనా కౌశలము, దానిని సవ్యముగా ఉపయోగించుకొనే ప్రతిభ ఒకేచోట లభ్యమయిన ఎంత బాగుండును?

- ప్రజల ఆలోచనా ధోరణిని దిగ్భ్రాంతి చేయుటకు సాహిత్యకారుల, కళాకారుల, ధర్మోపదేశకుల, నేతల యొక్క బాధ్యత సంపూర్ణముగా ఉన్నది.

-- నేటి అనాచారము ఇంతగా పెరుగుటకు కారణము వీరే.

- అపవ్యయమును ఆపి,
ఉదారముగా, ఉన్న వనరులను ఉపయోగించుకొనుట మొదట నేర్చుకోవాలి.

**సాధనముల కంటె సద్గుణములు ఎక్కువ అవసరము**

ఎక్కడ అవసరము ఉన్నదో, లేమి ఉన్నదో అక్కడ సాధన సంపత్తి పెంచుకోమని సలహా ఇస్తారు. కాని వ్యసనములు, అపవ్యయము ఉన్నచోట పెరిగిన సంపత్తి ఉపయోగపడకపోగా అది ప్రమాదాలను కూడ కొనితెస్తుంది.

- సాధన సంపత్తి ఎలా ఉన్నా, ఎంత సంపాదించినా, ఉదారత, ప్రామాణికత, పరమార్థ పరాయణత అనేమూడు గుణాలు ఉన్నప్పుడు మాత్రమే సమున్నతమైన సుఖాలు లభిస్తాయి.

అత్యధిక సాధన సంపత్తి ఉన్నవారు సుఖముగా లేకపోవుచున్నారు.

ఏ విధమైన సంపత్తిలేని సాధువులు, బ్రాహ్మణులు, వానప్రస్థులు, పరివ్రాజక సముదాయాలు తమ దేశవాసుల స్థాయిని ప్రగతి పథములో పెట్టి అన్ని రంగాలలోను సుసంపన్నతను, సుసంస్కారపూరిత వాతావరణాన్ని, తమలోని సద్భావముల వల్ల ఎలా నింపారో తెలుసుకొని, ఉదార పరస్పర సహయోగ పూరిత పరమార్థ లక్షణాలు ఎంత గొప్పవో తెలుసుకొనవచ్చు.

- పరిస్థితులను ఎలా మార్చాలి అనేదానికి రకరకముల స్థాయి వ్యక్తులు రకరకముల జవాబులు ఇచ్చినా, మనమందరము పరిస్థితులకు జన్మధాత్రి మనఃస్థితియే అని తెలుసుకోవాలి.

- మనస్సులో ఉన్న అవాంఛనీయతలను తుడిచివేసి శక్తిశాలి ఆలోచనా విధానాన్ని ప్రవేశపెట్టుకొన గలిగితే, ఈనాటి విపరీత ధోరణులను తలక్రిందులు చేసి భవ్యమైన నూతన పరిస్థితులు నిర్మించవచ్చు.

## నవసృజన కొరకు మహాకాలుని సన్నాహాలు

కొన్ని సమయాలలో అనాచారము అంటువ్యాధి వలె ప్రబలుతుంది.
దుష్ట ఆలోచనలు, భ్రష్ట ఆచరణ ఈనాడు సర్వసామాన్యములు అయినాయి.

ఈనాటి కాలము ప్రగతి యుగముగా కీర్తింపబడి, సుఖమునిచ్చే అనేక సాధనసంపత్తులు సమీకరించబడినవి.

❀ కానీ ఇందులో వెయ్యోవంతు ఉపకరణాలు మాత్రమే పూర్వకాలంలో ఉన్నా, అప్పుడే సుఖశాంతులు ఎక్కువ ఉండేవి.

✍ శక్తిని సజ్జనులు మాత్రమే సదుపయోగం చేసుకోగలరు.

మోసం, కుతంత్రాలకు అలవాటుబడ్డ బుద్ధి ఔచిత్యము యొక్క మర్యాద మరిచిపోయింది.

కాని సృష్టికర్త అంకుశము తన చేతిలో ఉంచుకొని, ఈనాడు 600 కోట్లను దాటుతున్నా మానవ సముదాయానికి సముచిత సాధనములు చేకూర్చే దయ చూపిన ఆయన, మర్యాదోల్లంఘన చేస్తే తగిన దండ విధానము కూడా రూపొందించారు.

కాని ఆయన ఒక ప్రక్క దండించుటను,
ఇంకొక ప్రక్క నూతన నిర్మాణాత్మక కార్యక్రమాలను కూడా ప్రోధి చేస్తూ ఉంటారు.

శాంతికుంజ్‌లో నేడు జరుగుతున్న క్రియాకలాపాలు మహాకాలుని కోరిక ప్రకారం నిర్మాణాత్మక దిశ కలిగి ఉన్నవి.

ఈనాడు ఏదో విధంగా అయినా వైభవం సముపార్జించుటయే లక్ష్యం అయింది.

కాని శాంతికుంజ్‌లో ఈ మాన్యత తప్పు అని, చాలా మంది ఈ రీతి నీతిని సమర్థించినా, అది కూడదని చేసే ప్రతిపాదన స్వీకరించబడుచున్నది. లోకమానసమును ఎదిరించి నీతి, నిష్ఠా, సమాజ నిష్ఠాలాంటి ఆదర్శములను తిరిగి ప్రవేశపెట్టాలి అనే భావనకు బలం లభిస్తున్నది.

✍ ఆధ్యాత్మిక, భావనాత్మక స్థాయిని మార్చకుండా యుగ పరివర్తన జరుగదు.

దానికి కావలసిన పృష్ఠభూమి (బ్యాక్‌గ్రౌండ్) తర్క, తథ్య, ప్రమాణాలతో బౌద్ధిక ఆధారంగా నిర్మించబడాలి. దానిని ఆచరణలో పెట్టగలిగే శక్తి ప్రవాహ నిర్మాణం కూడా జరగాలి.

శాంతికుంజ్‌లోని 5 రోజుల ప్రశిక్షణ కార్యక్రమంలో, ఆలోచనా క్రాంతి ద్వారా, వ్యక్తి తన నిత్యజీవితంలో మార్పులు చేసుకొనుటకు ఒప్పుకుంటాడు.

ఒక విధంగా ఈ మార్పు రాబోయే యుగ పరివర్తనకు అంకురం.

**21వ శతాబ్ది ఎలా ఉంటుంది?**

దీనిని బట్టి మన ప్రయత్నాల దిశను, తీవ్రతను నిర్ధారించుకొనవచ్చును.

నేటి పరిస్థితులు కింకర్తవ్య విమూఢత కలుగచేసేవిగా వున్నాయి.

❋ కేవలం భౌతిక సుఖాన్వేషణ లక్ష్యంగా ఉన్న విజ్ఞానం, సుఖ సామగ్రిని విపరీతంగా పెంచింది.

-- ఈనాటి స్వేచ్ఛాచారాలు, అవధులు లేని "స్వ" కేంద్రిత జీవితం వల్ల, ఇతరుల గురించి పట్టించుకొనకపోవుట వల్ల, బుద్ధి భ్రష్టత వల్ల, ఏ క్షణమైనా సంపూర్ణ వినాశం తప్పదు అన్న స్థిర నిశ్చయానికి బుద్ధివాదులందరూ ఏకగ్రీవంగా వచ్చారు.

శ్రీ విజ్ఞానం ద్వారా లభించిన యంత్రములు ఈ విపరీత పరిస్థితులకు కారణం కాదు. వాటి దురుపయోగమే కారణం.

❋ అనేక మంది ఋషులు, మహాత్ములు, దివ్యద్రష్టలు 1980 నుండి 2000 సం॥ వరకు సంధి కాలము అని తెలిపారు.

ఈ కాలంలో సూక్ష్మజగత్తు నుంచి కాలపురుషుని నిర్దేశానుసారం ప్రవహిస్తున్న శక్తిధారలు రెండు రకాలు.

① నష్టపరిచే ప్రభావం గలవి.

② సృజనాత్మక శక్తి గలవి.

సంపూర్ణ ఖనిజ, వృక్ష, జంతు, మానవ సముదాయం, పై రెండు శక్తిధారలతో సంబంధం ఏర్పరచుకొని తీరాలి. మూడవ ప్రత్యామ్నాయం ఎన్నుకొనుటకు లేదు.

❋ 2000 ఎ.డి. తర్వాత రానున్న సత్యయుగపు ఘోషణకు నాలుగు ఆధారములు ఉన్నాయి.

**(1) దివ్యదృష్టి సంపన్న వ్యక్తుల అంతఃస్ఫురణ**

నాస్ట్రడామస్, షోపెన్‌హర్, కీరో, జీన్ డిక్సన్, ఎడ్గర్ కేసీ, మదర్ శిప్‌టన్, ప్రొ॥ హరార్, హెచ్. డబ్ల్యు. ఆర్మస్ట్రాంగ్, అరవిందులు, వివేకానంద, సయ్యద్ కుత్బు మొదలగు వారు తమ అతీంద్రియ స్ఫురణతో రానున్న కాలమును స్పష్టముగా దర్శించారు.

❋ వీరందరి ప్రకారము 1999 వరకు ధ్వంసాత్మక ప్రవృత్తి అత్యధికంగా ఉన్నట్టు కనిపించినా 2000 సం॥ నాటికి సృజనాత్మక నవనిర్మాణ క్రియాకలాపాలు చాలా స్పష్టమైన రూపురేఖలు దాలుస్తాయి.

శ్రీ వీరందరి ప్రకారము ఐక్యరాజ్య సమితి క్రియాకలాపాలు అంతర్గత సంబంధాలు ఏర్పరుచుకునే కేంద్రము భారతదేశములో ఏర్పడుతుంది.

**(2) ధర్మ గ్రంథములలో వర్ణించబడిన భవిష్యత్ కథనములు**

శ్రీమద్భాగవతము, వాల్మీకి రామాయణము, హరివంశ పురాణము, మహాభారతము, ఓల్డ్ టెస్ట్‌మెంట్, ఖురాన్ మొదలగు ధర్మగ్రంథములలో యుగము మారేముందు ఉండే పరిస్థితుల వర్ణన నేటి పరిస్థితులకు సరిపోతుంది.

**(3) జ్యోతిర్విజ్ఞానము - ఫలిత జ్యోతిష గణనములు**

గ్రహములను బట్టి చేసిన అనేక విధములైన ఫలిత జ్యోతిష లెక్కలు కూడ 21వ శతాబ్ది సత్య, ధర్మ, శాంతి త్రివేణిగా అభివర్ణిస్తున్నాయి.

**(4) నేటి వైజ్ఞానికుల అభిప్రాయములు**

❋ ఈ కాలపు వైజ్ఞానికులు, సమాజ శాస్త్రజ్ఞులు, రాజనీతి శాస్త్రజ్ఞులు మొదలగువారు తాము సేకరించిన వివరాలన్నిటిని విశ్లేషించి 21వ శతాబ్దములో సంపూర్ణ మానవజాతి అంతరించకపోతే సత్యయుగపు పరిస్థితులు మరల ఏర్పడవచ్చునని భావిస్తున్నారు.

**ఉజ్వల భవిష్య నిర్మాణము కొరకు నమూనా విచారక్రాంతి**

**(థాట్ రివల్యూషన్)**

ఈనాడు ప్రపంచంలో కాల పురుషుని ద్వారా ప్రసరింపబడుతోన్న ధ్వంసాత్మకమైన శక్తిధారల నుండి సృజనాత్మక శక్తిధారలను వేరుచేసి వాటిని ఉపయోగించే ప్రయత్నము చేయాలి.

ఈనాడు కాలము అతి ప్రచండమైన వేగాన్ని సంతరించుకున్నది. కొన్ని వేల సంవత్సరములు పట్టెడి కార్యక్రమములు ఈనాడు లభించిన యంత్ర సంపత్తి వల్ల కొన్ని సంవత్సరములలోనే పూర్తి చేయగలుగుచున్నాము.

❋ మహాకాలుని సృజనాత్మక శక్తికి, తదనురూపమైనటువంటి గాయత్రీ మహాశక్తి ఈనాడు యుగశక్తిగా అవిర్భవిస్తోంది. గాయత్రీ తత్వ జ్ఞానము నేటి యాంత్రిక సంపత్తి కలిసి నూతన యుగమునకు కావలసిన మార్పులు మొదట సూక్ష్మ జగత్తులోను, తద్వారా ఏర్పడిన జంఝామారుతము ప్రజాభిప్రాయాన్ని నిర్మాణాత్మక దిశకు మారుస్తుంది.

-- మానవ దుర్బుద్ధి వలన ఏర్పడిన ఈనాటి వాతావరణము త్వరలో మంచిగా మారుతుంది.

శ్రీ ఈనాడు ఉన్న పరిస్థితులను మార్చుటకు (1) బుద్ధిబలము (2) శాసనబలము (3) ధనబలం యొక్క త్రివిధ శక్తులను నవయుగావతరణము కొరకు వినియోగించగలిగే, నాల్గవశక్తి అచ్చటచ్చట మిణుకుమిణుకు మంటూ కనిపించుచున్నది.

-- అతి త్వరలో ఇది "ప్రఖర ప్రతిభ"గా ప్రకటీకృతమవుతుంది.

**ఈ శక్తి యొక్క గొప్పతనము ఏమిటంటే,**

దీని యొక్క ఉచ్ఛస్థరీయ భావ సంవేదనలు, శ్రద్ధ, ప్రజ్ఞ, నిష్ఠ వంటి తత్వములు.

**నాలుగు చరణముల నూతన యుగధర్మము**

శ్రీ నిత్య జీవితములో నాలుగు మానసిక లక్షణములు క్రొత్త యుగపు వ్యక్తులు కలిగి ఉంటారు.

① ఇంగిత జ్ఞానము : తాత్కాలిక లాభము కాకుండా దూరదృష్టి గల వివేకపూర్ణ నిర్ణయములనే అమలుపరుస్తారు.

② నిజాయితీ : ఇతరులు మన ఎడల ఏవిధముగా ప్రవర్తించాలని కోరుకుంటామో, వారి యెడల అదే విధముగా ప్రవర్తించటము.

③ బాధ్యత : మానవుడు పృథ్వి మీదకు పంపబడిన పరమాత్ముని రాకుమారుడు. ఈ విశ్వ ఉద్యాన వనాన్ని సక్రమంగా ఉంచుట, ఇతరులు కూడ ఆ బాధ్యతను పాటించేటట్లు చేయుట.

④ ధైర్యము : నియమ ప్రకారము శాస్త్రీయముగా కర్మ ఆచరించినపుడు ఫలితము తప్పక లభిస్తుంది. ఓర్పు కోల్పోకుండా లక్ష్యశుద్ధితో తగిన ప్రయత్నాలు చేస్తూ ఉండాలి.

**రానున్న శతాబ్దపు అధిష్ఠాత సూర్యుడు**

"సూర్య ఆత్మా జగతస్థుషశ్చ"- ఈ సంపూర్ణ సౌరమండలము సూర్యుని వల్లనే గతిశీలమై ఉన్నది. పృథ్వి మీదే కాక ఇతర గ్రహములలో కూడ ఉన్న ఖనిజ, వృక్ష జీవము లన్నింటిని నియమనము చేసే శక్తి సూర్యుడే. సంపూర్ణ సౌర మండలములో జరిగే మార్పులు, చేర్పులకు కారణము సూర్యుడే.

ఇది అతని భౌతిక స్థూల పరిచయము మాత్రమే.

❋ అతని సూక్ష్మ ఆధ్యాత్మిక స్వరూపము అంతఃకరణములో ప్రేరణ, ప్రకాశము, సాహసము, ఉత్సాహము, పరాక్రమము మొదలగునవి ఇవ్వగలదు.

-- ఈ స్వరూపాన్ని ఆధ్యాత్మిక భాషలో "సవిత" అంటారు.

❋ సాధకునిలో ఓజస్సు, తేజస్సు, వర్చస్సు ఈ సవితాశక్తి ఇస్తుంది.

సూర్యపుత్రుడైన కర్ణుడి కవచ కుండలములుగా ఈ శక్తి ఆవిర్భవించినది.

రఘువంశీయుల ఉపాస్య దేవత ఈ సవితయే.

యుగమును మార్చడానికి కావలసిన ప్రఖర ప్రతిభను పెంపుదల చేసి మహామానవుల ఉత్పాదన అభివర్ధనముల కొరకు సవిత యొక్క చేతనాశక్తిని ఉపయోగించుటకు ఉచ్ఛస్థాయి ఆత్మలు తమ సూక్ష్మ శరీరముతో విశిష్ట ప్రయోగములు చేస్తున్నాయి.

❋ సవితా శక్తిని ప్రోది చేసే గాయత్రీ మంత్ర ఉపాసన సర్వజనీన మవుతుంది.

**జరగబోయే ముఖ్య మార్పులు**

① పెద్ద పెద్ద నగరాలు ఏర్పడుట తగ్గి,
కుటీర పరిశ్రమలు వృద్ధి చెంది,
తక్కువ జనసంఖ్య గల నగరములు పెరుగుతాయి.

② ప్రజలు తమ అవసరముల కొరకు కావలసిన వనరులను సమయదానము, అంశదానము వల్ల ఏర్పరచుకొంటారు.

③ రానున్న ఊర్జా సంకటము సూర్యశక్తిని వినియోగించుకొనుట వల్ల నివారింపబడుతుంది.

④ సముద్ర జలమును మంచి నీటిగా మారుస్తారు.

⑤ కార్యక్రమాలలో, విధులలో స్త్రీ, పురుష భేదము పాటించరు.

⑥ భావములలో ఉత్కృష్టత వచ్చి సేవా కార్యక్రమాలు ఆడంబరాలుగా కాక సహజంగా జరుగుతాయి.



నవ్యయుగావతరణకు ద్వితీయ పుష్పము

# ఆలోచనావిధానంలో క్రాంతి

# (విచార క్రాంతి)

## కామధేనువు - కల్పవృక్షము - పరసువేది

❋✧❋

- ✧ మనిషికి చాలా ప్రియమైనది "ప్రాణము"
- ✧ మానవజాతికి అందించబడిన ఋషికల్ప అమృతము - "బ్రహ్మ జ్ఞానము"
- ✧ శారీరిక అమృతత్వమును కోరుకొనుట బాధలను కొనితెచ్చుకొనుటయే
- ✧ బ్రహ్మజ్ఞానము అనే అమృతము, దేవలోకపు అమృతము కంటే చాలా గొప్పది
- ✧ మనిషికి ఉండే మూడు ప్రధానమైన కోరికలు,
  జీవనేచ్ఛ - ధనేచ్ఛ - సర్వకార్యముల సఫలత
- ✧ స్పర్శ మాత్రము చేత అల్ప వస్తువును బహుమూల్యముగా మార్చే పరసువేది - "ప్రేమ"
- ✧ శుభ ఆలోచనలు అనే హవన సామగ్రిని, "జీవితము" అనే అగ్నిహోత్రములో హోమము చేసే బ్రహ్మయజ్ఞము, సంపూర్ణ విశ్వములోని అన్ని యజ్ఞముల కంటే సర్వోత్కృష్టమైనది
- ✧ ఆలోచనలు ఎప్పుడూ నశించవు
- ✧ సుఖ శాంతికి ఆధారమైన ఆలోచన, "నాకు ఏమీ వద్దు, అంతా మీరే తీసుకోండి"
- ✧ భూమి మీద ఉన్న కల్పవృక్షము పేరు - "తపశ్చర్య"
- ✧ లక్ష్యం ఎంత కష్టసాధ్యమైనా ఉత్సాహము, స్ఫూర్తి, సాహసము, ధైర్యములతో దృఢముగా ఉండి నిరంతరము శ్రమించుటే "తపస్సు"

❋✧❋

## కామధేనువు

మనిషికి చాలా ప్రియమైనది ప్రాణము.

ఎంత దీన దశలో ఉన్నా మృత్యువును కోరడు.

ఒక కట్టెలు కొట్టేవాడు అడవికి వెళ్ళాడు. తలలో కురుపులు, శరీరము జ్వరముతో ఉంది. మెల్లగా తనకు కావలసిన కట్టెలను ఒకచోట చేర్చుకొన్నాడు. కట్టెల మోపు చాలా బరువుగా అనిపించి "ఈ బాధలు పడటంకంటె చనిపోతే మేలు!" అనుకొన్నాడు.

అతను అనుకున్నదే తడవుగా మృత్యువు అతని ముందు నుంచుంది. "ఎందుకు పిలిచావు? నీ పని చేయుటకు నేను తయారుగా ఉన్నాను" అని అంది.

మృత్యువుని చూసి అతను గాభరాపడి, "ఈ కట్టెల మోపు చాలా బరువుగా ఉంది. మీరు దీనిని ఎత్తి నా శిరస్సు మీద పెట్టుటకు సహాయపడతారేమో అని పిలిచాను" అన్నాడు.

మృత్యువు మనస్సులో నవ్వుకుంటూ సహాయం చేసి అంతర్ధానము అయింది.

అనేక మహాపురుషులు అమరులయ్యారు అనే కథలు అనేక దేశాలలో ప్రచారంలోఉన్నా, ప్రత్యక్షంగా అమరత్వం పొందిన వారిని ఎవరూ చూడలేదు.

❖ ప్రపంచము నిరంతరము గతిశీలముగా ఉంటూ, పరివర్తన చెందే కణములతో నిర్మించబడినది. అందువల్ల అరుగుదల తద్వారా నశించుట తప్పదు.

రాముడు, కృష్ణుడు, క్రీస్తు, బుద్ధుడు, మహమ్మద్, అనేకమంది యోగులు, అవతారాలు, దేవదూతలు- ఎవరూ అమరులు కాలేకపోయారు.

కానీ అతి ప్రాచీన కాలము నుండి మానవుడు అమృతత్వం కోరుతూనే ఉన్నాడు.

అనేక కథలు, కాల్పనిక సంఘటనలు అమృతం గురించి ప్రచారంలో ఉన్నాయి.

అంటే "అమృతం" అనే పదార్థం ప్రపంచంలో లేదా?

"ఉంది. ఖచ్చితంగా ఉంది" అంటారు గురుదేవులు.

❖ అత్యంత ఉగ్ర ఆధ్యాత్మిక సాధనముల ద్వారా మన ఋషులు ఈ "అమృతము" వెతికి, మనకు అందించారు.

-- దీనిని ఎవరైనా సులభంగా పొందగలరు,
ప్రత్యక్షంగా అనుభవంలోకి తెచ్చుకోగలరు.

-- అమరత్వం పొందితే లభించే సంతోషము, శాంతి, ప్రసన్నత, సాహసము ఈ ఋషికల్ప-అమృతం అందచేస్తుంది.

శ్రీ ఈ అమృతమునకే ఇంకొక పేరు - "బ్రహ్మ జ్ఞానం".

-- శరీర పరిధి నుంచి, వ్యక్తిని ఆత్మభావంలోకి తీసుకొని వెళ్ళే మానసిక శిక్షణ - "బ్రహ్మవిద్య".

-- నశ్వరమైన భావనల నుంచి అమరత్వములోకి తీసుకొని వెళుతుంది ఈ బ్రహ్మవిద్య.

❖ నీవు శరీరము కాదు, ఆత్మవు.
ఆత్మకు మృత్యువు లేదు. అది అజర, అమర, శాశ్వత, సనాతనమైనది.
మనిషి బట్టలు మార్చినట్లే ఆత్మ శరీరములను మార్చుకుంటుంది.

శ్రీ "నేను పవిత్ర, అవినాశీ, నిర్లిప్త ఆత్మను" అనే సత్యాన్ని స్వీకరించుట - అమరత్వ ప్రాప్తి.

❖ బ్రహ్మవిద్య భూలోక అమృతం.
దీనిని త్రాగిన వ్యక్తి దివ్యదృష్టి పొందుతాడు.

శ్రీ శారీరిక అమృతత్వమును కోరుకొనుట చాలా బాధలను కొనితెచ్చుకొనుటయే.

ఒక ధర్మగ్రంథములో ఈ కథ ఉంది.

ఖ్వాజా ఖిజర దయవల్ల అలెగ్జాండర్ అమృతం ప్రవహిస్తున్న ప్రాంతము చేరుకొన్నాడు. అతను అమృతం త్రాగబోతుంటే ఒక కాకి యిలా అరిచింది,

"ఓ దౌర్భాగ్యవంతుడా, దయచేసి ఈ నీటిని త్రాగకు!"
అలెగ్జాండర్ ఆశ్చర్యపోయి, "ఎందుకు?" అన్నాడు.

దానికి కాకి యిలా జవాబు చెప్పింది. "ఒకసారి దురదృష్టవశాత్తు నేను ఒక చుక్క నీటిని త్రాగాను. ఇప్పుడు నేను ముసలిదానినై, బలహీనురాలినైనాను. నా కూడా ఉండే వారు ఎప్పుడో చనిపోయారు. వారిని గుర్తుచేసుకుని బాధపడుట నా ఇప్పటి నిత్యకర్మ.

ఒంటరిగా ఉంటూ, నవజాత శిశువుల ఉల్లాసం చూసి మనస్సు చంపుకొని జీవిస్తున్నాను. నాకు జీవించాలని లేదు. మృత్యువు రాదు. జాగ్రత్త! నీకూ నా గతే పడుతుంది".

కొంత సేపు ఆలోచించి అలెగ్జాండర్ అమృతం త్రాగకుండా తిరిగి వచ్చేశాడు.

✣ శారీరిక అమరత్వం ఎప్పుడో ఒకప్పుడు దుఃఖ కారణం అవుతుంది.
ఆధ్యాత్మిక అమృతమే మనిషికి శాంతి, సంతోషము ఇవ్వగలదు.

☝ "బ్రహ్మజ్ఞానము" అనే అమృతం, దేవలోకపు అమృతం కంటే చాలా గొప్పది.

**పరసువేది**

ఏ వస్తువు స్పర్శ మాత్రం చేత ఇనుము లాంటి లోహములు బంగారముగా మారుతాయో, అటువంటి పదార్థము తయారుచేయాలని ప్రపంచంలో చాలామంది ప్రయత్నిస్తూ ఉంటారు.

ప్రపంచంలో మనిషికి మూడు కోరికలు చాలా తీవ్రమైనవి.

① జీవనేచ్ఛ

② ధనేచ్ఛ

③ సర్వకార్యములలో సఫలత

✣ మొదటి కోరిక తీరడానికి - అమృతము (కామధేనువు),
రెండవ దాని కొరకు - పరసువేది (సమృద్ధి భావము),
మూడవ దాని కొరకు - కల్పవృక్షము (సద్భావనలు), (జ్ఞానము) అనే కల్పనలు నిర్మించుకున్నాడు.

నిజానికి అనేక మంది అనేక రకాల పద్ధతులను అవలంబించి పరసువేది తయారుచేసే ప్రయత్నాలు చేశారు. దానిలో వారు సఫలీకృతం అయినా అది ప్రపంచానికి అవసరము లేదు.

***ఎందుకంటే,***

అర్థశాస్త్ర నియమానుసారం ధనము "శ్రమ" మరియు "యోగ్యత" యొక్క స్థూల రూపం.

✣ శ్రమ, సామర్థ్యం లేకుండా అత్యధిక స్వర్ణరాశి లభించుట జరిగితే, ప్రపంచము యొక్క ఆర్థిక సంతులన నష్ట-భ్రష్టమై పోతుంది.

అంతేకాక ఎవరి వద్ద ఇటువంటి పరశువేది ఉంటుందో,
ఈర్ష్య వల్ల వారి ప్రాణాలు సురక్షితంగా ఉండవు.

కోహినూర్ వజ్రం ఎవరివద్ద ఉందో వారు ఎప్పుడూ సుఖపడలేదు అని చరిత్ర తెలుపుతుంది.
"మిడియాస్ రాజు స్పర్శ" కథ అందరికీ తెలిసినదే.

కాని కాల్పనిక పరసువేది గురించి ఆశలు పెంచుకొనవలసిన అవసరం లేదు.

☝ ఎందుకంటే, ఈ ప్రపంచంలో స్పర్శ మాత్రము చేత అల్ప వస్తువును క్షణంలో బహుమూల్యముగా మార్చే "పరసువేది" ఎప్పటి నుంచో ఉంది. అది "ప్రేమ"

✥ ప్రేమపూర్ణ వ్యవహారముతో, ఇతరులను తన వారిగా భావించి, వారితో ఆత్మీయతాపూర్ణ ఆచరణ చేయడం ద్వారా పరసువేది చేసే కార్యాన్ని సాధించవచ్చు.

***సాధారణ శుభ కర్మలలో, యజ్ఞీయ కర్మలలో ముఖ్య భేదము ఏమిటి అంటే,***

సాధారణ శుభ కర్మలను స్థూల నేత్రములతో చూసి దాని మంచి చెడ్డలు సాధారణ బుద్ధి ద్వారా నిర్ణయించవచ్చు. కాని యజ్ఞములను అలా చేయలేము.

సాధారణముగా అగ్ని హోత్రములను యజ్ఞము అంటాము.

కాని ఇతర యజ్ఞాలు కూడా ఉన్నాయి. గీతలో జ్ఞానయజ్ఞము, బ్రహ్మయజ్ఞము, జపయజ్ఞము మొదలగు అనేక విధములైన యజ్ఞములు తెలుపబడ్డాయి.

అగ్ని హోత్రముల ద్వారా యజ్ఞముల యొక్క వాస్తవిక స్వరూపమును అర్థం చేసుకొనవచ్చు.

అగ్నిలో బహుమూల్య పదార్థములను హవనము చేయుట సాధారణ బుద్ధికి ఒక వ్యర్థమైన, నిరుపయోగకరమైన క్రియగా కనిపిస్తుంది.

✥ కాని వివేకవంతులైన తత్త్వదర్శుల దృష్టిలో ఇంతకంటే ఎక్కువ లాభము ఇచ్చే క్రియ లేదు.

-- హవనము చేయబడ్డ పదార్థము సూక్ష్మీకృతమై, ఉచ్చారిత మంత్రముల సద్భావనతో మిళితమై అఖిల ఆకాశతత్వములో వ్యాప్తినొంది, సృష్టిలోని అగణిత (లెక్కకు అందని) జీవములకు అనేక విధములుగా సుఖము చేకూరుస్తాయి.

✥ ఒక రూపాయి విలువ గల హవన సామగ్రితో ప్రపంచం పొందగలిగే లాభాలు స్థూలజగత్తులో వేల కొలది రూపాయల ద్వారా కూడా సాధించలేము.

-- కాని ఈ మహత్వమును అర్థం చేసుకొనగలిగేవారు చాలా కొద్ది మంది మాత్రమే ఉంటారు.

***ఇదే విధంగా శుభ సంకల్పములు ద్వారా చేయబడే యజ్ఞము ఎంత ఉచ్ఛకోటిదంటే,***

ప్రపంచంలో ఎంత గొప్ప సేవా, ఉపకార, దాన, పుణ్యములు చేసినా దీనికి సరి రావు.

శ్రీ నిరంతరము శుభ ఆలోచనలు అనే హవన సామగ్రిని, "జీవితము" అనే అగ్నిహోత్రములో హోమము చేసే బ్రహ్మయజ్ఞము సంపూర్ణ విశ్వములోని అన్ని యజ్ఞముల కంటే సర్వోత్కృష్టమైనది.

✥ ఆవిరిలాగ ఎగిరే, మేఘములాగ వర్షించే పదార్థము - "ఆలోచనలు".

-- మన మస్తిష్కము నుంచి ఏదైనా ఆలోచన మంచిదైనా, చెడు అయినా - అది ఆకాశంలో అటూ - ఇటూ తిరుగుతూ సంచరిస్తూ ఉంటుంది. రేడియో స్టేషన్ నుంచి బ్రాడ్‌కాస్ట్ (ప్రేషణ) అయ్యే తరంగాలు రేడియో సెట్ ఉన్న ప్రతిచోట గ్రహించబడతాయి. అదే విధంగా సామ్యతగల మస్తిష్కాలు ఈ తరంగాలను, ఆ విధమైన భావాలను ఉత్పత్తి చేస్తాయి.

- మనం నిరంతరము మంచి ఆలోచిస్తే ఈ ఆలోచనలు ఆ విధంగా ఆలోచించే వారికి ఇంకా ప్రోత్సాహము నిచ్చి మంచి పనులు చేయుటకు ప్రేరణనిస్తాయి.

-- ఆలోచనలు ఎప్పుడూ నశించవు.

***వాటి పయనించే వేగము ఎంత అంటే,***

కొన్ని క్షణాలలో పృథ్వి యొక్క ఒక మూల నుంచి వేరొక మూలకు వెళ్ళగలవు.

- నిరంతరము శుభ ఆలోచనలను మాత్రమే చేయుట,
సత్య, ప్రేమ, న్యాయ, ఉదారతా, సానుభూతి మొదలగు భావనలు నిరంతరము మనస్సుతో ధారణ చేసుకుంటూ ఇతరుల మనస్సులలో ప్రత్యక్షముగా, పరోక్షముగా మంగళకరమైన ఆలోచనలు నింపడానికి చేసే ప్రయత్నమే "బ్రహ్మయజ్ఞము".

***"అఖండము" అనే పదము ఎందుకు కలుపుతాము అంటే,***

మంచి ఆలోచనల ప్రభావం ఎలాంటిదో అలాగే చెడు ఆలోచనల ప్రభావం కూడా ఉంటుంది. అందువల్ల కొద్దిసేపు మంచి, కొద్దిసేపు చెడు ఆలోచనలు, మంచి చెడు ఫలితాలు తెస్తాయి. ఇది మంచిది కాదుకదా! "అందువల్ల అఖండ మంచి ఆలోచనలే" ఉంచుకోవడానికి ప్రయత్నించాలి.

- నిత్యకర్మలు ఎలా ఆచరిస్తామో, అలాగే మంచి ఆలోచనలు ధారణ చేయుట,
ఇతరులకు ఉపదేశించుట జరగాలి.

- ఆలోచనల అనంత శక్తిని గుర్తించండి.
ఇంటిలో, బయట, పరిచితులు, అపరిచితులు, అందరితోను సత్యము, న్యాయము, ప్రేమ గురించి చర్చించండి.

-- చెడు విడిచి, మంచిని గ్రహించమని ప్రేరణ ఇవ్వండి.

ఈ విధమైన ప్రయత్నాల ద్వారా నిజమైన ప్రేమను పంచగలుగుతాము.

ప్రేమించే వారికి తీపి పదార్థములను ఇస్తాం.
నిజమైన ప్రేమను మనము మంచి ఆలోచనలు, ప్రేరణ ద్వారా చూపించాలి.

ప్రేమ అనగా - త్యాగము - సేవా. నిజమైన ప్రేమికుడు తన సుఖము గురించి పట్టించుకొన కుండా ఎవరిని ప్రేమిస్తాడో వారి సుఖము కొరకు తన సర్వస్వాన్ని త్యాగం చేస్తాడు.

- "నేను స్వీకరిస్తాను తప్ప, ఇతరులకు ఏమీ ఇవ్వను" అనే ఆలోచనా విధానము కలహ, ఈర్ష్యా, ద్వేషములకు మూలము.

- సుఖ శాంతికి ఆధారమైన ఆలోచన, "నాకు ఏమీ వద్దు, అంతా మీరే తీసుకోండి" అనే భావన.

**కల్పవృక్షము**

స్వర్గలోకములో ఒక కల్పవృక్షము ఉంది.
దాని నీడలో కూర్చొని ఏమి కోరినా అది నెరవేరుతుంది.

శ్రీ నిజంగా అటువంటి వృక్షము ఉందో లేదో తెలియదు గాని, ఆధ్యాత్మ విద్య వైజ్ఞానికులు ఆ కల్పవృక్షాన్ని వెతికి వెలికి తీశారు.

-- అది అందరికి అందుబాటులోనే ఉంది అని కూడా నిరూపించారు.
ఎవరు పొందగోరినా వారు దాన్ని చాలా సులభంగా పొందవచ్చు.

కానీ స్వర్గంలో ఉన్న పదార్థములు భూమి మీదకు వచ్చినపుడు తమ స్వరూపాన్ని మార్చుకుంటాయి. ఇంకొక విధంగా తెలపాలంటే, మన చర్మ చక్షువులు వాటిని పూర్తిగా చూడలేవు. అవగాహన చేసుకోలేవు. దేవతలు వారి లోకంలో విహరించినా, భూమి మీద సశరీరముగా కనిపించరు.

✣ అదేవిధంగా కల్పవృక్షము పృథ్వి మీద ఉన్నా, ఈ స్థూల దృష్టికి కనిపించదు.
కాని అది అదృశ్యముగా ఉన్నా తన సంపూర్ణ కోరికలు నెరవేర్చే గుణములు కలదిగా ఉన్నది.

శ్రీ భూమి మీద ఈ కల్పవృక్షం పేరు "తపశ్చర్య".
తపము అనగా కష్టములను సహించుట, శ్రమించుట, ప్రయత్నించుట.

ప్రాచీన కాలములో అనేక మంది తపస్సు చేసి వరదానములు పొందారు.
ఈ వరదానముల ద్వారా చమత్కారపూర్ణ సిద్ధులు పొందారు.

✣ దేవతలను ప్రసన్నము చేసుకొనుటకు తపస్సు ఒక్కటే మార్గము.
తపశ్చర్య ద్వారానే దేవతల అనుగ్రహము లభించును.

ఐశ్వర్యమును ఉపయోగించుకునే అధికారము పరిశ్రమ చేసిన వారికే ఉంటుంది.
వెన్న, పాలు, మిఠాయిలు జఠరాగ్ని ప్రదీప్తమైన వారే అరాయించుకొనగలరు.
మందాగ్ని గల వారికి అది ఇచ్చుట వారి మృత్యువును ఆహ్వానించుటయే.
సింహపు పాలు స్వర్ణపాత్రలో పితకాలి.

✣ భగీరథుడు తపస్సు చేసి గంగను భూమిపై దింపాడు.
పార్వతీదేవి తపస్సు చేసి శివుని భర్తగా పొందింది.
ధ్రువుడు తపస్సు చేసి అచలమైన రాజ్యాన్ని పొందాడు.

ఇలాంటి ఎన్నో ఉదాహరణలు తపస్సు ద్వారా అన్ని రకాల సంపదలను పొందవచ్చు అని తెలుపుతున్నాయి. కోరికలు తీర్చుకొనుటకు తపము ఒక్కటే సాధనము. పరిశ్రమించుట, ప్రయత్నించుట.

సముద్రములో అనేక రత్నాలు దాగి ఉన్నాయి. వాటి ఉనికి ఎవరికీ తెలియదు. కాని దేవతలు, అసురులు కలిపి సముద్ర మథనము చేసినప్పుడు 14 అమూల్య రత్నములు లభించాయి.

✣ మథించి ఉండకపోతే ఏమీ లభించి ఉండేదికాదు.

శ్రీ జ్ఞానము, ధనము, కీర్తి, నేతృత్వము, మనోబలము, స్వర్గము, ముక్తి, సుఖము, శాంతి - ఏది పొందదలిచినా యత్నము చేయండి.

-- "కఠిన ప్రయత్నము!
నిష్ఠతో కూడిన ప్రయత్నము!!
నిరంతర ప్రయత్నము!!!"
సాఫల్యము కొరకు ఇదే మూలమంత్రము.

ముక్తి కూడా జ్ఞానశక్తి, సాధనాశక్తి సమన్వయం ద్వారానే సంభవం.
అకర్మణ్య, అనిశ్చల మనస్సుగల వ్యక్తి ఆత్మజ్ఞానాన్ని పొందలేడు.
లౌకిక, అలౌకిక ద్వంద్వముల నుండి విముక్తి కొరకు శక్తి ఉపాసన తప్ప వేరే మార్గంలేదు.

✣ లక్ష్యం ఎంత కష్టసాధ్యమైనా ఉత్సాహము, స్ఫూర్తి, సాహసము, ధైర్యములతో దృఢముగా ఉండి నిరంతరము శ్రమించుటే "తపస్సు".

నిజానికి అందరూ సుఖంగా ఉండాలనే కోరుకుంటారు. కాని ప్రయత్నము చేయలేనివారు కేవలం ఆలోచనలోనే జీవిస్తూ స్వార్థరహితమైన, ఫలరహిత జీవితం గడుపుతారు.

✣ నిజమైన కోరికకు గీటురాయి, అది ఫలించే వరకూ చేసే ప్రయత్నాలే.

తపశ్చర్య ఒక అలవాటుగా మారటమే భూలోకపు కల్పవృక్షం.

ఈ విధంగా గాయత్రీ పాఠకులు "అమృతము, కల్పవృక్షము, పరసువేది"
అనే అద్భుత వస్తువులను, మనోభూమిని పరిష్కరించుకొని,
ప్రేమ, నిరంతర శ్రమ, నేను ఆత్మను అనే ఆలోచనలను ప్రోధి చేసుకొని పొందుదురుగాక!



నవ్యయుగావతరణకు తృతీయ పుష్పము

# నేటి యుగపు వాంఛ - ప్రతిభా పరిష్కారము మరియు సమయదానము

❋✧❋

- ✧ ఒక సముదాయము లేదా దేశము ప్రతిభావంతుల మీదే ఆధారపడి ప్రగతిని సాధిస్తుంది
- ✧ మహాపురుషులే సమాజము యొక్క సర్వోచ్ఛ సంపద
- ✧ ప్రపంచ సమస్యలను వరిష్ఠ ప్రతిభావంతులు మాత్రమే పరిష్కరించగలరు
- ✧ పస్తుత కాలము ప్రపంచ చరిత్రలోనే అభూత పూర్వమైనది, అద్భుతమైనది
- ✧ ప్రతిభలు నేతృత్వపు కళ్ళెములు చేతిలోకి తీసుకుంటే, సహాయకులు ఖచ్చితముగా లభిస్తారు
- ✧ కాలము ఆసన్నమైనపుడు అదృశ్య మహాశక్తి సమస్యలను నివారించుటకు ప్రతిభలను వెలికి తీస్తూనే ఉంటుంది
- ✧ ఎముకలు, మాంసము ద్వారా నిర్మితమైన శరీరంలో సాధన ద్వారా దేవత్వం ఉదయిస్తుంది
- ✧ సత్ప్రవృత్తుల సంవర్ధన, దుష్ప్రవృత్తుల ఉన్మూలన - ఈ రెండూ జరగాలి
- ✧ మానవుని అంగ-ప్రత్యంగము లన్నియు బ్రహ్మరంధ్రము నుండి ప్రవహించే విద్యుత్ప్రవాహము వల్లనే పనిచేస్తాయి
- ✧ ప్రతిభను మేల్కొల్పుటకు శరీరములోని ఓజస్సును,
  మనస్సులోని తేజస్సును,
  ఆత్మలోని వర్చస్సును మేల్కొల్పాలి
- ✧ భౌతికత కంటే ఆధ్యాత్మిక శక్తి ఎక్కువ అని తెలియచేయటానికి వనరులు కాదు, ప్రతిభావంతులు తమ సమయాన్ని వెచ్చించాలి

❋✧❋

ॐ

మానవుల ఆకృతి ఒకేలాగా ఉన్నప్పటికీ వారి స్థాయిలో చాలా తేడాలు కనిపిస్తాయి.

① దీన, హీన ప్రవృత్తిగల వ్యక్తులు ఇతరులు మీద ఆధారపడతారు.
వారి ఉన్నతికి కాని, పతనానికి కాని కారణము ఇతరులే అవుతారు.
ఇతరుల మీద ఆధారపడే ఈ శ్రేణి వ్యక్తుల సంఖ్యయే ఎక్కువగా ఉన్నది.

② రెండవ శ్రేణి వ్యక్తులు తెలివైనవారయినప్పటికీ తుచ్ఛమైన మనోభూమి కలిగి స్వార్థమును మాత్రమే చూసుకుంటారు. వారి ఆలోచనా సరళి స్వలాభము చుట్టూ తిరుగుతూ ఉంటుంది.

-- అంతర్గత లోభత్వము, పిరికితనముల వలన వారు ఆదర్శములకు దూరంగా ఉంటారు.

-- తెలివి ఉండి ధనము ఉన్నప్పటికీ వీరు తమని తాము పోషించుకొనే సామర్థ్యముగల సామాన్య ప్రజలుగానే లెక్కించబడతారు.

③ మూడవ శ్రేణి ప్రతిభావంతులది. వీరు అను శాసన ప్రియులు.
వీరు నియమాలను పాటిస్తూ సామూహిక క్రియాకలాపాలను నిర్వర్తించగలరు.
దూరదృష్టి కలిగి దానికి తగిన నిర్ణయాలు తీసుకొనుటలో ప్రవీణులు.
సఫలత, ప్రశంసలు వీరి చుట్టూ తిరుగుతూ ఉంటాయి.

శ్రీ ఒక సముదాయము కాని, దేశము కాని ఇటువంటి ప్రతిభావంతుల మీదే ఆధారపడి ప్రగతిని సాధిస్తుంది.

వీరందరి కంటే చాలా హెచ్చు స్థాయిలో "దేవమానవులు" ఉంటారు.
వీరినే "మహాపురుషులు" అని అంటారు.

☆ వీరిలో ప్రతిభ చాలాఎక్కువగా ఉంటుంది. కాని వీరు దానిని ఆత్మపరిష్కారము కొరకు, లోక కల్యాణ ప్రయోజనముల కొరకు మాత్రమే ఉపయోగిస్తారు.

-- స్వంత అవసరాలను, కోరికలను తగ్గించుకుంటారు. అందువల్ల అత్యధిక శక్తిని ఉచ్ఛ ప్రయోజనముల‌కు ఉపయోగించుకోగలుగుతారు. ఈ స్థాయి వ్యక్తులే సమాజము యొక్క సర్వోచ్ఛ సంపద.

శ్రీ మహాకాలుడు వీరినే వెతుకుతూ వారి వికాసము కొరకు నిరీక్షిస్తున్నాడు.

**ప్రాణవంతులైన ప్రతిభావంతులకై అన్వేషణ**

కాలానుసారము ఈ సమయంలో రెండు రకాల ఒత్తిడి ఏర్పడుచున్నది.

① సర్వత్ర వ్యాపించి ఉన్న అవాంఛనీయతలను ఎదిరించి వాటిని ఓడించుట.

② నవయుగ సృజన వ్యవస్థను ఆచరణలో పెట్టే సమర్థత చూపించుట.

వ్యక్తిగతంగానే ఈ రెండు పనులు చేయుట చాలా కష్టసాధ్యమైనవి.

అటువంటప్పుడు సమాజము, దేశము, విశ్వము యొక్క స్థాయిలో ఈ రెండు పనులు సాధించుట ఎంత కఠినమైన కార్యమో ఊహించవచ్చును.

☆ ప్రతిభ, నిజ జీవిత వికాసానికి ఎంత అవసరమో,
అవరోధములను అధిగమించుటకు కూడా అంత అవసరము.

-- ప్రగతి సాధించిన ప్రతి ఒక్కరు ఈ రెండు చరణములను ఉపయోగించిన వారే.

మహాకార్యాలను మహాశక్తి కేంద్రములే సాధించగలవు.
ఊబిలో దిగబడిన ఏనుగును అత్యంత శక్తివంతమైన ఏనుగు మాత్రమే లాగగలదు.
పట్టాలు తప్పిన ఇంజన్‌ను పెద్ద క్రేను మాత్రమే యధా స్థానములో పెట్టగలదు.
తుఫానులో ఇరుక్కున్న పడవను సాహసవంతుడైన నావికుడే రక్షించగలడు.

సమాజాన్ని, ప్రపంచ సమస్యలను వరిష్ఠ ప్రతిభావంతులు మాత్రమే పరిష్కరించగలరు.

వంతెన, ఆనకట్ట, పెద్ద భవంతులు నిర్మించటానికి సామర్థ్యముగల ఇంజనీర్లు కావాలి.
జటిల సమ్యసలను పరిష్కరించటానికి మేధావులు అవసరమవుతారు.

☆ ప్రతిభావంతులు స్వయంగా యశస్సు పొందుటయే కాక,
తమ ప్రాంతంలో, దేశంలోని జటిల సమ్యసలను పరిష్కరించగలుగుతారు.

-- అందువలనే వీరిని ప్రేమగా "దేవదూత" అని పిలుచుకుంటారు.

క్లిష్ట పరిస్థితులలో ఇటువంటి ఉచ్ఛస్థాయి ప్రతిభలే కావలసి ఉంటాయి.
వారిని వెతికి ప్రోధిచేసి, సానపెట్టాలి.
ప్రపంచ చరిత్రలో ఇటువంటి మహామానవులు యశోగాథలే స్వర్ణాక్షరాలతో లిఖింపబడతాయి.

☆ విశ్వంలో అనేక సౌభాగ్యవంతుల, సౌందర్యవంతుల కంటే ప్రతిభావంతులే ఎక్కువ ప్రాముఖ్యత గలిగి అనేకులకు అనంత కాలము వరకు మార్గ దర్శనము చేస్తారు.

శ్రీ ప్రస్తుత కాలము ప్రపంచ చరిత్రలోనే అభూత పూర్వమైనది, అద్భుతమైనది.

శ్రీ ఒకవైపు మహావినాశనము కలుగజేసే ప్రళయంకర తుఫానులు తమ ప్రచండతను పరిచయము చేస్తూ ఉంటే, రెండవ వైపు నవనిర్మాణము యొక్క సత్యయుగ వాతావరణ స్థాపన ఉత్సాహము ఉరకలు వేస్తున్నది.

త్రేతాయుగములో ఒకవైపు రావణాసురుని ప్రతాపం విస్తరించి ఉంటే రెండవవైపు సత్య యుగమును తీసుకువచ్చే రామరాజ్య స్థాపన ప్రయత్న పురుషార్థములు తమ ప్రయత్నాలు కొనసాగిస్తున్న ప్పుడు ఈ విచిత్రాన్ని చూసి సామాన్యులు భయభ్రాంతులయ్యారు.

రాముని కొరకు ఆ రోజులలో ఒక రాజు కూడ తన సేనలను తీసుకొని ముందుకు రాలేదు. అయినా హనుమంత, అంగద నేతృత్వములలో ఎలుగుబంట్ల, వానరుల సమూహాలు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని సముద్రసేతు బంధనములో, పర్వతములను పెకలించుటలో లంకను నాశనము చేయుటలో తమ శక్తి కొలది శ్రమించారు.

రాముడు వారి సహాయమును అనేక విధములుగా కొనియాడాడు. సహాయము చేసిన వారి లో గ్రద్ధ, ఉడుత, జాలరి, శబరి మొదలగు అతి సామాన్యులు అనుకొనేవారు కూడా ఉన్నారు.

మహాభారతంలో కూడ ఒకవైపు కౌరవుల అతి విశాల సేనా వాహిని ఉంటే, రెండవ వైపు పాండవుల అత్యల్ప కలగాపులగపు సేన ఉన్నది. అయినా యుద్ధము జరిగినది. గెలుపు ధర్మానిదయినది.

బుద్ధుని పరివ్రాజకులు,
గాంధీ యొక్క సత్యాగ్రహి సైన్యము ఈ తథ్యములను స్మరణకు తెస్తున్నాయి.

☆ ప్రతిభలు నేతృత్వపు కళ్ళెములు చేతిలోకి తీసుకుంటే, సహాయకులు ఖచ్చితముగా లభిస్తారు.

చాణుక్యుడు చంద్రగుప్తుని ప్రతిభను గుర్తించాడు.
శ్రీ ప్రాణనాథ మహాప్రభువు వీర ఛత్రసాలుని శక్తిని గుర్తించాడు.
నరేంద్రునిలో దాగిన వివేకానందుని ప్రతిభను శ్రీరామకృష్ణ పరమహంస వెలికి తీశాడు.

☆ కాలము ఆసన్నమైనపుడు అదృశ్య మహాశక్తి సమస్యలను నివారించుటకు ప్రతిభలను వెలికి తీస్తూనే ఉంటుంది.

**విశిష్టత యొక్క నూతన అంకురములు**

పాలలో వెన్న దాగి ఉన్నా దానిని వేరు చేయుటకు మరిగించుట, చిలుకుట వంటి అనేక కార్యములు చేయవలసి ఉంటుంది.

ఉజ్వల భవిష్య సంరచనలో ప్రచండ పురుషార్థమును చూపగలిగే ప్రతిభావంతులను వెతకవలసి ఉన్నది.

సీతను వెతకడానికి వానర సమూహము బయలుదేరినది.

సముద్రపు గహనాంతారాళాలలో వెతికినపుడు ముత్యములు లభిస్తాయి.

బొగ్గు గనులలో వెతికితే వజ్రములు లభిస్తాయి.

భూమి లోపల మట్టిలో లోహములు లభిస్తాయి.

దివ్య ఔషధముల కొరకు అతి దట్టమైన అడవులలోనే వెతకాలి.

☆ ఎముకలు, మాంసము ద్వారా నిర్మితమైన శరీరములో సాధన ద్వారా దేవత్వము ఉదయిస్తుంది.

***నేటి ఆలోచనా విధానము ఎంత వికృతముగా అయిపోయినదంటే,***

ఔచిత్య వివేకము పూర్తిగా లోపించినది.

ఎవరూ సుఖముగా ఉన్నట్లు గాని, తృప్తిగా జీవిస్తున్నట్లు గాని కనిపించరు.

జన బాహుళ్యము క్రొత్త క్రొత్త ఆపదలను తెస్తోంది.

ప్రతి ఒక్కరు ఆతంకితుడై సంక్షోభ స్థితిలో జీవిస్తున్నాడు.

☆ ఈ సమస్యలన్నింటిని ఎదుర్కొనుటకు ఒక సువిస్తృతమైన యోజనాబద్ధమైన ప్రణాళిక వేసుకోవాలి.

సామాన్యులు తమ నిత్యావసరములనే సాధించుకొనలేకపోతే సర్వత్రా వ్యాపించి ఉన్న ఈ క్లిష్ట పరిస్థితులను ఏ విధముగా ఎదిరించగలరు?

తాజ్‌మహల్ నిర్మించుటకు, చైనా దేశపు గోడ కట్టడానికి, హౌరా బ్రిడ్జి నిర్మాణానికి ప్రబల పురుషార్థం చేయగలిగే, అప్పుడు లభించే వనరులును ఉపయోగించుకొనగలిగే ప్రతిభావంతులు అవసరమయినారు.

నేటి అసంతులిత స్థితిని సంతులనము చేయటానికి మహాకాలుడు ఒక బృహత్ప్రణాళికను వేస్తున్నట్లున్నాడు. దానికి రూపకల్పన చేయడానికి రెండు ముఖ్యమైన కార్యక్రమాలు చేయవలసి ఉన్నది.

① ఆదర్శవంతమైన సహాయకులలో ఉత్సాహము మేల్కొలిపి వారందరిని ఒకే సూత్రంలో కలుపుట, సదాలోచనలను సత్కార్యములుగా మార్చగలిగే సృజనాత్మక గతివిధులను ప్రారంభించుట. (సత్ప్రవృత్తుల సంవర్ధన)

② అవినీతికి విరోధముగా ఒక విశాల తంత్రమును నిర్మించడానికి ప్రయత్నములు చేయుట. ఒక చిన్న నిప్పురవ్వను దావానలముగా మారవచ్చు. (దుష్ప్రవృత్తుల ఉన్మూలన)

అనేక సార్లు అగ్ని సంస్కారము పొందితేనే లోహములు ప్రాణములనిచ్చే రసాయనములుగా రూపొందుతాయి. తీవ్ర ప్రయత్నములతో వజ్రములను వెతికినా, వాటి విలువ సానపెడితేనే పెరుగుతుంది. కళాకారులు తమ క్షేత్రములో కఠోర అభ్యాస ప్రయత్నముల వల్లనే పారంగతులవుతారు.

- అదే విధముగా ప్రతిభావంతులు సత్ప్రవృత్తుల ప్రవర్ధన, దుష్ప్రవృత్తుల ఉన్మూలన అనే ద్వివిధ కార్యక్రమములలో ఎంత ఎక్కువ పాలుపంచుకుంటే అంత నిగ్గుతేలుతారు.

## ప్రతిభను పెంచుకొనుటకు కొన్ని సూత్రములు

నక్షత్రములలో చంద్రుడు శోభాయమానము అయినట్లు సాధారణ వ్యక్తులలో ప్రతిభా వంతులు వేరుగా కనిపిస్తారు.

రూప, యవ్వన, ధన సంపత్తులు కొంత కాలము మాత్రమే ఉపయోగపడతాయి.
విద్య, మిత్రులు, బంధువులు, ఇవి ఏవి కూడ చిరకాలము ఉండవు.

- అందువలన వీటిలోనే మానవ జీవితం వినియోగించి నష్టపరచుకొనుట వివేకం అనిపించుకోదు.

దూరదృష్టి కలిగిన వివేకవంతులు "ప్రతిభను" సంపాదించుకొనుటకు అన్ని విధముల ప్రయత్నిస్తారు. ఎందువలనంటే ప్రతిభ, వ్యక్తిగత సమస్యలను పరిష్కరించుటయేకాక సమాజము, దేశము, ప్రపంచపు విపత్తులను నివారించి, జన్మజన్మాంతరములు కూడా నిల్చి, నిరంతరము ఉండునట్లు ఉచ్ఛస్థాయి పరిస్థితులను నిర్మిస్తూ ఉంటుంది.

- అందువలన సమున్నత, సుసంస్కృత, యశోసంపన్నమైన సఫల జీవితం జీవించడానికి ఉత్సాహం కలవారు ప్రతిభను పరిష్కరించి ప్రోధిచేసే సూత్రములను హృదయంగమము చేసుకోవాలి.

## మొదటి సూత్రము - సామర్థ్యముల అభివర్ధన

☆ దీని కొరకు నిరంతరము తత్పరతతో, తన్మయత్వముతో ప్రయత్నించాలి.

-- అలసత్వ ప్రమాదాలను వదలి నిరంతర జాగరూకత, స్ఫూర్తి, ఉత్సాహములు కలిగి ఉండాలి.

-- ఒక్కొక్క క్షణమును బహుమూల్యముగా గుర్తించి, వాటిని కేవలము సదుద్దేశ్యములలోనే సునియోజితము చేయుటకు ప్రణాళికాబద్ధమైన కార్యక్రమములు వేసుకొనుట,

-- నిరంతరము విభిన్న సామర్థ్యములు పెంచుకొనుట, కొత్తవి సంపాదించుకొనుట చేయవలెను.

ఈ మనఃస్థితినే మహాజాగరణ అంటారు. ఇదే కల్పవృక్షము.

## రెండవ సూత్రము - ఆకర్షమయిన విశ్వాసనీయమైన వ్యక్తిత్వము పెంచుకొనుట

☆ వ్యక్తి తనలో అయస్కాంత శక్తి పెంచుకోవాలి.

-- అతని జీవిత విధానము బాధ్యతతో కూడినదై ఉండాలి.

-- శరీరము, మనస్సు స్వచ్ఛముగా ఉండి శిష్టాచారము పాటించాలి.

-- వాక్కు మధురముగా ఉండాలి.

-- నమ్రతతో కూడిన వ్యవహారము,
ఇతరులకు మర్యాద ఇచ్చే లక్షణము ఉండాలి.

-- ఇతరులలోని సుగుణమును మాత్రమే చూసి తద్వారా ప్రేరణ పొందుట,
తనలోని లోపాలను గుర్తించి వాటిని పరిష్కరించుట, అతి ముఖ్యమయిన లక్షణము.

-- పెదవుల పైన ఎల్లప్పుడు చిరునవ్వు ఉండాలి.

**మూడవ సూత్రము - సువ్యవస్థ**

ప్రచుర సాధన సంపత్తి ఉన్నప్పటికి వాటిని అస్తవ్యస్తముగా ఉపయోగించుట వలన కూడ వ్యక్తులు సఫలత పొందక నవ్వులపాలవుతారు.

☆ ప్రతిభావంతులు తమ సమయమును, శ్రమను, సాధనములను, ఆలోచనలను, కుటుంబ సభ్యులను, మిత్రులను, సునియోజితము చేసుకుంటారు.

-- వీటన్నిటికి సవ్యమైన దిశ ఇవ్వగలుగుతారు.

-- అంతేకాక అనుక్షణము తమ క్రియాకలాపాలను సమీక్షించుకుంటూ అవసరమైన మార్పులను, చేర్పులను తక్షణమే చేసుకుంటారు.

***నాల్గవ సూత్రము - అగ్రగమనము, నేతృత్వము***

ఇది ఉత్సాహము, సాహసము, ఆత్మ విశ్వాసము వలన వస్తుంది.

☆ ప్రతిభావంతులు అన్ని విధములుగా మంచిదని తరచి తరచి చూసుకొన్న తరువాత ఏ విధమైన సిగ్గు, బిడియము, సంకోచము లేకుండా దానిని ఆచరణలో పెడతారు.

-- సమర్థన, సహకారము లభించకపోయినా ఒంటరిగా ముందుకు దూసుకొని పోతారు.

ఆపత్తికాలములో రాజపుత్రులు ప్రతి ఇంటి నుండి ఒక వ్యక్తిని సేనలో చేర్పించేవారు.
సిక్కు ధర్మానుయాయులు తమ కుటుంబం నుండి ఒక సభ్యుడినైనా సైన్యంలో చేర్చేడివారు.

☙ ఈనాడు ఇటువంటి ప్రయత్నములే నవయుగ నిర్మాణమునకు చేయవలసి ఉన్నది.

**ప్రతిభ యొక్క బీజాంకురములు ప్రతి ఒక్కరిలోను ఉన్నాయి**

కారు రోడ్డుమీద పోవటానికి, దానిలోని భాగములు పని చేయడానికి కారణము పెట్రోలు నుండి శక్తిగా పరిణతి చెందుట.

☆ అదే విధముగా మానవుని అంగ-ప్రత్యంగము లన్నియు బ్రహ్మరంధ్రము నుండి ప్రవహించే విద్యుత్ప్రవాహము వల్లనే పనిచేస్తాయి.

బ్రహ్మ రంధ్రమునకు కూడా స్వతంత్ర కర్తృత్వము లేదు. అది అఖిల బ్రహ్మాండములో సంవ్యాప్తమై ఉన్న మహాశక్తితో సంబంధము పెట్టుకొని అవసరమైన శక్తిని వ్యక్తికి ఇస్తుంది.

☆ సాధారణముగా ఈ విద్యుత్ప్రవాహము యొక్క అతి స్వల్ప అంశమే మనము ఉపయోగించు కుంటాము.

-- కాని దీని సామర్థ్యము ఎంత ఎక్కువ అంటే, తద్వారా లభించే ఫలితాలను రిద్ధి సిద్ధులుగానూ, దివ్య విభూతులుగానూ గుర్తిస్తాము.

☆ ప్రతిభను మేల్కొల్పుటకు శరీరములోని ఓజస్సును, మనస్సులోని తేజస్సును, ఆత్మలోని వర్చస్సును మేల్కొల్పాలి.

-- ఈ త్రివిధ జాగరణ త్రిపదా గాయత్రిని ఉపయోగించుకొని సవితతో సంబంధము పెట్టుకొనుట వల్ల సంభవము అవుతుంది.

**ప్రతిభా జాగరణకు కొన్ని విధానాలు**

① స్వ సంకేతము (ఆటో సజేషన్) :
వీడియో - ఆడియో విధానములను ఉపయోగించి కొన్ని సంకేతాలు ఇవ్వబడతాయి. తర్వాత కొంతసేపు ఆ సంకేతాల మీద ధ్యానం చేస్తాము. తద్వార ఏర్పడే ప్రభావశీల (స్ట్రాంగ్) విద్యుత్ ప్రవాహాలు జి.ఎస్.ఆర్. బయోఫీడ్ బ్యాక్ ద్వారా తక్షణమే చూడవచ్చు.

② అద్దమును ఉపయోగించి సాధన :
పూర్తి శరీరము కనిపించే అద్దము ముందు కూర్చుని ఆత్మావలోకనము చేసుకొని గుణదోషములను ఈ వ్యక్తి పరిత్యజించి నూతన వ్యక్తిత్వ నిర్మాణం జరుగుతుంది అని భావించాలి.

③ రంగులను ఉపయోగించి వాతావరణం మార్చుట :

ఎరుపు - శక్తి
పసుపు - సమృద్ధి
నీలం - సదాలోచనలు

④ ప్రాణాకర్షణ ప్రాణాయామము

⑤ సూర్యభేదన ప్రాణాయామము

⑥ అయస్కాంతమును ఉపయోగించుట

⑦ ప్రాణవంతుల సాన్నిధ్యము.

⑧ నాదయోగము.

⑨ ప్రాయశ్చిత్తము.

⑩ అంకురముల, కల్క, వనౌషధి సేవన.

## సమయదానమే ఇప్పటి యుగధర్మము

దానము అనగా ఇచ్చుట.

☆ ఈశ్వరుని ద్వారా ఇవ్వబడిన సామర్థ్యములను జాగృతము చేసికొని, వికసింపచేసుకుని తద్వారా ఇతరులకు లాభం చేకూర్చుట. ఈ ప్రక్రియే దానము.

దీని వలననే పుణ్యము, పరమార్థము చేకూరునంటారు.
స్వర్గతుల్య పరిస్థితులు దీని ఆధారంగానే నిర్మింపబడతాయి.

తీసుకొనుట, కూడబెట్టుట, ఇతరుల అధికారములను కొల్లగొట్టుట మహా పాపము.
ఈ పనుల ప్రతిక్రియ యొక్క ఆలంకారిక ప్రతిపాదన నరకము.

✍ మహా మానవులందరూ ఒకే సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టి ఉత్కృష్టతను పొందగలిగారు.

-- వారు ప్రపంచము నుంచి ఏమి పొందారో, దానిని విశ్వ ఉద్యానవనములో నాటి అనేక రెట్లు పొందారు. దీనినే ఒక వ్రతముగా తీసుకొన్నారు.

ధన దానము ఒక ప్రతీక మాత్రమే.
దాని దురుపయోగం కూడా జరుగవచ్చు.
విపరీత ప్రభావం పడవచ్చు.

☆ నిజమైన దానము ప్రతిభది.
ధనము, ఇతర సాధనములు దీని ద్వారానే ప్రోధి అవుతాయి.

☆ ప్రతిభాదానము సమయదానము వల్లనే సంభవం.
ఈశ్వర ప్రదత్తమైన ఈ సమయ సంపత్తి అందరికి సమాన పరిమాణములోనే లభ్యము.

-- నిజానికి సమయదానము అంతరాళము యొక్క లోతులలో ఆదర్శములను పాటించి తీరాలి అని ఇక దుర్భర ఆవేదన ఏర్పడినప్పుడు మాత్రమే సంభవము.


ఇది అసాధారణ కాలము. తక్షణమే నిర్ణయము తీసుకోవాలి.
నిప్పు ఆర్పేటప్పుడు ఎంత క్రియాశీలత అవసరమో అంత సత్వరంగా క్రియా కలాపాలు అవసరం.

హనుమంతుడు, బుద్ధుడు, సమర్థగురురామదాసు, వివేకానందుడు మొదలగువారు సమయము వచ్చినపుడు శీఘ్రముగా నిర్ణయము తీసుకొని ఉండకపోతే ఈనాడు వారికి లభించిన గౌరవము పొంది ఉండేవారు కాదేమో !

క్రీస్తు అన్నది నిజమేనేమో ! "శ్రేష్ఠ కార్యములు ఒకవేళ ఎడమచేతి పట్టులోకి వస్తే వాటిని కుడిచేతిలోనికి తెచ్చుకునే లోపల రాక్షస ప్రవృత్తులు నిన్ను దారి తప్పించవచ్చు......." !!!

☆ సమాజంలో, మానవ సముదాయంలో వ్యాపించిన మాన్యతలను సవ్యదిశలో పెట్టుటకు ప్రతిభావంతులు ఈనాడు చేయవలసినది ఒక్కటే, "సమయదానం".

☝ భౌతికత కంటే ఆధ్యాత్మిక శక్తి ఎక్కువ అని తెలియచేయటానికి వనరులు కాదు, ప్రతిభావంతులు తమ సమయాన్ని వెచ్చించాలి.



నవ్యయుగావతరణకు చతుర్థ పుష్పము

# యుగశక్తిగా గాయత్రి అవతరణ ప్రజ్ఞా అవతరణ

❋✧❋

✧ అంతఃసామర్థ్యాన్ని సదుపయోగము చేసుకోగలిగే విజ్ఞానమే "బ్రహ్మ విద్య"

✧ బ్రహ్మ విద్య యొక్క అనంతమైన విశాల శరీరం యొక్క బీజ సూత్రము "గాయత్రి"

✧ యుగ పరివర్తన ఈ కాలపు సునిశ్చితమైన వాస్తవము

✧ రాబోయే అవతారము "ఋతుంభరా ప్రజ్ఞ" గా అవతరించబోతున్నది

✧ ఆలోచనా విధానమును మార్చకుండా ఈనాడు ఉన్న తుచ్ఛ వాతావరణాన్ని, రాబోవు భయంకర వినాశ లీలను మార్చలేము

✧ దేవమానవుల అంతఃకరణము ఏ మూస ద్వారా నిర్మింపబడుతుందో, అదే గాయత్రి తత్వజ్ఞానము, తప విధానము

✧ గాయత్రి మహాశక్తి ప్రథమ అవతరణ "వేదమాత" గా జరిగినది

✧ గుణ కర్మ స్వభావములో ఉత్కృష్టత కలిగిన వ్యక్తులే "దేవతలు"

✧ "వేదమాత" గా అవతరించి, అభివర్ధన చెంది,
"దేవమాత" గా పరిణతి చెందిన గాయత్రి మహాశక్తి, ప్రౌఢతను, ప్రచండతను పొంది,
"విశ్వమాత" గా సువిస్తృత రూపము పొందనున్నది

✧ వ్యక్తిగత విశిష్టత ఎంత ఎక్కువ ఉన్నా, వాతావరణం యొక్క ప్రభావాన్ని అతిక్రమించలేం

✧ ఈ కాలపు ఆవశ్యకతలను పూర్తిచేసే భావనాత్మక విపుల భాండాగారము బీజరూపములో గాయత్రి మంత్రములో ఉన్నది

❋✧❋

వ్యక్తి వద్ద వివిధ రకాలైన భౌతిక సామర్థ్యములు ఉన్నాయి.
వాటిని ఉపయోగించి అతను వ్యక్తిగతంగా లేక ఇతరులకు ఎంతో కొంత ఉపయోగపడతాడు.

✡ కాని అతని యొక్క అనంత సామర్థ్యములను చూడదలచుకుంటే,
మానవీయ చేతనత్వము యొక్క అంతరాళాలలోకి ప్రవేశించవలసి ఉంటుంది.

శ్రీ అంతరంగములను తెలుసుకొని,
దానిని పరిష్కరించి, సమర్థవంతముగా మలచుకొని,
జాగృతమైన అంతఃసామర్థ్యాన్ని సదుపయోగం చేసుకోగలిగే విజ్ఞానమునే "బ్రహ్మ విద్య" అంటారు.

✡ బ్రహ్మ విద్య యొక్క అనంతమైన విశాల శరీరం యొక్క బీజ సూత్రము "గాయత్రి".

-- ఒక విధముగా మానవ గరిమ యొక్క అంతరాళములో ప్రవేశించి, అచ్చట ఉన్న రహస్యమయ శక్తులను ప్రకటీకరణ చేయగలిగే సామర్థ్యమును గాయత్రి అంటారు.

-- నవయుగ సృజనకు సంపూర్ణముగా ఉపయోగపడునది ఈ దివ్యశక్తియే.

వ్యక్తి యొక్క బహిరంగ భౌతిక పక్షము సామాన్యమైనది.
అతని అంతరాళము లేక అంతఃకరణము అసామాన్యమైనది.

✡ ఈ రహస్యమయ క్షేత్రము యొక్క విశిష్ఠ ఉత్పాదనలలో గాయత్రి మంత్ర విజ్ఞానము ద్వారా అద్భుతమైన సఫలతలు పొందవచ్చును.

శ్రీ యుగ పరివర్తన ఈ కాలపు సునిశ్చితమైన వాస్తవము.

-- విశ్వ ఉద్యాన సృజేత సాటిలేని తన కళాకృతి అయిన మానవ సముదాయాన్ని నష్టము పోనివ్వడు.

-- వైభవము పెడ త్రోవ పట్టి, బుద్ధి అనే భస్మాసురుడు సంస్కృతి అనే పార్వతిని పొందటానికి, శివుణ్ణి నాశనము చేయటానికి ప్రయత్నిస్తున్న ఈ తరుణములో "యదా యదాహి ధర్మస్య" అనే హామీ నిష్క్రియముగా ఉండజాలదు.

✡ చర్మ చక్షువులు బ్రాహ్మీ ముహుర్త ఆగమనమును గుర్తించలేక పోయినా, కొంచెము సంవేదన శీలత కలిగిన వ్యక్తులు ఉషోదయము కానున్నదని గుర్తించగలరు.

***ఇంత వరకు సంభవించిన అవతారాలలో,***

వరాహుని కోరలు,
నరసింహుని గోళ్ళు,
పరశురాముని గొడ్డలి,
రాముని ధనుస్సు,
కృష్ణుని చక్రము,
అప్పుడు ఉన్న దుష్టులను సంహరించడానికి శస్త్రములుగా ప్రయోగించారు.
అవి అప్పటి కాలానికి పూర్తిగా ఉపయోగపడ్డాయి.

కాని ఈ కాలములో దుష్టత్వము కంటే భ్రష్టత ఎక్కువగా రాజ్యమేలుతోంది.
దీని నివారణ బుద్ధుని పరంపర ద్వారానే సంభవం.

✡ స్వర్గము నుంచి ఆ జ్ఞాన గంగ పృథ్విపై అవతరించినపుడే ఈ భ్రష్టతను తొలగించుట సంభవము అవుతుంది.

-- అందువల్ల రాబోయే అవతారము "ఋతుంభరా ప్రజ్ఞ" గా అవతరించబోతున్నది.

శ్రీ బుద్ధిలో, ఆలోచనా సరళిలో, విశ్వాసాలలో లోతుగా చొచ్చుకుపోయిన భ్రష్టతను బాహ్య సాధనల వలన, శాసనాల వలన, రాజ తంత్రము వలన నివారించలేము.

✡ ఈనాడు యుగ పరివర్తన కొరకు ఏ "ధర్మక్షేత్ర" రూపమైన విశాల యుద్ధ భూమి విస్తరించి ఉన్నదో, దానిని ప్రజాభిప్రాయము (పబ్లిక్ ఒపీనియన్) అని అనవచ్చు.

-- దీనిలో మార్పు తీసుకు రావడానికి, దీనిని పరిష్కరించడానికి, అనేక మంది "సేనాపతులు తమ తమ శిబిరములను" ఏర్పరచుకొన్నారు.

✡ ఆలోచనా విధానమును మార్చకుండా ఈనాడు ఉన్న తుచ్ఛ వాతావరణాన్ని, రాబోవు భయంకర వినాశ లీలను మార్చలేము.

-- ఆలోచనా సరళి దిశాధారను సువ్యస్థితము చేసే దివ్యప్రకాశమునే యుగాంతర చేతన అంటాము.
ఇదే యుగశక్తి గాయత్రి.
యుగ పరివర్తన గంగోత్రి.

**వేదమాత - దేవమాత - విశ్వమాత**

గాయత్రి మంత్రము సామాన్య దృష్టిలో హిందూ ధర్మములో ప్రచారములో ఉన్న పూజ ఉపాసనలో ప్రయుక్తమయ్యే ఒక మంత్రము అని అనుకొంటాము.

ॐ కాని వాస్తవికత చాల విశాలమైనది.

గాయత్రి మంత్రము యొక్క శక్తిని ప్రత్యక్షముగా 24 అక్షరముల కూర్పుగా చూడవచ్చును.
ఇది భారతీయ ధర్మము యొక్క మేరుదండము.

✡ భారత దేశపు గౌరవమయ పురాతన వైభవము, మాతృభూమిని "స్వర్గాదపి గరీయసీ" చేయుటయే కాక సమస్త ప్రపంచమును సుసంపన్నము చేసే దేవ మానవుల చరిత్ర.

-- ఈ దేవమానవుల అంతఃకరణము ఏ మూస ద్వారా నిర్మింపబడుతుందో,
అదే గాయత్రి తత్వజ్ఞానము, తప విధానము.

✡ గాయత్రి మహాశక్తి ప్రథమ అవతరణ "వేదమాత" గా జరిగినది.

-- మనిషికి కావలసిన జ్ఞానము, విజ్ఞానము ఈ ఉద్గమ కేంద్రము నుండే నాలుగు వేదములుగా ప్రకటీకరింపబడినది.

శరీరము మీద మనస్సు యొక్క పూర్తి ప్రభావము ఉన్నది.
ఆలోచనలు ఏ దిశలో ప్రవహిస్తాయో అటువంటి ఆచరణలే చేయబడతాయి.
ఉత్కృష్ట ఆలోచనల పరిణతి ఆదర్శ కర్తృత్వముగా జరుగుతుంది.

ॐ గుణ కర్మ స్వభావములో ఉత్కృష్టత కలిగిన వ్యక్తులే "దేవతలు".

✡ వేదమాత ద్వారా లభించిన జ్ఞాన విజ్ఞానముల ద్వారా శ్రేష్ఠ వ్యక్తిత్వ నిర్మాణము జరిగి,
తద్వారా స్వర్గీయ వాతావరణం ఏర్పడుట వల్ల,
వేదమాత యొక్క ప్రగతి చెందిన స్వరూపాన్ని "దేవమాత" అన్నారు.

-- ఆ కాలాన్ని దేవయుగము అన్నారు.

ॐ ఆనాటి భారతదేశమునకు చక్రవర్తిత్వము, జగద్గురు పీఠము లభించాయి.

✡ "వేదమాత" గా అవతరించి, అభివర్ధన చెంది,
"దేవమాత" గా పరిణతి చెందిన గాయత్రి మహాశక్తి, ప్రౌఢతను, పరిపూర్ణ ప్రచండతను పొంది,
"విశ్వమాత" గా సువిస్తృత రూపము పొందనున్నది.

సాధారణంగా చాలా తీవ్రముగా క్షతగాత్రులైన వారికి పెద్ద శస్త్ర క్రియ చేయవలసి వచ్చినపుడు, కుశల చికిత్సకుడు ఒకేసారి దానిని నిర్వర్తించడు. సరియైన కాలవ్యవధులలో అనేకచోట్ల అవసరాన్ని బట్టి చాలాసార్లు శస్త్ర చికిత్స చేస్తాడు.

బాగా నీరసముగా ఉన్న వ్యక్తికి అనేక అవయవాలు క్షతి చెందినపుడు అన్ని అవయములు ఒకేసారి సరిదిద్దడానికి చేసే ప్రయత్నము ప్రమాదకరము అవుతుంది కూడా.

శ్రీ అందువల్ల లోకమానసమును పరిష్కరించడానికి చాలా లోతుగా పాతుకొని పోయిన వికృతులను పెకలించడానికి మహాకాలుడు పైన చెప్పిన పాక్షిక ఉపచారమును ఎన్నుకొన్నట్టున్నాడు.

✡ దీనికి ప్రథమ చరణముగా బౌద్ధిక క్రాంతి బుద్ధుని నేతృత్వములో 2,500 సంవత్సరాల క్రితము ప్రజ్ఞావతరణ యొక్క మొదటి ఖండము "ధర్మచక్ర ప్రవర్తన" గా ఆవిర్భవించింది.

-- "బుద్ధం శరణం గచ్ఛామి" అనే ఉద్ఘోష లోక మానసమునకు బుద్ధి యొక్క శరణు పొందమని ప్రేరణ ఇచ్చినది.

-- ఆ కాలములో సుమారు రెండున్నర లక్షల స్త్రీ, పురుషులు కాషాయము ధరించి తమ జీవితమును సమర్పణ చేసుకొని భారతదేశములోనేకాక సుదూర దేశములకు వెళ్ళి "ధర్మం శరణం గచ్ఛామి" అనే మార్గదర్శక సూత్రమును ఇంటింటికి అందించారు.

సప్త ఋషుల నుండి, అనేక మహా మానవుల చరిత్రలో బౌద్ధిక పరిష్కారములు జరిగినా బుద్ధుని జీవితములో ఈ బౌద్ధిక క్రాంతి స్పష్టముగా కనిపిస్తుంది.

శ్రీ కొన్ని వేల సంవత్సరాల నుండి, అంధకార యుగంలో జరుగుతున్న నైతిక, బౌద్ధిక, సామాజిక స్థాయి భ్రష్టతల వల్ల సూక్ష్మ జగత్తు యొక్క సంపూర్ణ వాతావరణము దోష పూరితమయి పోయింది.

శ్రీ వ్యక్తిగత విశిష్టత ఎంత ఎక్కువ ఉన్నా, వాతావరణము యొక్క ప్రభావమును అతిక్రమించలేము.

✡ వాతావరణము యొక్క ప్రచండ ప్రభావము అడుగడుగునా కన్పిస్తుంది.

-- వాతావరణ ప్రభావము వల్లనే మనుష్యుల ఆకృతి ప్రకృతిలో తేడాలు వస్తాయి. శారీరకంగానే కాక, స్వభావములో కూడ తేడాలు స్థూల, సూక్ష్మ వాతావరణముల వల్లనే ఏర్పడతాయి.

-- పశువులు, వనస్పతులు, చివరికి ఖనిజ పదార్థములలో కూడ వాతావరణములోని భిన్నత్వము వలన మార్పులు కనిపిస్తాయి.

-- విభిన్న వాతావరణములలో ఉత్పన్నమైన ఔషధములు ఒకే నామ రూపములు గలవి అయినా వాటి రసాయనిక సంరచన, గుణములలో చాల తేడాలను చూపిస్తాయి.

-- పక్షి, క్రిమి కీటకములలో కూడ దీని ప్రభావమును గుర్తించవచ్చును.

✡ పృథ్వి మీద లభించే వివిధ పదార్థములు, పరిస్థితులు కేవలము మానవుని శక్తికాదని అనేక సూక్ష్మశక్తుల ప్రభావం ఉంటుందని విజ్ఞానవేత్తలు తెలుసుకొన్నారు.

-- సూర్యునిలో ఏర్పడే కళంకాలు పృథ్విపై అత్యంత తీవ్రమైన మార్పులు తీసుకు వస్తాయని గుర్తించారు.

-- అంతరిక్షం నుండి వచ్చే అదృశ్యశక్తి ధారల వల్ల పృథ్వి మీద అనేక హిమ యుగాలు వచ్చాయి.

-- అంతేకాక జల ప్రళయములు, సముద్ర స్థితిలో మార్పు, ఖండ ప్రళయములు కూడ అదృశ్యశక్తి ధారల వలనే వస్తాయి.

ॐ వ్యక్తి తన నిజ జీవితములో స్వశక్తుడు, స్వతంత్రుడు అయినప్పటికీ విశాల బ్రహ్మాండములోని గతిశీలమైయున్న శక్తిధారలు, పరిస్థితుల ముందు అతను ఎందుకూ కొరగాడు.

-- పరిస్థితుల మీద అతనికి ఏ విధమైన అధికారము లేదు.

✡ మానవుని యొక్క వ్యక్తిగత జీవితమే కాక సామాజిక వ్యవస్థ కూడా వాతావరణము వల్ల ప్రభావితము అవుతుంది.

-- ఎండాకాలము, చలికాలము వలెనే (హీట్ వేవ్, కోల్డ్ వేవ్) అనేక సార్లు ఆలోచనాత్మక భావనాత్మక తరంగాలు ఏర్పడుతుంటాయి.

చూస్తూ చూస్తూ సంపూర్ణ సమాజము వాటి ప్రభావానికి లోనయిపోతుంది.

-- యుద్ధము జరుగుచున్నపుడు దేశంలోని ప్రజలు యుద్ధోన్మాదగ్రస్తులై ఎవరూ ఏమీ చెప్పకుండానే ఒక విచిత్ర ఆవేశానికి లోనై ప్రాణాలైనా త్యజించడానికి సిద్ధమవుతారు.

-- అలాగే విభిన్న ఆలోచనా తుఫానులు లక్షలాదిమందిని తమ ప్రవాహములోనికి తీసుకొనిపోతాయి.

✡ ఒక కాలములో ప్రజాతంత్రము యొక్క తరంగము ప్రపంచమంతటా ఉన్న అనేక రాజ తంత్రములను చిన్నాభిన్నము చేసి వాటి స్థానములో ప్రజాస్వామ్య పరిపాలనను స్థాపించి చమత్కారము సృష్టించింది.

-- సామ్యవాదపు తరంగం రష్యా యొక్క నేతృత్వములో ఏషియా, యూరప్‌లోని అనేక దేశాలలో తన అనుయాయులను నిర్మించుకొన్నది. ఈనాడు ప్రపంచంలోని సగము మంది మనుష్యులు సామ్యవాద ఆలోచనా సరళిని పూర్తిగా లేదా పాక్షికంగా సమర్థిస్తున్నారు.

✡ ప్రజాతంత్ర, సామ్యవాద ఆలోచనా ప్రవాహాలను ఈ యుగపు "ప్రచండ శక్తి ప్రవాహాలు" గా లెక్కింప వచ్చును.

-- చిన్న చిన్న తరంగాలలో అధినాయకవాదము, జాతివాదము, సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ వాదం, సామంతవాదం మొదలగునవి అప్పుడప్పుడు తమ ప్రభావమును చూపించినాయి.

ॐ జన సమర్థన, జన సహయోగం కొరకు ప్రచార సాధనములు కంటె వాతావరణము, ముఖ్యముగా సూక్ష్మ వాతావరణం యొక్క అనుకూలత చాల అవసరము.

-- వాతావరణం ద్వారా మనుష్యులు ప్రభావితము అవుతారు అనేది సత్యమే.

✡ అదే విధంగా ప్రఖర వ్యక్తిత్వంగల ఓజస్వీ, మనస్వీ మరియు తపస్వీ స్థాయి ప్రతిభగల వ్యక్తులు తమ యొక్క ప్రచండ ప్రాణశక్తులతో వాతావరణంలో అనుకూలతను ఏర్పరచగలుగుతారు.

-- అంతరిక ఉత్కృష్టత కలిగిన వ్యక్తిత్వములు తమ అంతఃశక్తితో అనేక మందిని ప్రభావితము చేసిన సంఘటనలు చరిత్రలో లభిస్తాయి.

యుగ పరివర్తనలో రెండూ జరుగుతాయి.

✡ తపస్సంపన్నులు, తమ ప్రచండ ఆత్మశక్తితో వాతావరణమును ప్రభావితము చేసి రావలసిన మార్పులకు అనుకూల వాతావరణాన్ని ఉత్పన్నం చేస్తారు.

-- అదే విధముగా విశిష్ట ఉపాయాలను ఉపయోగించి వాతావరణములో అతి వ్యాపకమైన తీవ్రతను ఏర్పరుస్తారు.

-- దీని ఒత్తిడి వల్ల పరిస్థితులు సహజంగానే మారుట మొదలు పెడతాయి.

ఈ రెండింటిలో ఏది ముఖ్యం అనేది అనవసరమైన చర్చ.
ఒక విధముగా రెండూ పరస్పరం ఒకదాని మీద ఒకటి ఆధారపడతాయి.
యుగ సృజేతలు ఈ రెండింటినీ పోషించాలి.

బుద్ధుడు, శంకరాచార్యులు, వివేకానందుడు, గాంధి అరవిందులు మొదలగువారు సృష్టించిన ఆలోచనల వేడి స్వాతంత్ర్య సంగ్రామము నుంచి ఈనాటి వరకు తన ప్రభావాన్ని చూపిస్తున్నది.

✡ త్వరలో రానున్న నవయుగానికి, స్వర్గతుల్య పరిస్థితుల నిర్మాణానికి సూక్ష్మ వాతావరణం అనుకూలంగా మార్చవలసి ఉంటుంది.

-- అనేక మంది తపస్సంపన్న వ్యక్తులు తమ వ్యక్తిగత సాధనను, అనేక మంది చేసే సాధనా సంపత్తిని ఉపయోగించి సూక్ష్మ జగత్తులో కావలసిన వేడిని తయారు చేయవలసి ఉన్నది.

-- ఈనాడు జరుగవలసిన యుద్ధము మనస్సులో, బుద్ధిలో చాలా లోతుగా పాతుకుపోయిన విషాక్త సంస్కారముల మీద ప్రకటించవలసి యున్నది.

శ్రీ ఒక విధంగా సంపూర్ణ జన మానసం "నీతి, సదాచరణ, ఆదర్శము" ల మీద తన నమ్మకాన్ని పోగొట్టుకుంది.

***ఒకమాటలో చెప్పాలంటే ఈనాడు మనం తుడిచిపెట్ట వలసినది ఒక్కటే,***

అది విశ్వాస రాహిత్యము.

✡ దీని నివారణకు సాధన సంపత్తి కంటే భావనలలో, ఆలోచనల్లో మార్పురావాలి.

-- దీనిని సాధించడానికి యుగశక్తిగా గాయత్రిని అందరికీ పరిచయము చేయాలి.


-- యుగ పరివర్తన కొరకు లోక పరంపర, జన మానసము, సర్వజనన అభిరుచిని చరిత్రనిష్ఠ, ఆదర్శముల మీద అభిరుచి కలుగజేసే విధంగా మలచాలి.

- దీని కొరకు ఒక సర్వజనీనమైన సంవిధానము, ఆచార సంహిత ఏర్పరచాలి.

-- అది వాస్తవ పూర్ణమైన తర్కం ద్వారా నిరూపించబడాలి.

✡ ఈ కాలపు అవశ్యకతలను పూర్తిచేసే భావనాత్మక విపుల భాండాగారము బీజరూపములో గాయత్రి మంత్రములో ఉన్నది.

రాబోయే ప్రజ్ఞావతారముగా గాయత్రి మంత్ర "ఉపాసన, సాధన, ఆరాధన" గాయత్రి మంత్రమును యుగాంతరీయ చేతనగా ప్రకటీకరిస్తుంది అనుటలో సందేహము లేదు.



నవ్యయుగావతరణకు పంచమ పుష్పము

# ఉపాసన - సాధన - ఆరాధన

❋✧❋

- ✧ చేతనత్వ పరిష్కారం కొరకు అత్యంత శక్తివంతమైన విధానము - "ఈశ్వర ఉపాసన"
- ✧ చేతన యొక్క విశాల సముద్రం నుంచి అత్యంత పరిమాణంలో శక్తిని ఆకర్షించుకొని ధారణ చేసే పురుషార్థమే "ఉపాసన"
- ✧ ఉపాసన అనగా - "సమీపముగా కూర్చొనుట"
- ✧ రాబోయేది ఏకత్వ యుగము
  ఒకే భాష, ఒకే రాష్ట్రము, ఒకే సంస్కృతి రాబోవుచున్నవి
- ✧ ఉపాసనలో కర్మకాండ కంటే భావములు ప్రధానము
- ✧ సోహం సాధనను అజపా గాయత్రి, ప్రాణ గాయత్రి, హంసయోగం అని కూడా అంటారు
- ✧ ఖేచరీ ముద్ర సాధనతో ఆనందోల్లాసాలు జీవితంలో ఆవిర్భవిస్తాయి
- ✧ త్రాటక సాధనతో దివ్య దృష్టి లభిస్తుంది
- ✧ శబ్దము యొక్క ఆరంభము "ఓం" కారముతో జరిగింది
- ✧ నాదబ్రహ్మ సాధన శబ్దభేది బాణమువలె ఉపయోగిస్తుంది
- ✧ ఉపాసన కంటే సాధన ఎక్కువ మహోత్వ పూర్ణమైనది
- ✧ ప్రతి ఆలోచన, ప్రతి పనిని అత్యంత జాగరూకతతో గమనిస్తూ,
  24 గంటలు అప్రమత్తతతో జీవించడమే "సాధన"
- ✧ సాధనలో "ప్రతి రోజు క్రొత్త జన్మ - ప్రతి రాత్రి క్రొత్త మృత్యువు" అనే సూత్రాన్ని పాటించాలి
- ✧ సామూహిక ప్రయత్నాలతో వసుధైక కుటుంబం అనే లక్ష్యసాధన వైపు అన్ని విధములైన అవరోధములు దాటుకుంటూ ముందుకు వెళ్ళుటయే "ఆరాధన"

❋✧❋

# ఉపాసన

మానవ అస్థిత్వము రెండు తత్వముల సంయోగము.

① పదార్థ పరమైన "భౌతిక శరీరము".

② చేతన పరమైన "అంతఃకరణము".

ఇవి రెండు మానవ గరిమకు అనుగుణంగా వుంటేనే పరిపూర్ణత్వం లభిస్తుంది.

ఏకాంగీ వికాసము వల్ల ప్రపంచ సంతులన చెదిరిపోతూ వుంటుంది.
సుఖసాధన సామాగ్రి సంపన్నత పెరిగినా సుఖ సంతోషములు ఉండవు.

❀ చేతనత్వ పరిష్కారం కొరకు మరియు మానవీయ అంతః సంస్థానం పరిపుష్టత నొంది, ప్రామాణికత సంతరించుకొనుటకు, అత్యంత శక్తివంతమైన విధానము

"ఈశ్వర ఉపాసన".

విద్యుత్ ఉత్పాదన కేంద్రముతో సంబంధము కలిగి వుంటేనే ఇంటిలోని బల్బులు, ఫ్యానులు, రేడియోలు, టీవీలు మొదలగునవి పనిచేస్తాయి. సంబంధము లేకపోతే యంత్రములన్నీ సవ్యంగావున్నా అవి పనిచేయలేవు.

నిత్యకృత్యములకు అవసరమైన అతి స్వల్ప శక్తి అంశము ప్రతి వ్యక్తికి లభించినది.

❀ చేతన యొక్క విశాల సముద్రం నుంచి ప్రయత్న పూర్వకంగా అత్యంత పరిమాణంలో శక్తిని ఆకర్షించుకొని ధారణ చేసే ప్రయత్నాన్ని, పురుషార్థాన్ని "ఉపాసన" అంటాము.

సూర్య కిరణములు అన్ని చోట్ల ఒకేలాగా పడతాయి.
కాని భూతద్దము ద్వారా వాటిని ఒకచోట కేంద్రీకృతం చేస్తే అగ్ని, వేడి ఉత్పన్నమవుతుంది.

❀ అదే విధంగా భగవంతునిచే సర్వత్ర సమానంగా వెదజల్ల బడుచున్న శక్తిని ఆకర్షించుకొని, సంచయము చేస్తే భౌతికంగా సుసంపన్నత, ఆత్మిక దృష్టిలో సుసంస్కృతి పొందవచ్చును.

మేఘముల ద్వారా వర్షించబడిన నీరు కాలువల ద్వారా వేరొక చోటకు ప్రవహిస్తుంది. ఆ లోతును బట్టి ఆ పరిమాణంలో నీరు నిల్వ వుంటుంది.

❀ వర్షపు నీరులాగే, సూర్యకిరణములు, విద్యుత్, ఈశ్వరానుగ్రహమును కూడా అమిత పరిమాణంలో అనుకూల పరిస్థితులను నిర్మించుకొని పొందవచ్చును.

-- ఇది ఉపాసన ద్వారా సంభవము.

శ్రీ కర్మకాండ వరకే పరిమితమవకుండా చింతన, మననములు కూడా కలుపుకుంటే, ఉపాసన నిశ్చయముగా ఫలిస్తుంది.

❀ ఉపాసన అనగా - "సమీపముగా కూర్చొనుట".

❀ శక్తివంతమైన తత్వములకు ఎంత దగ్గర అయితే వాటి విశిష్టత అంత యెక్కువగా పొందవచ్చును.

నిప్పుకు యెంత దగ్గర అయితే అంత వేడి లభిస్తుంది.
చందన వృక్షానికి దగ్గరలోవున్న పొదలు, మొక్కలు కూడా సుగంధాన్ని కలిగి వుంటాయి.
సత్సంగము ఎక్కువ సుఖము కలుగచేసే ధర్మసాధనమని అందరికీ తెలిసినదే.
అయస్కాంత సంపర్కములోని ఇనుము ఆయస్కాంత లక్షణములను పొందును.
పరసువేది సంపర్కముతో ఇనుము బంగారంగా మారుతుంది.
ఎత్తుగా వున్న వృక్ష ఆశ్రయాన్ని పొంది లత అంత ఎత్తుకు పెరుగుతుంది.
వాదకుని పెదవుల స్పర్శతో మురళి అద్భుత సంగీతం పలుకుతుంది.
తోలుబొమ్మ కళాకారుని చేతితో నాట్యమాడుతుంది.
గాలి పటం ఎగరవేసే వాని చేతిలో నున్న దారముతో ఎంతో ఎత్తుకు ఎగురుతుంది.

శ్రీ అదే విధంగా ఉపాసన ద్వారా జీవుని సంపర్కం ఈశ్వరునితో ఏర్పడి, చరిత్రలో అనేక భక్తులకు అనుదాన-వరదానాలు లభించాయి.

❀ ఉపాసన స్థాయి ఇంకా లోతుగా వెళితే, సామీప్యత యొక్క శ్రద్ధ ఏకత్వ స్థాయిని పొంది భక్తుడు భగవంతుడు ఏకమౌతారు.

అగ్ని సంపర్కము పొందిన కట్టె అగ్నిగా మారును.
గంగానదిలో కలిసిన కాలువ నీరు కూడా గంగ యొక్క పవిత్రతను సంతరించుకుంటుంది.
బిందువు సముద్రంలో కలసి సముద్రమే అవుతుంది.
పతి యొక్క స్థాయి సతికి సహజంగానే లభిస్తుంది.
నీరు పాలతో కలసి పాల విలువను పొందును.

అనేక ఉపాసనా పద్ధతులు ప్రచారంలో వున్నాయి.

- కాని రాబోయేది ఏకత్వ యుగము.
ఒకే భాష, ఒకే రాష్ట్రము, ఒకే సంస్కృతి రాబోవుచున్నవి.

-- మానవీయ సంస్కృతి, ఆచార వ్యవహారాలలో ఏకత్వము రావాలి.

- సమస్త విశ్వంలో ప్రబలుతున్న ఆస్థికత, వాని మాన్యతలు, ఉపాసనల సారతత్వములు వెదకితే అన్నీ బీజరూపంలో గాయత్రి మంత్రంలో లభిస్తాయి.

-- ఈ మంత్రములో సార్వజనీన, సార్వభౌమ, సమాజ, వ్యక్తి, నవ నిర్మాణము కొరకు కావలసిన ఉచ్ఛస్థాయి ఆచార సంహిత ఉంది.

నవయుగానికి ఒకే ఉపాసనా పద్ధతిని అవలంభించాలి.
తత్వ దర్శనానికి ఒకే ఆధారం వుండాలి.

- ఈ అవసరమును గాయత్రి మంత్రము పూర్తిగా తీర్చగలదు.
దీనికంటే గొప్పది ప్రపంచంలో లభించదు.

-- అందువలన దీని పరిచయము, ప్రచారము, వివరణ ఎంత తత్పరతతో ఎంత వ్యాపక క్షేత్రములో చేయగలిగితే, అంత సులభంగా ప్రజాభిప్రాయము పరిష్కరించ బడుతుంది.

ఉపాసనలో అంతరంగ-బహిరంగ స్థాయిలు ఉత్కృష్టతను సంతరించుకోవాలి.

బహిరంగ వాతావరణంలో పూజా వేదిక వద్ద కూర్చున్న వారికి ఒక అసాధారణ అలౌకిక దివ్య వాతావరణంలో వున్న అనుభూతి కలుగుతుంది. పూజా వేదికను అందముగా అలంకరించాలి.

కర్మకాండలో ఉపచార-ఉపకరణాలు వుపయోగించబడతాయి.
ఇవి ఆత్మశోధనకు కారణమగును.

- ఆలోచనలు క్రియారూపం దాల్చకపోతే ఇవి పగటి కలలవలె వ్యర్థమవుతాయి.
అన్ని క్షేత్రాలలోనూ ఆలోచనల - కర్మల సమన్వయమే, ప్రతిఫలం లభించేటట్లు చేస్తుంది.

- త్రికాలములలో సూర్యోదయ మధ్యాహ్న సాయంకాలాలలో ఉపాసన (బ్రహ్మసంధ్య) చేయాలి.
ఉపాసనా కాలంలో నిరంతరం భగవంతుని సాన్నిధ్యములో వున్న భావన వుండాలి.

ఉపాసనలో, బ్రహ్మసంధ్యలో అయిదు అంగాలు ఉన్నాయి.

① పవిత్రీకరణ - "అభిమంత్రిత జలము" అమృతాన్ని వర్షింపచేసి పవిత్రులను చేస్తుంది.

② ఆచమనము - మూడు ఆచమనములు ఆలోచనలు, భావనలలో శాంతిని, వాక్కులో శీతలత్వాన్ని, సాత్వికతను, ఆలోచనా విధానంలో భావ శుద్ధిని కలుగ చేస్తుంది.

③ శిఖా బంధము - సూక్ష్మ శక్తులతో సంపర్కము

④ ప్రాణాయామము - శ్వాస ద్వారా "ఓం భూర్భువః స్వః" అని మనస్సులో ఉచ్చారణ చేస్తూ, విశ్వవ్యాప్తమైన, దుఃఖ నాశకమైన, సుఖస్వరూపంగల ప్రాణశక్తిని లోనికి ఆకర్షించాలి.

-- శ్వాసను లోపల బిగపెట్టి "తత్సవితుర్వరేణ్యం" అని మనస్సులో అనుకుంటూ, లోనికి పీల్చిన శ్రేష్టమైన ప్రాణము సూర్యుని వలె తేజస్సుతో వుండి అంగ ప్రత్యంగములలో కేంద్రీకృతమవుతున్నట్లు భావించాలి.

-- ఇప్పుడు "భర్గో దేవస్య ధీమహి" అని స్మరిస్తూ సర్వదోషములు బహిర్గతము అవుతున్నాయని భావన చేస్తూ శ్వాసను బయటకు వదలాలి.

-- తరువాత "ధియో యోనః ప్రచోదయాత్" అని ఉచ్చరిస్తూ బాహ్య కుంభకము చేస్తూ భగవతి వేదమాత సద్బుద్ధిని జాగృత మొనరిస్తోందని భావించాలి.

⑤ న్యాసము - అనగా ధారణ చేయుట. ఐదు వేళ్ళను నీళ్ళలో ముంచి శరీరమంతటా ఈ క్రింది విధంగా ముందు ఎడమ తరువాత కుడి భాగములను స్పృశించాలి.

| | |
|---|---|
| ఓం భూర్భువః స్వః | - శిరస్సు మీద |
| తత్సవితుః | - రెండు నేత్రములు |
| వరేణ్యం | - చెవుల మీద |
| భర్గో | - నోటి మీద |
| దేవస్య | - కంఠము మీద |
| ధీమహి | - హృదయం మీద |
| ధియో యోనః | - నాభి మీద |
| ప్రచోదయాత్ | - కాళ్ళు చేతుల మీద |

⑥ (ఎ) పృథ్వీ పూజనము - మాతృభూమిని ప్రేమించుట. పృథ్వీకి పంచోపచార పూజ చేయాలి. తల్లి వడిలో కూర్చున్న వానికి విశ్వమంగళకరమైన ఆలోచనలొస్తాయి.

⑥ (బి) దేవపూజనము - పంచోపచార పూజ.

జలము - సత్ ప్రయోజనాలకు శ్రమ బిందువుల సమర్పణ.

పాద్యం, అర్ఘ్యం, ఆచమనం, స్నానము కొరకు నాలుగు ఉద్ధరిణల నీరు - శ్రమను, మనస్సును, ప్రభావాన్ని, ధనాన్ని సత్కర్మాచరణకు ఉపయోగిస్తాము.

అక్షతలు - ఉపార్జిత అన్నము, వైభవములు అధికంగా పరమార్థ కార్యక్రమములకు వినియోగించుట.

పుష్పములు - నవ్వుతూ - ఆడుతూ పాడుతూ ఉల్లాసమయ జీవితాన్ని నడుపుతాను.

ధూప, దీపములు - స్నేహము స్వయంగా ఆహుతి చెంది ఇతరులకు కాంతి ఇచ్చుట అనే ఆదర్శముల మీదనే దృష్టి.

చందనము - అందరికిని శాంతిని ప్రసాదించి సుగంధాన్ని పంచిపెట్టుట.

⑦ జప - ధ్యానములు - 30 నిముషములు పెదిమలు, కంఠములోని అంగములు కదులుతూ ప్రక్కనే వున్న వారికి స్పష్టముగా వినిపించనంత నెమ్మదిగా నియమిత స్థలం వద్ద నియమిత సమయానికి నియమిత సంఖ్యలో మంత్రోచ్చారణ చేయాలి.

✧ ప్రాతఃకాలమున పీత వర్ణ, సూర్యమండలములో హంస వాహినీ, కమండల, పుస్తక ధారిణీ గాయత్రిని ధ్యానిస్తు మూడు శరీరాలలో సవితా జ్యోతి - ప్రకాశ అవతరణ.

స్థూల శరీర కేంద్రము - నాభి - రుద్ర గ్రంథి - శక్తియుత సచ్ఛరిత్రత.

సూక్ష్మ శరీర కేంద్రము - మెదడు - బ్రహ్మ గ్రంథి - ఆజ్ఞాచక్రము - వివేక శీలత - బుద్ధి, సృజనాత్మక సదాలోచనలు.

కారణ శరీర కేంద్రము - హృదయము - విష్ణుగ్రంథి - ఆత్మీయత, కరుణ, ఔదార్యము.

❀ ఈ లక్షణములు వృద్ధి చేసుకుని అజ్ఞానాంధకారమును పోగొట్టుకొనుట వలన సాధకుడు సూర్యునిగా పరిణితి చెందుతాడు.

⑧ ప్రార్థన - గాయత్రి స్తోత్రము, చాలీసా మొదలైన వాటిని భావ పూర్వకముగా - ఆ తల్లికి కృతజ్ఞత తెలుపుకోవాలి.

⑨ సూర్య అర్ఘ్యదానము - దేవ శక్తుల సమ్మిళిత జలము సూర్యునికి అర్పించాలి. జలము మేఘమువలె మారినట్లు జీవన రసము, సంపద, విశ్వసంపదగా వుపయోగపడుట,

⑩ ప్రసాద స్వీకరణ - మిగిలినది మాత్రమే స్వీకరించుట.

ఈవిధంగా ఉపాసన భావనలు, ఆలోచనలు ప్రోధిచేసి ఒక క్రమమైన ప్రవాహముగా మారాలి.

గాయత్రి ఉపాసనలో ఐదు ముఖ్యమైన ఉచ్ఛస్థాయి సాధనలు వున్నాయి.

శ్రీ వీటి అన్నిటిలో కర్మకాండ క్రియాకృత్యముల కంటే భావములు ప్రధానమని గుర్తుంచుకోవాలి.

**(1) సోహం సాధన**

ఇది ప్రాణసాధన. ప్రాణాయామానికి రెండు ఆధారములు ఉన్నాయి.

(ఎ) విధి పూర్వక ఉచ్ఛ్వాస - నిశ్వాసాల ద్వారా మంథన

(బి) ప్రచండ సంకల్పశక్తి ద్వారా ఉద్భవించిన అయస్కాంత శక్తి ద్వారా ప్రాణాకర్షణ ధారణ.

❀ సోహం సాధనను అజపా గాయత్రి, ప్రాణ గాయత్రి, హంసయోగం అని కూడా అంటారు.

✧ చిత్తమును శ్వాస ప్రక్రియ మీద కేంద్రీకరించాలి.

-- శ్వాస లోనికి తీసుకుంటున్నప్పుడు "సో" అనే శబ్దము సూక్ష్మ కర్ణేంద్రియముతో వినాలి. నిఖిల బ్రహ్మాండములో సంవ్యాప్తమైన మహా ప్రాణము శరీరములో ప్రవేశిస్తున్నదని, అంగ ప్రత్యంగాలలో, జీవ కోశాణువులు, నాడులలో, పరమాత్మ ప్రతి కణములోనూ ప్రతిష్ఠింప బడుతున్నాడని భావించాలి.

-- శ్వాస విడిచేటప్పుడు "హం" అనే శబ్దము ఉత్పత్తి అవుతుంది. జీవ భావన, అహంకారము, కర్తృత్వములను పరిత్యజించాలి.

బాహ్య అంగాలు, కర్మేంద్రియాలు, జ్ఞానేంద్రియాలు భగవంతుని క్రమశిక్షణను పూర్తిగా పాటించాలి. "నేను" అనే బిందువు పరమాత్మ అనే సాగరంలో లయమైనదని భావించాలి.

**(2) ఖేచరీ ముద్ర**

శ్రీ ఉచ్ఛస్థరీయ సాధనలలో దీనిని రసానుభూతికి దివ్యానందము యొక్క మూలముగా గుర్తించారు.

❀ సహస్రారము - అమృత కలశము. అక్కడి నుండి సోమరసం స్రవిస్తుంది.

✧ నాలుకను యెంత వెనుకకు మడచగలిగితే అంత వెనుకకు తిప్పి తాలువుకు తాకించెదరు. నాలుకను నెమ్మదిగా కుదువుతూ వుంటారు.

-- అంగుటి ఛిద్రం నుండి అమృతం యొక్క సూక్ష్మ స్రావము స్వాదేంద్రియ గహనాంత రాళంలో వుండే రసతన్మాత్ర ద్వారా పానము చేయబడుతుంది.

❀ జిహ్వ ఋణ విద్యుత్తు ప్రాధాన్యత కలిగినది. తాలువు ధన విద్యుత్ కలది. నాలుక తాలువు మీద మంద ఘర్షణ వల్ల ఆధ్యాత్మిక స్పందనలు ఏర్పడతాయి.

-- చిన్న పిల్లవాడు తల్లి స్థనము నుంచి పయఃపానము చేసినట్లే, ఖేచరీ ముద్ర ద్వారా బ్రహ్మరంధ్రము నుంచి అనేక రసములు గ్రహిస్తారు.

-- ఆనందోల్లాసాలు జీవితంలో ఆవిర్భవిస్తాయి.

**(3) శక్తి చాలినీ ముద్ర**

✧ దీనిలో గుదము - మూత్ర స్థానములు సంకల్పం ద్వారా సంకోచ వ్యాకోచములు గావింపబడును.

మలమూత్ర ఛిద్రముల ద్వారా ప్రాణాయామం లాంటి ప్రక్రియ అభ్యసించుటయే శక్తి చాలినీ ముద్ర.

✧ కటి ప్రదేశము క్రింద అపాన వాయువు వుంటుంది.
దానిని పైకి లాగి కటి ప్రదేశ పైభాగంలో వుండే ప్రాణముతో సంయోగము చేయిస్తారు.
దీనినే "మూలబంధము" అంటారు. ఇది పూర్వార్ధము.

-- తరువాత ఉత్తరార్ధములో ప్రాణవాయువును నాభికంటే క్రిందకు తీసుకొని వస్తారు.
అపాన వాయువు తన స్థానానికి చేరుకుంటుంది.

❀ స్థూలంగా ఇది గుద మూత్రమార్గాల సంకోచ వ్యాకోచంగా అనిపించినా,
వాస్తవానికి ఇది ప్రాణ సంచార క్రియ.

దానినే గీతలో సాధకుడు అపానాన్ని ప్రాణములో ఆహుతి చేస్తాడు. కొందరు ప్రాణాన్ని అపానంలో హోమము చేస్తారు. ప్రాణ అపానగతులను నియంత్రణ చేసిన సాధకుడు ప్రాణాయామ పరాయణుడు అవుతాడు అని తెలిపారు.

**(4) త్రాటక సాధన**

శ్రీ మానవీయ విద్యుత్ యొక్క అత్యధిక ప్రవాహము నేత్రాల ద్వారా బహిర్గత మవుతుంది.

కల్పనాత్మక ఆలోచనా శక్తిని సీమాబద్ధము చేయుటకు ధ్యానయోగ సాధన చేసినట్లు,

❀ మానవీయ విద్యుత్ ప్రవాహమును విశేషదిశలో వినియోగించుటకు కళ్ళ యొక్క దృక్ శక్తిని సాధిస్తారు. ఈ క్రియనే "త్రాటకము" అంటారు.

❀ త్రాటక సాధన ఉద్దేశ్యము,
దృష్టిలో దృశ్యము యొక్క అంతరాళములోకి వెళ్ళి ప్రముఖమైన వాస్తవాలను గ్రహించుట.

శ్రీ వైజ్ఞానికులకు, కళాకారులకు, తత్వదర్శులకు ఇటువంటి బేధక దృష్టి వుంటుంది.

స్థూల దృష్టికి ప్రాముఖ్యత వున్నా, ప్రేమ, ద్వేషము మొదలగు భావ సంవేదనములు గుర్తించుట సూక్ష్మ దృష్టి వల్లనే సంభవము.

❀ త్రాటకము యొక్క వాస్తవిక ఉద్దేశ్యము, దివ్య దృష్టిని జ్యోతిర్మయము చేసికొనుట.

**(5) నాదబ్రహ్మ సాధన - నాదయోగము**

❀ బ్రహ్మాండీయ చేతన యొక్క ఉత్పత్తి కేంద్రాన్ని ఋషులు తమ గంభీర అనుసంధానము ద్వారా "శబ్దము" అని కనుగొన్నారు.

శ్రీ శబ్దము యొక్క ఆరంభము "ఓం" కారముతో జరిగింది.

❀ శబ్ద బ్రహ్మ ప్రకృతి-పురుషుల మధ్యవర్తి, సంబంధ సూత్రము.

✧ నాదయోగము యొక్క ఉచ్చస్థరీయ సాధన "ఓంకార" సాధన ఆరంభములో సాధకుడు ప్రకృతి ప్రవాహములోని వివిధ "అనాహత" స్థాయి ధ్వనులను సూక్ష్మకర్ణేంద్రియముల ద్వారా విని తరువాత, అనాహత క్షేత్రంలోనికి ప్రవేశించి, స్వయంభూధ్వని ప్రవాహాలను పట్టుకుంటాడు.

❀ ఓంకార స్ఫురణతోనే స్థూల సూక్ష్మకారణ జగత్తుల్లో దృశ్య అదృశ్య సంఘటనలు జరుగుతున్నాయి.

✧ ఓంకార ధ్వనితో కలిసి పది విధములైన నాదములను సాధనలో తెలుసుకొంటారు.

మధ్యకాలీన ఆచార్యులు నాదయోగమును "సురతి" అన్నారు. కబీరు, రైదాసు, నానక్, పల్లటు, రాధాస్వామి, "నాథ్" సాంప్రదాయములన్ని దీని మీదే ఆధారపడి ఉన్నాయి.

నాదయోగ పూర్ణత రెండు ప్రయోగముల ద్వారా సంపూర్ణ మవుతుంది.

① షణ్ముఖి ముద్ర ద్వారా దివ్యలోకము నుంచి ఆవిర్భవించే దివ్య శబ్దములను గ్రహించుట.

② తన అంతః క్షేత్రము నుండి పశ్యంతి పరాస్థాయిలలో శబ్ద శక్తిని మేల్కొల్పుట.

✧ పెదవులు, నాలిక మిగతా నోటి భాగములు దేనిలోను ఏ విధమైన కంపనలు లేకుండా, పరా, పశ్యంతివాణుల నుండి ఓంకార ఝంకార ప్రయత్నమే అంతర్నాదాన్ని మేల్కొల్పుట (ఉత్థానము).

-- కంఠము నుండి మందముగా ధ్వని వినిపిస్తుంది.
ఇది ఓంకార జప ఉచ్చారణ కాదు. ఝంకార సాధన ఆరంభము.

-- పది పది సెకండుల మూడు గుంజారములతో మొదలు పెట్టాలి. మధ్యలో ఐదు, ఐదు సెకండ్లు ఆగాలి. ఈ విధముగా 40 సెకండ్లలో ఒక శబ్ద ఉత్థానము జరుగుతుంది.

-- తరువాత లోయలలో ప్రతిధ్వని వినునట్లు అంతః క్షేత్రము నుండి ఓంకార ప్రతిధ్వని వినాలి.

❀ సమయానుసారము దీనిని శబ్దభేది బాణమువలె ఉపయోగించుకొనవచ్చును.

ॐ ఇంత వరకు చెప్పిన అన్నీ ఉపాసనలు, నిత్యోపాసన ఇతర ఉపాసనలన్నిటిలోనూ ఆలోచనలు, భావములు, సంకల్పములు, శ్రద్ధ యొక్క తీవ్రత చాల ముఖ్యము.

## సాధన

❀ ఉపాసన కంటే సాధన ఎక్కువ మహాత్వ పూర్ణమైనది.

✧ జీవితం పవిత్రము, పరిష్కృతం, ఉత్కృష్టం, ఆదర్శవంతం అగుటకు గుణకర్మ స్వభావములు ఉచ్ఛస్థాయిలో ఉండటానికి నిరంతరం ప్రయత్నించాలి.

ॐ ఈ సాధన 24 గంటలు జరపాలి.

✧ సాధకుడు తన ప్రతి ఆలోచన, చేసే ప్రతి పని ఒక అత్యంత జాగరూకతగల రక్షక భటునివలె గమనిస్తూ, అనుక్షణం అప్రమత్తుడై తప్పులను సవరించుకోవాలి.

శ్రీ దీని కొరకు "ప్రతి రోజు క్రొత్త జన్మ - ప్రతి రాత్రి క్రొత్త మృత్యువు" అనే సూత్రాన్ని పాటించాలి.

✧ నిద్ర లేవగానే జీవితం యొక్క శ్రేష్టతమ ప్రయోజనం కొరకు శారీరిక క్రియాకలాపాలు, మానసిక ఆలోచనా పద్ధతి నిర్ణయించుకోవాలి.

-- రాత్రి పడుకునే ముందు ఈ రోజు చేసినదంతా ప్రపంచ నాటకరంగంలో అభినయం మాత్రమే, ఈ రోజు చేసిన తప్పులు రేపు చేయను అని నిశ్చయించుకోవాలి.

-- ఆ తరువాత అనాసక్తి పూర్వకంగా పరిపూర్ణ శాంతచిత్తుడై నిద్రా రూపియైన మృత్యువు ఒడిలోనికి చేరుతున్నాను అనే భావనతో వైరాగ్యాన్ని అభ్యసించాలి.

## ఆరాధన

✧ ఉపాసన ద్వారా భగవత్ శక్తి సమీపమునకు వెళ్ళి,

-- సాధన ద్వారా దానిని స్థూల, సూక్ష్మ, కారణ శరీరాలలో దింపుకుంటూ,

-- తను ఉన్న దేశకాల పరిస్థితులు, వీలు, సంపర్క క్షేత్రమును బట్టి, అత్యధిక పరిమాణంలో సమయదానము, అంశదానం నిర్ణయించుకొని,
తన సన్నిహితులను కూడ అలా చేయమని ప్రోత్సహించి,
వారి సమయం, ఇవ్వదలచిన వనరులను, ప్రతి పౌర్ణమి, అమావాస్యకు సమీకరించుకుంటూ,
ముందే ఎన్ను కొన్న వనరులు, సమయమును దృష్టిలో ఉంచుకొని,
టైమ్ అండ్ రిజల్ట్ ఓరియంటెడ్ కార్యక్రమాలు వేసుకోవాలి.

విభిన్న సమూహాలు, విభిన్న కార్యక్రమాలు చేపట్టి అందరూ కలసి ఒకే నిర్ధారిత లక్ష్యాన్ని, ఒక నెల లేక 6 నెలలు లేక సంవత్సరంలో సాధించుటకు ప్రయత్నించాలి.

❀ ఈ విధమైన సామూహిక ప్రయత్నాలతో వసుధైక కుటుంబం అనే లక్ష్యసాధన వైపు అన్ని విధములైన అవరోధములు దాటుకుంటూ ముందుకు వెళ్ళుటయే "ఆరాధన".

ఉపాసన, సాధన, ఆరాధన, సమయ దానము, అంశదానము అనే పంచ విధ కార్యక్రమాలు ఈ క్షణం నుంచే సాధ్యమయినంత ఎక్కువ తీవ్రతతో ఆచరణలో పెట్టుటకు ప్రయత్నించాలి.

## నవ్యయుగావతరణకు షష్ఠమ పుష్పము

# గాయత్రి - సావిత్రి - కుండలిని

❋✧❋

- శక్తి లేకుండా ఏ విధమైన ఆనందము పొందలేము
- అనంత శక్తుల భాండాగారము "గాయత్రీ"
- వ్యక్తిగతంగా కాకుండా తను సమాజం యొక్క ఘటకంగా జపం చెయ్యాలి
- గాయత్రీ మంత్ర సాధన వల్ల జాగ్రత స్థితి వలె స్వప్న స్థితి కూడా సార్థకము అవుతుంది
- ప్రాచీన కాలంలో పదార్థమునే కాక చేతన క్షేత్రమును కూడా ఋషులు తమ పరిశోధన అన్వేషణకు ఉపయోగించుకొని అనేక చమత్కారాలను సాధించారు
- "చేతన" (కాన్షియస్‌నెస్) ను ప్రభావితం చేసే విధానాలలో ప్రముఖమైనది మంత్ర విద్య
- ఒకే దిశ, ఒకే లక్ష్యము గల ఆలోచనా ధారలు నిరంతరం ప్రవహింపచేస్తే, బ్రహ్మాండము అంతా వ్యాపించి వున్న "ఆలోచనా జగత్తులో క్రాంతి" ని తీసుకొని రావచ్చు
- ఇంద్రియ సంయమనము, మానసిక ఏకాగ్రత -<br>ఈ రెండు ధారలు కలసి మానవీయ విద్యుత్ శక్తిని నిర్మిస్తాయి
- మంత్ర జపము వల్ల వికాసము ప్రోధి చెందుతుంది
- జపము వల్ల సూపర్ సోనిక్ శబ్ద తరంగాలు ఏర్పడతాయి
- ప్రకృతిలోని చేతనత్వశక్తి ద్వారా జడ పదార్థముల నియంత్రణే "కుండలినీ విద్య"
- షట్చక్రములు బ్రహ్మాండములో వ్యాపించి ఉన్న శక్తుల "రేడియో కేంద్రములు"
- ప్రపంచమంతా సంవ్యాప్తమై వున్న ప్రాణ శక్తి యొక్క కొన్ని అంశములు మన శరీరము గ్రహించుటకు, విడిచి పెట్టుటకు ఏర్పడిన శక్తి కేంద్రములే "చక్రములు"
- 33 రకముల దేవతలకు ప్రతీక మన మేరుదండములో ఉన్న 33 ఎముకలు

❋✧❋

ప్రపంచంలో కనిపించే వైభవములు అన్నీ శక్తి వలననే పొందగలము.
శక్తి లేకుండా ఏ విధమైన ఆనందము పొందలేము.
శక్తి సంపాదన భౌతిక, ఆధ్యాత్మిక క్షేత్రాలలో ఆవశ్యకమే.

* భౌతిక జగత్తులో పంచ భూతములను ప్రభావితం చేయుటకు, ఆధ్యాత్మిక జగత్తు యొక్క ఆలోచనాత్మక, భావనాత్మక, సంకల్పాత్మక శక్తులు మూలము.

-- ఈ అనంత శక్తుల భాండాగారము "గాయత్రీ" అని సంబోధింపబడుచున్నది.

* భారతీయ ఋషులు శక్తులను "దేవతలు" గా సంబోధించారు.
ఈ దేవశక్తుల ఉద్గమ కేంద్రం గాయత్రీ.

విజ్ఞానం ప్రకృతి యొక్క విద్యుత్తు, వేడి, కాంతి, అయస్కాంతము, అణుశక్తి మొదలగు దృశ్య - అదృశ్య శక్తులను మనిషి అధీనం లోనికి తెచ్చింది.

చేతనాత్మక శక్తులను ఆత్మిక ప్రయత్నాల ద్వారా పొందవచ్చు.

* మనిషి యొక్క ఆకర్షణ శక్తి అసాధారణము.

-- దాని ద్వారానే అతను బ్రాహ్మీ చేతన మహా సముద్రము నుంచి తనకు కావలసిన చేతనత్వ తత్వములను ఆకర్షించుకొని ఉపయోగించుకుంటాడు.

గాయత్రీ మహాశక్తిని తత్వ ద్రష్టలు సర్వోపరి దివ్య సామర్థ్యంగా వర్ణించారు.

మానవ జీవిత పరమార్థము బుద్ధి యొక్క ఉత్కర్షలో (డెవలప్‌మెంట్) ఉంది.

* ఈ మంత్రంలో "ధియః" బహువచన ప్రయోగం "అనేక విధములైన బుద్ధి" అనే అర్థం వస్తుంది.

-- అందువల్ల కేవలం ఆధ్యాత్మిక బుద్ధి మాత్రమేగాక, భౌతిక, ఆర్థిక, రాజకీయ మొదలగు అనేక రకముల బుద్ధి అభివృద్ధి చెందాలి అనేది గాయత్రీ మంత్ర ప్రార్థన.

ఉపనిషత్తులలో భూత విద్య, నక్షత్ర విద్య, క్షాత్ర విద్య, జన విద్య మొదలగు అనేక విద్యల ప్రతిపాదన వుంది. అందువల్ల అనేక విధములైన విద్యలకు (బుద్ధులకు) ప్రేరణ ఇవ్వమని ప్రార్థించుట - "ధియః" శబ్ద ప్రయోగం తెలుపుతుంది అనుటలో ఔచిత్యం వుంది.

నాస్తిక యుగంలో కూడా బుద్ధి యొక్క శ్రేష్ఠత నిర్వివాదమే.
అదే విధంగా సూర్యుని శ్రేష్ఠత కూడా.

సూర్యుడను దేవతగా గుర్తించినా, గుర్తించకపోయినా జీవితముతో అతని ఘనిష్ఠ సంబంధమును ఎవరూ కాదనలేరు. రెండు రోజులు ఆకాశం మేఘావృతము అయితే వాయువు దూషితమై రోగాలు వృద్ధి చెందుతాయి. నాస్తికులు కూడా ఈ సత్యమును కాదనలేరు.

* వ్యక్తి ఏ విషయం గూర్చి ధ్యానం చేస్తాడో ఆ ప్రకారం అతని వృత్తి (యాటిట్యూడ్) ఏర్పడుతుంది.
-- "సూర్యుని యొక్క శ్రేష్ఠ తేజస్సును మేము ధ్యానము చేస్తున్నాము".
ఇది గాయత్రీ మంత్ర ప్రథమ చరణము.
-- తేజస్వీ పదార్థము ధ్యానము చేసే వారిని తేజస్వులుగా చేస్తుందని మనో విజ్ఞాన శాస్త్రము నిరూపిస్తోంది.

సాధారణంగా గాయత్రీ మంత్ర జపము ఏకాంతంలో ఒంటరిగా చేసుకుంటారు.

* కాని మంత్రంలోని "ధీమహి" (మేము ధ్యానం చేస్తున్నాము), నః (మా) అనే పద ప్రయోగాలు బహువచనంలో ఉన్నాయి. అందువల్ల నిజానికి గాయత్రీ మంత్రం సామూహిక ప్రార్థనామంత్రము.
-- అందువల్ల ఒంటరిగా జపం చేస్తున్న సాధకుడు,
వ్యక్తిగతంగా కాకుండా తను సమాజం యొక్క ఘటకంగా జపం చెయ్యాలి.

**సాధకుని స్వప్నములు**

* గాయత్రీ మంత్ర సాధన వల్ల అంతః క్షేత్రంలో ఆధ్యాత్మికత, సాత్వికత వృద్ధి చెంది,
జాగ్రత స్థితి వలె స్వప్న స్థితి కూడా సార్థకము అవుతుంది.
-- సూక్ష్మ శక్తుల వికాసం జరుగుతుంది.

సాధకులకు వచ్చే స్వప్నములు నాలుగు వర్గములుగా విభజించవచ్చు.

① *పూర్వ సంచిత కుసంస్కారముల నిష్కాసన*

హింసక పశువులు, ప్రియ జనుల మృత్యువు, అగ్ని, వరదలు, అపహరణ, శోషణ, భయము గలిగించే దృశ్యాలు, కుసంస్కారములు సాధకుడిని వీడే ముందు తమ అంతిమ ప్రభావాన్ని అలా చూపుతాయి.

② *శ్రేష్ఠ తత్త్వముల స్థాపన యొక్క ప్రకటీకరణ*

భావనలు చిత్తంలో తమ స్థానాన్ని ఏర్పరచుకొనుట. సాత్విక సేవా కార్యక్రమములు చేయుట, స్వాధ్యాయ సత్సంగాలలో పాలుపంచుకొనుట, దేవీ, దేవతల దర్శనమనునవి ఈ వర్గంలోనివి.

③ **భవిష్య సంభావన, పుర్వాభాసం**

సాధారణంగా ఇవి సూర్యోదయానికి 2 - 3 గంటల ముందు కాలంలో అనగా 3 గం. నుండి 5 గం. కాలంలో వస్తాయి. సాధారణంగా ఈ స్వప్నములు స్పష్టంగా ఉండవు.

-- ఈ కల్ల ద్వారా భవిష్యత్తును మార్చుకొనవచ్చును.

④ **దివ్య దర్శనము**

ఇది స్వప్నావస్థలోనే కాక జాగృత స్థితిలో కూడ జరుగవచ్చు.

ఈ విధమైన అనుభవాలు సాధన సూక్ష్మ జగత్తులో ప్రవేశించిందని తెలుపుతాయి.

## గాయత్రీ శక్తి యొక్క వైజ్ఞానిక ఆధారము

ఆధునిక విజ్ఞానము బాహ్య ఉపకరణముల ద్వారా మానవ జీవితమును సుఖ ప్రదముగా చేస్తుంది. ప్రాచీన కాలంలో పదార్థమునే కాక చేతన క్షేత్రము కూడా ఋషులు తమ పరిశోధన అన్వేషణకు ఉపయోగించుకొని అనేక చమత్కారాలను సాధించారు.

* "చేతన" (కాన్సియస్‌నెస్) ను ప్రభావితం చేసే విధానాలలో ప్రముఖమైనది మంత్ర విద్య.

-- మంత్రములను శబ్దము యొక్క విజ్ఞాన సమ్మత తరంగముల ఉత్పత్తిని జాగ్రత్తగా గమనించి నిర్మించారు.

* శబ్దములు విషయము తెలుపుటయేకాక ఇంకా చాలా ఫలితాలను ఇస్తాయి.

-- మధుర ధ్వనులు నీరు, ఎరువువలె వృక్షములను ప్రోధిచేస్తాయి.
జంతువులు వానిని విని ఎక్కువ పాలు ఇస్తాయి.

శబ్ద శక్తిని ఉపయోగించుటకు రెండు ఆధారాలు ఉన్నాయి.

① సూక్ష్మ చేతనా విజ్ఞాన ఆధారంగా శబ్ద శక్తి ఉపయోగం.

② అంతరిక పవిత్రత, భావోల్లాసము వల్ల సాధకునిలో ఏర్పడిన దివ్య సామర్ధ్యము యొక్క సమన్వయము.

సాధారణముగా ధ్వని నలువైపులా విస్తరిస్తుంది.

* కాని గాయత్రీ మంత్ర ధ్వని సర్పిలాకారంలో, గుండ్రంగా సూక్ష్మ అంతరాళ పరమాణువుల ద్వారా సూర్యుని చేరి, అక్కడ నుంచి ప్రతి ధ్వనితమై తిరిగి సాధకుని శరీరములో ప్రకాశ అణువుల (వేడి, కాంతి, విద్యుత్తు) సేనను వర్షింపచేస్తాయి.

-- ఈ అణువులు సాధకుని శరీరమునేకాక మనస్సు, ఆత్మ యొక్క శక్తులను వికసింప చేస్తాయి.

❋ మనము చేసే ప్రతి ఉచ్చారణ వ్యక్తి, సమిష్టి, బ్రహ్మాండము మీద తన ప్రభావాన్ని చూపుతుంది.

ఒకే దిశ, ఒకే లక్ష్యము గల ఆలోచనా ధారలు నిరంతరం ప్రవహింపచేస్తే,
బ్రహ్మాండము అంతా వ్యాపించి వున్న "ఆలోచనా జగత్తులో క్రాంతి" ని తీసుకొని రావచ్చు.

'ఉచ్చారణ' కంఠము, తాలువులు, పెదవులు, పళ్ళ వల్ల జరుగుతుంది.
'స్వరము' అంతః కరణము నుంచి ఆవిర్భవిస్తుంది.

❋ వ్యక్తిత్వ, దృష్టికోణ, భావముల సముచ్చయము స్వరము.
అందువల్లనే మంత్రోచ్చారణ స్వరయుక్తముగా ఉండాలి అంటారు.

మంత్ర సిద్ధి నాలుగు తథ్యముల మీద ఆధారపడి వుంటుంది.

① ధ్వని విజ్ఞాన ఆధారంగా వినిర్మిత శబ్ద శృంఖలను ఎన్నుకొని దానిని స్పష్టంగా ఉచ్చరించుట.

② సాధకుని సంయమనమువల్ల ప్రోధి చేసుకొన్న శక్తి, మానసిక ఏకాగ్రతల సంయుక్త ప్రయోగము.

③ ఉపాసనలో ఉపయోగించబడిన పదార్ధ - ఉపకరణముల స్థూల, సూక్ష్మ శక్తులు.

④ భావనలు, శ్రద్ధా, విశ్వాసముల ఉచ్చస్థాయి లక్ష్యము.

ఇంద్రియ సంయమనము, మానసిక ఏకాగ్రత ఈ రెండు ధారలు కలసి మానవీయ విద్యుత్ శక్తిని నిర్మిస్తాయి.

-- ఈ రెండు పెద్ద రంధ్రములుగా ఉండిపోతే,
మంత్రమనే యంత్రమును నడిపే ఇంధనము ఎలా లభ్యమవుతుంది ?

❋ మంత్ర జపము వల్ల వికాసము ప్రోధి చెందుతుంది.

ఘర్షణ వల్ల వేడి, విద్యుత్తు పుడుతుంది. ఈ నియమం ప్రతి విజ్ఞాన విద్యార్థికి తెలుసు.
నిరంతర ఘర్షణ వల్ల తాడు కూడా కఠిన శిల మీద గుర్తులు ఏర్పరుస్తుంది.
జపములోని నిరంతర ఉచ్చారణ ఒక ఘర్షణ ఏర్పరుస్తుంది.

మనిషి గ్రహణ, ధారణ శక్తులు, సీమితము కాని సంస్కారము, శక్తి యొక్క అంతులేని సముద్రము.

శబ్దము యొక్క గతి చాలా తక్కువ. కాని రేడియో ప్రసారాలలో దానిని విశ్వవ్యాప్తి చేయుటకు దాని వేగాన్ని కాంతి యొక్క వేగానికి సమానంగా పెంచుతారు. విద్యుదయస్కాంత తరంగాల మీద శబ్ద తరంగాలను అధిరోపణ (సూపరింపోజ్) చేస్తారు.

జపము వల్ల సూపర్ సోనిక్ శబ్ద తరంగాలు ఏర్పడతాయి.
ఆత్మ నిష్ఠ, శ్రద్ధ, సంకల్పము యొక్క సమన్వయము వల్ల ఇది సాధ్యమవుతుంది.

జపము రెండు రకాలుగా తన శక్తిని చూపిస్తుంది.

① జపకర్త శరీరము, మనస్సు మీద

② అనంత ఆకాశంలో విశిష్ఠ వ్యక్తులు, విశేష పరిస్థితులు మరియు సంపూర్ణ వాతావరణములోని అంతర్ - బహిర్ భూమికలు ప్రభావితం అవుతాయి.

ఇందువల్ల శారీరిక, మానసిక ఆరోగ్యము, లేక వాతావరణంలో మార్పు వచ్చి, సద్ బుద్ధి పూర్ణ పరిస్థితులు ఏర్పడుతాయి.

**గాయత్రీ ఉపాసన ద్వారా కుండలినీ జాగరణ**

యోగ విజ్ఞానంలో తరచు కుండలిని చర్చ వస్తూ వుంటుంది.

✳ ప్రకృతిలోని చేతనత్వశక్తి ద్వారా జడ పదార్థముల నియంత్రణే "కుండలినీ విద్య".

✳ పరమాత్మ ద్వారా నిర్మించబడ్డ ఈ శరీరము బ్రహ్మాండములో దేనితోనైనా సంబంధము స్థాపించు కొనగలదు. సందేశములను స్వీకరించగలదు.

-- ఈ విధానములో ఉపయోగపడే శక్తిని "ప్రాణము" అంటారు.
ఇది జడము మరియు చేతనత్వము కలిగినది కూడ.

-- ఈ "అర్థ చేతన ప్రాణ శక్తి" ని నియంత్రణ చేయుటయే కుండలినీ విద్య.

గాయత్రి, సావిత్రిల సమన్వయాత్మక సాధన చాల ప్రముఖమైనది.

షట్చక్ర జాగరణలో గాయత్రి కుండలిని శక్తికి తన సహకారము అందిస్తుంది.

✳ గాయత్రీ మంత్రంలోని భూః అనేది పృథ్వీతత్వము, మూలాధారానికి సంబంధించిన బ్రాహ్మీశక్తి.

-- భువః అనేది అంతరిక్ష తత్వము - విశుద్ధ చక్రము - వైష్ణవీ శక్తి.

-- స్వః అనేది స్వర్గ తత్వము- సహస్రార చక్రము - శాంభవీ శక్తి.

జ్ఞానకేంద్రమైన సహస్రార చక్రమును గాయత్రి అని,
కామ కేంద్రమును కుండలిని యొక్క ఉద్గమ కేంద్రమని చెప్పారు.

✳ ఈ రెండు కేంద్రముల సమ్మిశ్రణ, సాధకుడిని జ్ఞాన క్రియలతో సుసంపన్నము చేసి అనేక రిద్ధి, సిద్ధులను ప్రదానము చేస్తుంది.

✳ మూలాధారము నుండి సహస్రారము వరకు జరిగే మహా యాత్రను కామ బీజము నుండి బ్రహ్మ బీజము వరకు జరిగే యాత్రగా వర్ణిస్తారు.

-- మేరు దండమునే రాజమార్గము లేక దేవయాన మార్గము అని కూడా అంటారు.

* చక్రముల జాగృతి వ్యక్తి యొక్క గుణ, కర్మ స్వభావములను ప్రభావితము చేస్తుంది.

① 4 దళముల "మూలాధారము" వీరత్వము, ఆనందమును ఇస్తుంది.

② 6 దళముల "స్వాధిష్ఠాన చక్రము" గర్వము, ఆలస్యము, ప్రమాదము, క్రూరత్వము, అవిశ్వాసము, అవజ్ఞలను తొలగిస్తుంది.

③ 10 దళముల "మణిపూరక చక్రము" వల్ల సాహసము, ఉత్సాహము పెరుగుతుంది. మనో వికారములు తగ్గి సంకల్ప శక్తి పెరుగుతుంది.

④ 12 దళముల "అనాహత చక్రము" లో కళాత్మక రసానుభూతిని పెంచే సుకోమల సంవేదనలు, వివేకము పెరుగుతుంది.

⑤ 16 దళములు గల "విశుద్ధ చక్రము" బహిరంగ స్వచ్ఛత, అంతరంగ పవిత్రతగా వికాసము చెందుతుంది.

⑥ 2 దళముల "ఆజ్ఞా చక్రము" సహస్రారము యొక్క ఉత్పాదన కేంద్రము.

⑦ సహస్ర దళముల "సహస్రారము" బ్రహ్మాండీయ చేతనత్వముతో సంబంధము ఏర్పరస్తుంది.

చక్రముల సంఖ్య కొన్ని చోట్ల ఎనిమిదిగా, కొన్ని చోట్ల తొమ్మిదిగా చెప్పబడినది. కాని సాధారణముగా 7 చక్రముల వర్గీకరణే ఎక్కువ ప్రచారములో ఉన్నది.

## *7 అనే సంఖ్యతో వచ్చే సప్త చక్రములకు సంబంధము వున్న కొన్ని అంశములు క్రిందన ఇవ్వబడినవి*

**శక్తి ధారలు**

| | | | |
|---|---|---|---|
| 1) గతి | 2) శబ్దము | 3) వేడి | 4) ప్రకాశము |
| 5) సంయోగము | 6) విద్యుత్ | 7) అయస్కాంతము | |

**నిత్య జీవితములో ఉపయోగపడే చేతనా శక్తులు**

| | | | |
|---|---|---|---|
| 1) పరాశక్తి | 2) జ్ఞాన శక్తి | 3) ఇచ్ఛా శక్తి | 4) క్రియా శక్తి |
| 5) కుండలిని శక్తి | 6) మాతృకా శక్తి | 7) గుహ్యశక్తి | |

**ద్వీపములు**

| | | | |
|---|---|---|---|
| 1) జంబూ ద్వీపము | 2) ప్లక్ష ద్వీపము | 3) శాల్మని ద్వీపము | 4) కుశ ద్వీపము |
| 5) క్రౌంచ ద్వీపము | 6) శాక ద్వీపము | 7) పుష్కర ద్వీపము | |

**సముద్రములు**

1) లవణ సాగరము 2) ఇక్షు సాగరము 3) సురా సాగరము 4) దుగ్ధ సాగరము
5) దధి సాగరము 6) ఘృత సాగరము 7) జల సాగరము

**సప్త నదులు**

1) జలధర 2) దైవత 3) శ్యామక 4) ఉద్రక
5) అంబకేయ 6) రమ్య 7) కేసరి

**పర్వతములు**

1) విద్రుమ 2) హిమ శైల 3) ద్యుతి మాన్ 4) పుష్ప వాన్
5) కుశేషయ 6) హరి శైల 7) మందరాచల

**హవియజ్ఞములు**

1) అగ్-న్యా-ధేయ 2) అగ్ని హోత్ర 3) దర్శ 4) పౌర్ణమాస
5) చాతుర్మాస్య 6) అగ్రహాయణ 7) నిరూఢ

**చరు యజ్ఞములు**

1) పురుష్టోక 2) పార్వణ 3) శ్రావణి 4) అగ్రహాయణి
5) చైత్ర 6) అశ్వ 7) యుజి

**అగ్ని**

1) బ్రహ్మాగ్ని 2) ఆత్మాగ్ని 3) యోగాగ్ని 4) కాలాగ్ని
5) సూర్యాగ్ని 6) వైశ్వానర 7) ఆతప

**ఋషులు**

1) వశిష్ఠ 2) కాశ్యప 3) అత్రి 4) జమదగ్ని
5) గౌతమ 6) విశ్వామిత్ర 7) భారద్వాజ

ఇంద్రియాలలో వుండే ప్రాణ శక్తులకు కూడ ఈ ఋషుల పేర్లే చెప్పబడ్డాయి. వీటిని సప్త ప్రాణాలుగా వర్ణిస్తారు. అవి,

రెండు చెవులు - గౌతమ, భారద్వాజులు

రెండు కండ్లు - విశ్వామిత్ర, జమదగ్నులు
రెండు నాశికా ఛిద్రములు - వశిష్ఠ, కాశ్యపులు
నోరు లేక వాక్కు - అత్రి

**అగ్ని యొక్క సప్తజిహ్వలు**

| | | | |
|---|---|---|---|
| 1) కాళి | 2) కరాళి | 3) మనోజవ | 4) లోహిత |
| 5) ధూమవర్ణ | 6) స్ఫుల్లింగిని | 7) విశ్వఋచి | |

**సప్త వ్యాహృతులు**

| | | | |
|---|---|---|---|
| 1) భూః | 2) భువః | 3) స్వః | 4) మహః |
| 5) జనః | 6) తపః | 7) సత్యమ్ | |

* పైన చెప్పిన సప్తకములు శరీరములో ఉన్న సప్త చక్రములతో సంబంధము స్థాపించుకొనుటయే "పిండాండ బ్రహ్మాండ సమన్వయము" లేక "కుండలిని జాగరణ".

శ్రీ ఇక్కడ పైన చెప్పిన ద్వీపములు, సముద్రములు, అలంకారికముగా దేని గురించి వివరిస్తున్నాయో అర్థము చేసికొనుటకు ప్రయత్నించాలి.

* అందుకు ప్రతి చక్రము యొక్క స్వరూప నిర్ధారణ వ్యాఖ్య వివేచన ఏడు ఆధారములుగా చేసుకోవాలి. అవి,

| | | | |
|---|---|---|---|
| 1) తత్వ బీజము | 2) వాహనము | 3) అధిదేవత | 4) దళములు |
| 5) యంత్రము | 6) శబ్దము | 7) వర్ణము. | |

* ఈ సప్తకములను అర్థము చేసికొని ఉపయోగించుట నేర్చుకొన్నపుడు సప్త ఋషులు, సప్త లోకములు, సప్త నదులు, సప్త యజ్ఞముల వరదానములు సాధకునికి లభిస్తాయి.

శ్రీ షట్చక్రములు బ్రహ్మాండములో వ్యాపించి ఉన్న శక్తుల "రేడియో కేంద్రములు".

"చక్రము" అనగా సాధారణముగా గతికి ఉపయోగపడేదనే అనుకుంటాము.

కాని చక్రము అనగా నియమిత పరిణామము గల గతి అని కూడ అర్థము ఉన్నది.

ఉదాహరణకు, మన నక్షత్రజని చక్రము, జలచక్రము, జీవన మరణ చక్రము, భాగ్య చక్రము మొదలగునవి.

రాత్రి, పగలు వలె శరీరములో రక్తాభిసరణ ప్రక్రియ జరుగుటకు శ్వాస ప్రశ్వాస ప్రక్రియ చక్రము నడుస్తూ వుంటుంది.

✳ ఇదే విధంగా ప్రపంచమంతా సంవ్యాప్తమై వున్న ప్రాణ శక్తి యొక్క కొన్ని అంశములు మన శరీరము గ్రహించుటకు, విడిచి పెట్టుటకు ఏర్పడిన శక్తి కేంద్రములనే యోగభాషలో "చక్రములు" అన్నారు.

నదులు, కాలవల ఒడ్డున నీటి ప్రవాహముల వల్ల తిరిగే యంత్రములు ఏర్పరుస్తారు. ఎత్తు నుంచి పడుచున్న నీటి ఒత్తిడి వల్ల ఈ యంత్రములు నిర్ధారించిన పనులు చేస్తాయి.

✳ విశ్వవ్యాపకమైన ప్రాణశక్తి ఒక అతి విశాలమైన నదీ ప్రవాహము అనుకొంటే,

-- వ్యక్తి శరీరములోని చక్రములు ఈ విశాల ప్రాణ శక్తి ప్రభావము వల్ల గతిమానమై, అంతరంగంలో వాటికి నిర్దేశింపబడిన క్రియా కలాపములు జరిగేటట్లు చేస్తాయి.

✳ పెద్ద పవరు స్టేషనులో ఉత్పత్తి అయిన విద్యుచ్ఛక్తిని చిన్న ట్రాన్స్ఫార్మర్లు ఏ విధంగా గ్రహణం చేసుకొని తమ క్షేత్రపు అవసరాలను తీరుస్తాయో,

-- మన సూక్ష్మ శరీరాలలో వున్న చక్రములు తమ సామర్థ్యానుసారము విరాట్ ప్రాణము నుండి శక్తిని పొంది స్థూల, సూక్ష్మ, కారణ శరీరములను, అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ కోశముల గతి విధులను నడుపుతూ వుంటాయి.

సామాన్యముగా "గతి" మూడు రకములుగా వుంటుంది.

① చక్రా కారము లేక వృత్తాకారము

② కుండల్యాకారము లేక స్క్రూటైపు.

③ తరంగముల వలె

✳ సాధారణ నిత్యజీవితములో బాహ్య జగత్తులో పంచేద్రియముల ద్వారా మనము గ్రహించే తన్మాత్రలన్నీ కూడ తరంగముల వలెనే జరుగుతుంది.

☝ మిగతా రెండు రకముల గతులు మనము ఉపయోగించము.

✳ మూలాధారము నుండి మేరుదండ మార్గములో జరిగే శక్తి ప్రవాహము కుండలిని ఆకారములో ముందుకు వెళుతుంది. అందుకే ఈ ధారను "కుండలిని" అన్నారు.

సాధారణ తుపాకీలలో నాళిక గుండ్రముగా ఉండి నున్నని గొట్టము వుంటుంది. కాని ఖరీదైన మంచి తుపాకీలలో గొట్టము లోపలి భాగములో కుండలి ఆకార గీట్లు వుంటాయి. దీని వల్ల తుపాకి గుండు చాల ఎక్కువ వేగాన్ని పొంది అతి భయంకర పరిమాణాలను కలుగజేస్తుంది.

☝ మస్తిష్కము నుంచి ఉద్భవించే విద్యుత్ప్రవాహములు గోళాకారముగా ఉంటాయి. అందువల్లనే వీటిని సోమ రస బిందువులుగా, అమృత బిందువులుగా వర్ణిస్తారు.

* రేడియోలో ఉన్న సూచికను వేరు వేరు స్థలములకు మార్చినపుడు అంతరిక్షములోని వేరు వేరు ప్రవాహాలను గ్రహిస్తుంది.

-- మేరు దండములో ఉన్న చక్రములు ఇదే విధముగా వేరు వేరు దేవతా శక్తులు లేక చేతనత్వ స్థాయిలతో సంబంధము కలగజేస్తాయి.

**ఆత్మ సూర్యుని యొక్క ఏడు గుర్రములు**

| | | | |
|---|---|---|---|
| 1) ప్రాణము | 2) చక్షు | 3) జిహ్వ | 4) త్వచ |
| 5) కర్ణములు | 6) మనస్సు | 7) బుద్ధి | |

**ఏడు విధములైన దివ్య జీవ చేతనత్వములు**

| | | | |
|---|---|---|---|
| 1) దేవ | 2) ఋషి | 3) గంధర్వ | 4) పన్నగ |
| 5) అప్సర | 6) యక్ష | 7) రాక్షస | |

**వైదిక దేవతలుగా పేర్కొనబడిన పై దివ్య చేతనత్వములు**

| | | | |
|---|---|---|---|
| 1) ప్రజాపతి | 2) ఆర్యమ | 3) పూష | 4) త్వష్ఠ |
| 5) వరుణ | 6) ఇంద్ర | 7) మిత్ర | |

**ఛందస్సులు**

| | | | |
|---|---|---|---|
| 1) గాయత్రీ | 2) ఉష్ణిక్ | 3) అనుష్టుప్ | 4) బృహతి |
| 5) పంక్తి | 6) త్రిష్టుప్ | 7) జగతి. | |

సంగీతములోని 7 స్వరములు,
సూర్యుని లోని 7 రంగులు అందరకు తెలిసినవే.

**ఆయుర్వేదములో వర్ణించబడిన స్థూల శరీరములోని సప్త ధాతువులు**

| | | | |
|---|---|---|---|
| 1) రస | 2) రక్త | 3) మాంస | 4) మజ్జ |
| 5) అస్థి | 6) మేరు | 7) శుక్ర. | |

**సూక్ష్మ శరీరము యొక్క సప్తకములు**

1) పంచ తత్వములు 2) పంచ ప్రాణములు 3) పంచ జ్ఞానేంద్రియములు
4) పంచ కర్మేంద్రియములు 5) పంచ తన్మాత్రలు
6) అంతఃకరణ చతుష్టయము 7) సంస్కారములు, సంకల్పములు.

✳ వివిధ చక్రములు సూక్ష్మ శరీరములోనే అదృశ్యముగా వున్నా,
వాటి యొక్క ప్రతీక ప్రతినిధులను స్థూల శరీరములో గమనించవచ్చు. ఉదాహరణకు,

-- ఆజ్ఞా చక్రము యొక్క రెండు దళములు పిట్యుటరీ, పీనియల్ గ్రంథులుగా తెలియవలెను.

-- అనాహత చక్ర ప్రతినిధిగా హృదయము,

-- మణిపూరకమునకు నాభిని గమనించవచ్చు.

-- స్వాధిష్టానమునకు దగ్గరగా ప్రోస్టేట్ గ్రంథి, స్త్రీల గర్భాశయము ఉంటుంది.

-- మూలాధారమునకు ప్రతినిధిగా శాక్రల్ ప్లెక్సస్ నాడీ గుచ్ఛమును చూడవచ్చును.

✳ జీవించుటకు అవసరమయ్యే అన్ని ప్రక్రియలకు అతి ముఖ్యమైన క్రియ పీల్చటము (సక్కింగ్).
శిశువులోని ఈ ప్రవృత్తి తల్లి పాలను త్రాగుటకు కావలసిన ఉత్తేజన ఇస్తుంది.
యవ్వనములో ఇది కామముగా మారుతుంది.

✳ మూలాధారం నుండి మస్తిష్కము లోనికి వెళ్ళే మేరు దండము సుషుమ్నగా వర్ణించబడి,
దానిలోని 7 సర్వైకల్ ఎముకలు,
వీపులోని 12 థోరేక్స్ ఎముకలు,
కటి ప్రదేశములోని 5 లంబర్ అస్థికలు,
దాని క్రింద ఉన్న 5 శాక్రల్ ఎముకలు,
చిట్టచివరి 4 కాలెక్స్ ఎముకలు, (7+12+5+5+4 = 33)
మొత్తము కలిపి 33 రకముల దేవతలు మేరుదండము లేక సుషుమ్నలో ఉన్నాయని తెలిపినారు.

✳ గాయత్రి మంత్ర జపముతో పాటు లోమ, విలోమ సూర్యభేదన ప్రాణాయామము, కుండలినీ జాగరణకు చాల ఉపయోగపడుతుంది.

-- దీని ద్వారా సుషుమ్నకు రెండు వైపులా ఉన్న ఇడ, పింగళ ప్రాణ ప్రవాహాలలో సక్రియత ఉత్పన్నము చేయబడుతుంది.

✳ ప్రాణాయామ విధానము ద్వారా ఒక విశిష్టమైన లయ, తాళము ఉత్పన్నము చేయవలసి ఉంటుంది. దీని వలన కుండలినీ జాగరణ సంభవమవుతుంది.

నవ్యయుగావతరణకు సప్తమ పుష్పము

# గాయత్రి మంత్ర మహాత్మ్యము

✽✧✽

- బ్రహ్మ నాల్గు ముఖములు, విష్ణువు నాల్గు భుజములు 4 రకముల వేదములకు ప్రతీక
- సాధన ద్వారా "తమ" తత్త్వ సంబంధ భౌతిక చమత్కారములే గాక, రజ, సత్త్వ క్షేత్రముల ప్రయోజనాలను, ఆనందములను పొందవచ్చును
- ప్రపంచములోని దుఃఖాలకు గల మూడు కారణాలు, అజ్ఞానము - అశక్తి - అభావము (లేమి)
- విశ్వవ్యాపి గాయత్రి శక్తితో సంబంధం స్థాపించుకొని, భౌతిక, మానసిక, ఆత్మిక క్షేత్రాలలో ఉన్న అన్ని సంపదలను పొందగలము
- గాయత్రీ మంత్ర జపము వలన శరీరంలోని 24 గ్రంథుల జాగరణ జరిగి, తద్వారా అనేక సిద్ధులు సాధకునిలో ప్రకటీకృతం అవుతాయి
- గాయత్రీ మంత్రము భూలోకపు కామధేనువు
- దేవలోకపు కల్పవృక్షము వలె పృథ్వి మీద గాయత్రి మంత్రము ఉపయోగపడుతుంది
- గాయత్రీ మంత్రంలోని 9 శబ్దాలతో వికసించే 9 గుణాలు సాధకునిలో నవరత్నాలుగా ప్రకాశించి, కల్పవృక్షమువలె ఫలితాలను ఇస్తాయి
- గాయత్రి మంత్రము యొక్క మంత్రాధిష్ఠాన దేవత - "సవిత".
- భౌతిక ప్రయోజనముల కొరకు ఉపయోగించినపుడు "సావిత్రి" అని, ఆధ్యాత్మిక ప్రయోజనముల కొరకు ఉపయోగించినపుడు "గాయత్రి" అని అంటారు
- సూర్యుని యొక్క శాంతస్థితి ప్రాతః, సాయం, సంధ్యాసమయాలలో ఉంటుంది
- గాయత్రి స్త్రీ కాదు, పురుషుడు కాదు. అది విశుద్ధ దివ్య చేతన
- పంచముఖి గాయత్రి యొక్క ముఖ్య ఉద్దేశ్యము - 5 కోశముల జాగరణ

✽✧✽

## వేదమాత గాయత్రి యొక్క ఉత్పత్తి

వేదము అనగా జ్ఞానము.

❋ దీనికి నాలుగు రకాలు ఉన్నాయి.
ఋక్, యజు, సామ, అధర్వములు.

-- ఏ ప్రాణి యొక్క స్థూల సూక్ష్మ లేక బాహ్య, అంతర్ క్రియా కలాపముల గంభీర వైజ్ఞానిక విశ్లేషణ చేసినా, దాని సమస్త చేతనత్వము ఈ నాలుగు క్షేత్రములలోనే ప్రవహిస్తున్నట్లు తెలుస్తుంది.

| | | | |
|---|---|---|---|
| ① | ఋక్ - | మంగళకరమైన | (ధర్మము) |
| ② | యజు - | పౌరుషము | (మోక్షము) |
| ③ | సామ - | క్రీడ | (కామము) |
| ④ | అధర్వము | వైభవము | (అర్థము) |

❋ బ్రహ్మ నాల్గు ముఖములు, విష్ణువు నాల్గు భుజములు వీటినే తెలుపుతాయి.

❋ బాలకుడు క్రీడావస్థలో,
యువకుడు అర్థావస్థలో (వనరుల సమీకరణలో),
వానప్రస్థుడు పౌరుషావస్థలో,
సన్యాసి కల్యాణస్థితిలో ఉంటారు.

ఈ విధముగా సూక్ష్మ గాయత్రి, నాలుగు వేదములుగా దర్శనం ఇస్తుంది.

❋ బ్రహ్మ నాలుగు వేదములను రచించుటకు పూర్వము స్థూల గాయత్రిని 24 అక్షరముల కూర్పుతో మంత్రముగా రూపొందించాడు. ప్రతి అక్షరములోనూ ఒక సూక్ష్మ తత్త్వమును ఆరోపించాడు.

## గాయత్రి యొక్క సూక్ష్మ శక్తులు

❋ అనాది పరమాత్మ తత్త్వము బ్రహ్మను ఉత్పన్నము చేసింది.
'అతని'లో సృష్టి చేయాలి అనే సంకల్పము ఏర్పడినది. (ఏకోఽహమ్ బహుస్యామ).

దీనితో రెండు రకముల సృష్టి ఏర్పడినది.

① చేతనత్వ సృష్టి.

-- ఇది ఒక స్వతంత్ర సృష్టి. దీనిలో ఇచ్ఛా, అనుభూతి, అహంభావన గల అన్ని జీవములు వస్తాయి. దీనినే విశ్వము యొక్క ప్రాణమయ కోశము' అంటారు.

-- నిఖిల జగత్తులో సంవ్యాప్తమైన ఈ ప్రాణశక్తి "భావ, సంకల్ప, ఆలోచనలు" గా - మూడు రకాలుగా వర్గీకరింపబడినది.

-- వీటి ద్వారా కారణ, సూక్ష్మ, లింగ శరీరములు ఏర్పడుతాయి.

② జడ సృష్టి.

-- దీనిని నిర్మించుటకు 'బ్రహ్మ' పంచ భూతములను నిర్మించాడు.
పృథ్వి, జల, వాయు, తేజ, ఆకాశముల ద్వారా విశ్వము యొక్క "పరమాణుమయ పదార్థములు" ఏర్పడ్డాయి.

-- ప్రాణుల స్థూల శరీరములన్నీ ఈ పంచ భౌతిక పరమాణువుల సంయోగ క్రీడయే.

❋ చేతన - జడ సృష్టిలో పనిచేసే ఈ రెండు శక్తులను
"సంకల్ప శక్తి" మరియు "పరమాణు శక్తి" అంటారు.

-- చేతనత్వ ప్రకటీకరణకు సంకల్పము,
దానికి కావలసిన సాధన-సంపత్తి కొరకు జడ (పరమాణు) శక్తి ఉపయోగించబడుతుంది.

❋ ఈ విధంగా ఒకే అవ్యయ, నిర్వికార, అజర, అమర పరమాత్మ (అద్వైతము) నుంచి ఆదిశక్తి గాయత్రి ఆవిర్భవించింది. ఇది,

(1) సత్త్వ - (హ్రీం) - సరస్వతి - చేతనత్వ శక్తిగా

(2) తమ - (క్లీం) - కాళి - జడ శక్తిగా (రెండు శక్తులు - ద్వైతము) మారింది.

ఈ రెండింటి కలయికతో,

(3) రజ - (శ్రీం) - లక్ష్మి - రసానుభూతి శక్తి ఏర్పడినది.

ఈ మూడింటినీ, గంగ-యమున కలయిక వల్ల ఏర్పడిన సరస్వతి - త్రివేణీ సంగమము లేక త్రిపథా ప్రకృతిగా అర్థము చేసుకొనవచ్చును.

❋ గుణ, కర్మ స్వభావముల (సూక్ష్మ ప్రకృతి) శక్తి ప్రభావము "ప్రాణ సంచారముగా" పనిచేస్తుంది.

-- తద్వారా స్థూల పంచతత్త్వముల (భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశము) కలయికతో స్థూల ప్రకృతి నిర్మించబడుతుంది.

నేటి వైజ్ఞానికులు పంచతత్త్వముల వరకు పరిమితమైన స్థూల ప్రకృతితో సంబంధ మేర్పడుటకు, అత్యంత విలువైన యంత్రములను అత్యంత కష్ట సాధ్యమైన, సమయసాధ్యమైన, ధనసాధ్యమైన, శ్రమ సాధ్యమైన విధానములు ఉపయోగించుకొంటున్నారు.

శ్రీ కాని ఋషులు కేవలము తమ శరీరములోని శక్తి కేంద్రములను ఉపయోగించి, సూక్ష్మ ప్రకృతితో సంబంధమేర్పర్చుకొని, అసంభవం అనిపించే ఆశ్చర్యజనకమైన పనులను సాధించారు. అవే,

* అణిమ, మహిమ, లఘిమ, గరిమ,
ప్రాప్తి, ప్రాకామ్యమ్, ఈశత్వం, వశత్వం అనెడి "అష్ట సిద్ధులు".

-- పద్మ, మహాపద్మ, శంఖ, మకర, కచ్ఛప,
ముకుంద, కుంద, నీల, ఖర్వము అనెడి "నవ నిధులు".

* సాధన ద్వారా "తమ" తత్త్వ సంబంధ భౌతిక చమత్కారములే గాక,
రజ, సత్త్వ క్షేత్రముల ప్రయోజనాలను, ఆనందములను పొందవచ్చును.

① పాశ్చాత్య భౌతిక వైజ్ఞానికులు, "క్లీం" లేక కాళీ శక్తి అన్వేషణ ఆరాధనలో నిమగ్నులై ఉన్నారు. (శ్రీరామకృష్ణ-వివేకానందుని విదేశాలకు సందేశం).

② బుద్ధివాదులు, సమాజ సేవకులు, సంస్కర్తలు, శ్రామికులు, మొదలగువారు "శ్రీం" లేక లక్ష్మీ శక్తి ఉపాసనలో ఉన్నారు.

③ యోగులు, భక్తులు, తత్త్వదర్శులు, పరమార్థ వ్యక్తులు "హ్రీం" లేక సరస్వతీ శక్తి సాధనలో ఉన్నారు.

ఈ విధంగా ఈ మూడు వర్గాలు ఆదిశక్తి గాయత్రి యొక్క ఒక్కొక్క పదమును ఉపాసిస్తున్నాయి. గాయత్రి త్రిపాదములు లేక మూడు చరణములు కలది.

ప్రపంచంలోని దుఃఖాలకు మూడు కారణాలు ఉన్నాయి.

① అజ్ఞానము - దీనిని "హ్రీం" శక్తి ద్వారా

② అశక్తి - దీనిని "క్లీం" శక్తి ద్వారా

③ అభావము (లేమి) - దీనిని "శ్రీం" శక్తి ద్వారా నివారించవచ్చును.

* గాయత్రీ సాధన ఈ మూడింటి సమన్వయ సాధన.

మాతా అరవిందులు -సింథసిస్ ఆఫ్ యోగా - శక్తి అవతరణ ద్వారా
నేడు గురుదేవుల యజ్ఞవిధానం ద్వారా ప్రజ్ఞావతరణతో దీనినే సాధించే ప్రయత్నంలో ఉన్నారు.

## గాయత్రి సాధన వల్ల శరీరములోని శక్తి కోశాల జాగరణ

- ఏ విధంగా అయితే ఇంటిలో ఉన్న టీ.వి. ద్వారా, దేశ విదేశాల నుంచి ప్రసారమయ్యే తరంగాలను పట్టుకొని సంఘటనలను చూడగల్గుతున్నామో, వినగల్గుతున్నామో,


-- అదే విధంగా ఆత్మ శక్తి యొక్క విశ్వవ్యాపి గాయత్రి శక్తితో సంబంధం స్థాపించుకొని,
సూక్ష్మ ప్రకృతిని ఇచ్ఛానుసారంగా ఉపయోగించుకుంటూ,
భౌతిక, మానసిక, ఆత్మిక క్షేత్రాలలో ఉన్న అన్ని సంపదలను పొందగలము.

జిహ్వ ద్వారా ఉచ్ఛారణ కంఠము, అంగుటి, కొండ నాలుక, పెదవులు, దంతములు, జిహ్వ మూలము మొదలగు నోటిలోని విభిన్న అంగములను ప్రభావితం చేస్తుంది.

ఈ అంగముల నుండి నాడులు శరీరము అంతా వ్యాపిస్తాయి.
కొన్ని నాడులు కలిసి గ్రంథి ఏర్పడుతుంది.

సుషుమ్న నాడికి సంబంధించిన షట్ చక్రములు చాలా ప్రసిద్ధమైనవి.

- యోగులు శబ్దోచ్ఛారణ వల్ల వివిధ గ్రంథుల మీద ఎటువంటి ప్రభావము కలుగుతుందో తెలుసుకొని, ఒక విశిష్ట క్రమ పద్ధతిలో నిరంతర జపము వల్ల ఈ గ్రంథిని జాగృతము చేసుకొని తత్సంబంధిత శక్తి భాండాగారము పొందుతారు.



గాయత్రి మంత్రము జాగృతము చేసే గ్రంథులు, వాటిలో నిబిడీకృతమైన శక్తులు, శరీరములోని కేంద్రములు ఈ దిగువన ఈయబడ్డాయి.

ఓం - శిరస్సు పైన సుమారు 6 అంగుళములు.

భూః - కుడి కన్ను పైన 4 అంగుళములు.

భువః - మూడవ నేత్రము పైన 3 అంగుళములు.

స్వః - ఎడమ కన్ను పైన 4 అంగుళములు.

| | అక్షరము | గ్రంథి పేరు | నిబిడీకృత శక్తి | శరీరంలోని కేంద్రము |
|---|---|---|---|---|
| 1. | తత్ | తాపిని | సఫలత | ఆజ్ఞాచక్రము |
| 2. | స | సఫలత | పరాక్రమము | ఎడమ కన్ను |
| 3. | వి | విశ్వ | పాలన | కుడికన్ను |
| 4. | తుః | తుష్టి | మంగళకరము | ఎడమ చెవి |
| 5. | వ | వరద | యోగము | కుడి చెవి |
| 6. | రే | రేవతి | ప్రేమ | నాసికా మూలము |
| 7. | ణి | సూక్ష్మ | ఘనము | పై పెదవి |
| 8. | యం | జ్ఞాన | తేజము | క్రింద పెదవి |
| 9. | భర్ | భర్గ | రక్షణ | కంఠము |
| 10. | గో | గోమతి | బుద్ధి | కంఠకూపము |
| 11. | దే | దేవిక | దమనము | కుడి ఛాతీ అగ్రభాగం |
| 12. | వ | వరాహి | నిష్ఠ | ఎడమ ఛాతీ అగ్రభాగం |
| 13. | స్య | సింహని | ధారణ | ఉదరం పైన చివరి ప్రక్కటెముకలు (రిబ్స్) కలిపే స్థానము |
| 14. | ధీ | ధ్యాన | ప్రాణ | కాలేయము |
| 15. | మ | మర్యాద | సంయమము | ప్లీహము |
| 16. | హి | స్ఫుట | తపము | నాభి |
| 17. | ధి | మేధ | దూరదర్శిత | వెన్నుపూస చివరి భాగము |

| | | | | |
|---|---|---|---|---|
| 18. | యో | యోగ మాయ | జాగృతి | ఎడమ భుజము |
| 19. | యో | యోగిని | ఉత్పాదన | కుడి భుజము |
| 20. | నః | ధారిణి | సరసత | కుడి మోచేయి |
| 21. | ప్ర | ప్రభవ | ఆదర్శము | ఎడమ మోచేయి |
| 22. | చో | ఉష్మ | సాహసము | ఎడమ మణికట్టు |
| 23. | ద | దృశ్య | వివేకము | కుడి మణికట్టు |
| 24. | యాత్ | నిరంజన | సేవ | కుడి, ఎడమ అరచేతులు |

❊ గాయత్రీ మంత్ర జపము, సాధకునిలో ఈ 24 శక్తులను పైన చెప్పబడిన 24 గ్రంథుల జాగరణ వలన అనేక సిద్ధులను సాధకునిలో ప్రకటీకృతం చేస్తుంది.

మంత్ర జపము చేయుచున్నప్పుడు శరీరములో పైన చెప్పిన భాగములలో అక్షరముల ఉచ్చారణతో పాటు దృష్టిని పెట్టగలిగితే తత్ ఫలితం సునిశ్చతముగా క్రమపద్ధతిలో శక్తి జాగరణ జరుగుతుంది.

**గాయత్రియే కామధేనువు**

పురాణములలో దేవతల వద్ద కామధేనువు కలదని వర్ణించబడినది. ఇది ఇచ్చే పాలను త్రాగి దేవతలు నిరంతరమూ సంతుష్టులై ప్రసన్నులుగా సుసంపన్నులై ఉంటారు.

❊ అన్ని దుఃఖములకు మూల కారణములు, 1. అజ్ఞానము 2. అశక్తి 3. అభావము.

-- ఈ మూడింటిని ఎవరు ఎంత వరకు నిర్మూలించుకొనగలరో,
ఆ స్థాయిలో వ్యక్తి సమర్థుడై సుఖమును పొందగలడు.


❊ గాయత్రి ఉపాసనవల్ల సాధకుడు ఈ తల్లి యొక్క అమృతోపము దుగ్ధపానము చేసి, సమస్త అజ్ఞానమును, అశక్తులను, అభావములను పోగొట్టుకొని మనోవాంఛిత ఫలితాలను పొందగలుగుతాడు.

**గాయత్రియే కల్పవృక్షము**

❊ దేవలోకములో ఉన్న కల్ప వృక్షము వలె పృథ్వి మీద గాయత్రి మంత్రము ఉపయోగపడుతుంది.

కల్పవృక్షము అనగా దాని క్రింద కూర్చొని కోరిన ప్రతి కోరిక తక్షణమే ఫలిస్తుంది.

గాయత్రి మంత్రము అటువంటి కల్పవృక్షమే.




* స్థూల దృష్టికి దీనిలో 24 అక్షరాలు ఉన్నప్పటికీ, దీనిని 9 శబ్దముల క్రమముగా తెలుసుకొన వచ్చును.
* గాయత్రి కల్పవృక్షము యొక్క ఈ 9 ఆకులు నవరత్నముల వలె అత్యంత విలువైనవి. ఈ నవరత్నములు ఎవరి వద్ద ఉంటాయో వారు అన్ని రంగములలోనూ ఉన్నతిని పొందుతారు.

శ్రీ గాయత్రీ కల్పవృక్షమును పైన చూపిన విధముగా ఊహించుకొని ధ్యానం చేసుకొనవచ్చును.

ఓం - ఇది కల్పవృక్షము యొక్క భూమి నుండి పైకి వచ్చే మూల కాండము.
ఇది ఆస్తికతను, ఈశ్వర పరాయణతను తెలుపుతుంది.

ఈ కాండము పైకి వెళ్ళి 3 శాఖలుగా విభజింపబడుతుంది.

| | | |
|---|---|---|
| భూః | - | అనగా ఆత్మజ్ఞానము, |
| భువః | - | అనగా కర్మయోగము, |
| స్వః | - | అనగా స్థిరత్వము లేక సమాధి. |

ఈ మూడు శాఖలలో ప్రతిదాని నుండి మూడు మూడు ఉపశాఖలు ఉద్భవిస్తాయి.

* ఈ 9 గుణములే సాధకునిలో నవరత్నములుగా ప్రకాశించి కల్పవృక్షమువలె ఫలితాలను ఇస్తాయి.

భూః- ఆత్మ జ్ఞానము అనే శాఖ నుండి ఉత్పత్తి అయ్యే మూడు శాఖలు,

① తత్ - జీవన విజ్ఞానము

② సవితుః - శక్తి సంచయము

③ వరేణ్యం - శ్రేష్ఠత్వ సంపాదన

భువః అనే కర్మయోగ కాండము నుండి ఆవిర్భవించే మూడు ఉపశాఖలు,

① భర్గో - నిర్మలత్వము

② దేవస్య - దివ్యదృష్టి

③ ధీమహి - సద్గుణములు.

స్వః అనే స్థిరత్వము లేక సమాధి అనే శాఖ నుండి ఉత్పన్నమయ్యే మూడు శాఖలు,

① ధియో - వివేకము

② యోనః - సంయమము

③ ప్రచోదయాత్ - సేవ.

* పైన చెప్పబడిన 9 లక్షణాలను తన మనోభూమిలో నాటుకొన్న సాధకునిలో గాయత్రి కల్పవృక్షము వికసిస్తుంది.

-- ఇది సాధకునిలో ధర్మ, అర్థ, కామ, మోక్షాలనే నాల్గు సంపదలతో పరిపూర్ణులుగా, పృథ్వి మీద కుబేరులుగా తీర్చి దిద్దుతుంది.

**గాయత్రి, సవితల సంబంధం**

శాస్త్రములలో గాయత్రి మంత్రము యొక్క మంత్రాధిష్ఠాన దేవతగా సవితను వర్ణించారు.

* "ఏ సవితా దేవత మా బుద్ధిని ధర్మాచరణకు ప్రేరేపిస్తాడో, అతని శ్రేష్ఠమైన భర్గమును (తేజస్సును) మేము ఉపాసన చేస్తాము" అనేదే గాయత్రి మంత్రార్థము.

* త్రికాల సంధ్యావందనములలో ప్రాతఃకాలము గాయత్రి యొక్క హంసారూఢ బ్రాహ్మీశక్తిని,
మధ్యాహ్నకాలము గరుడారూఢ వైష్ణవీశక్తిని,
సాయం సమయములో వృషభారూఢ శాంభవీశక్తిని ఉపాస్య దేవతలుగా నిర్దేశించారు.

* సవితా దేవత ప్రాతఃకాలము ఋగ్వేద,
మధ్యాహ్నము యజుర్వేద,
సాయంకాలము సామవేద రూపముగా ఉంటాడు.

❋ ఋుక్, యజు, సామ వేదములు,
ధ్యాన, కర్మ, భక్తి యోగములతో సంబంధము కలిగి ఉంటాయి.

❋ ఉపనిషత్తులలో సూర్యశక్తిని సకల పాప నివారణ కొరకు ఉపయోగించుకొన్నారు.

-- "జగత్ప్రేరకుడైన సూర్యుడు క్రోధాది వృత్తుల వల్ల పాపముల నుండి నన్ను రక్షించుగాక! మనస్సు, వాక్కు, చేతులు, కాళ్ళు, ఉదరము, ఉపస్థేంద్రియముల ద్వారా రాత్రి నేను చేసిన పాపములు లుప్తమగుగాక!
సూర్యజ్యోతి రూపమైన పరమాత్మలో - ఆ అమృత యోనిలో స్వాహా అని ఉచ్ఛారణ చేస్తూ ఆహుతిగా నన్ను నేను సమర్పించుకొనుచున్నాను".

❋ ఐతరేయోపనిషత్తులో ఋుషి ఈ విధముగా తెల్పుచున్నాడు.

-- "నేను ప్రాణమును చూసాను, సాక్షాత్కరించుకొన్నాను.
ఈ ప్రాణము అన్ని ఇంద్రియముల రక్షకుడు.
ఇది ఎప్పుడూ నాశనముకాదు.
ఇది నాడుల ద్వారా శరీరమంతా పరుగిడుతుంది.
నోరు, నాసిక ద్వారా ఇది లోపలికి బయటకు వస్తుంది.
శరీరములో వాయురూపముగా వున్న ప్రాణశక్తి బ్రహ్మాండములో సూర్యునివలె ఉన్నది.

శ్రీ నిజానికి గాయత్రి మంత్రాధిష్టాన దేవత అయిన సవిత ఈ ఉద్దీపమాన సూర్యుని కంటె కూడ చాలా పై స్థాయిలో అసంఖ్యాక భౌతిక సూర్యుల యొక్క నియామకుడు, విధాత, ప్రజాపతి.

-- ఈ సవితాశక్తినే "సావిత్రి" అన్నారు,

శ్రీ పై వివరణ వల్ల గాయత్రి కంటె సావిత్రి భిన్నమైనదిగా భావించకూడదు.
ఇది ఒకే శక్తి యొక్క రెండు నామములు.

-- భౌతిక ప్రయోజనముల కొరకు ఉపయోగించినపుడు "సావిత్రి" అని,
దానినే ఆధ్యాత్మిక ప్రయోజనముల కొరకు ఉపయోగించినపుడు "గాయత్రి" అని అంటారు.

ఒకే అగ్నిని, మృత శరీరమును దహనం చేయుటకు ఉపయోగించినపుడు లోహిత అని,
భోజనం తయారు చేయుటకు ఉపయోగించినపుడు రోహిత అని అంటారు.

❋ అదేవిధంగా ఒకే మహాశక్తిని అపరాస్థాయిలో సావిత్రిగా,
పరాస్థాయిలో గాయత్రిగా గుర్తిస్తాము.

సవితాతత్వముతో సంబంధం కలిగి ఉండుట వలన దీనిని సావిత్రి అన్నారు.

❋ సూర్యుడు గాయత్రి మంత్రం యొక్క స్థూల ప్రతీక.

-- గాయత్రి మహామంత్రం యొక్క శక్తి వెలుతురు, వేడి మాత్రం ఇచ్చే అగ్నిపిండమైన సూర్యుని మీద మాత్రమే ఆధారపడలేదు.

-- గాయత్రీ మంత్రం యొక్క ఉపాస్య దేవత,
మనకు కనిపించే సూర్యుని యొక్క ఆత్మ లేక మహా ప్రాణమైన "సవిత".

-- మానవుని శరీరానికి ఆత్మకి వున్న తేడాయే సూర్యునికి, సవితకి వున్నది.

ఉపనిషత్తులలో దీనిని అనేక విధములుగా వివరించారు.

విశ్వరూపుడు, వ్యాపకుడు, అందరికీ ఆధారం, ప్రకాశవంతుడు, సప్త కిరణములు గల ఈ సూర్యుడు సమస్త జీవుల యొక్క ప్రాణస్వరూపుడై ఉదయిస్తున్నాడు.

❋ సూర్యుని నుండే అన్ని ప్రాణులు ఉత్పన్నం చెంది,
దాని ద్వారానే పోషింపబడి, దానిలోనే లయం చెందుతాయి.

-- ఆ "సూర్యుడనే నేను" ఉదయించినపుడు సంపూర్ణ విశ్వంలో ప్రాణాగ్ని యొక్క సంచారం జరుగుతుంది.

-- "సహస్ర కిరణములుగల ఈ ప్రాణం 100 రకములుగా ప్రజలను ఉత్పన్నం చేసే సూర్యుడే".

విశ్వరచనలో రెండు ప్రధాన తత్వములు ఉన్నాయి.

① ప్రాణం. దీనిని ఆధ్యాత్మిక భాషలో దేవత అని కూడ అంటారు.

② పంచతత్వములు లేక పంచ భూతములు.

పంచ భూతములు లేక పదార్థములు ప్రాణశక్తి లేకుండా స్పందించలేవు.

❋ భౌతిక జగత్తులో ఎక్కడ ఈ జీవన తత్వమైన ప్రాణము వున్నదో, దానినే గాయత్రి అన్నారు.

❋ ఈ గాయత్రి "శరీరం, ప్రాణం, మనస్సు" అనే త్రిపుటిగా ఒక సమగ్ర రూపము దాలుస్తుంది.

❋ వనస్పతులు, వృక్షములు తాము వికసించటానికి నూటికి 95 శాతం సూర్యుని నుండి ఫోటో సింథసిస్ ద్వారా శక్తిని పొందుతాయి.
పృథ్వి నుండి వాటి వికాసమునకు అవసరమయ్యే వనరులు 5 శాతం మాత్రమే స్వీకరిస్తాయి.

-- మన శరీర వికాసానికి కూడ సూర్యుని యొక్క ఈ దృశ్య ప్రకాశశక్తియే కారణం. మనం స్వీకరించే అన్నం, ఫలములు, పుష్పములు, ఆకులు అన్నీ ఈ ప్రకాశ కణములను 95 శాతం స్వీకరించినవే.

-- సూర్యుని ద్వారా ప్రసారము గావింపబడిన ఈ కాంతి,
మానవ శరీరంలో ప్రాణ విద్యుత్తుగా పరివర్తన చెందుతుంది.

సూర్యునికి మానవ జీవితముతో ఉన్న సంబంధము తెలుసుకొనుటకు, వైజ్ఞానికుల భౌతిక ప్రయోగ ఫలితాలు మాత్రమే తెలుసుకొని మనము సంతుష్టులము కాకూడదు.

❋ దానిని మన భారతీయ ఆధ్యాత్మికతతో కలుపుకొని విశ్లేషణ చేసుకొనవలెను.

వైజ్ఞానికుల ప్రకారము సూర్యుడు వాతావరణం, వృక్ష సంపద, దృశ్య జగత్తులో మార్పులకు ముఖ్య కారకుడు.

❋ భారతీయ ఋషుల ప్రకారము మనిషి యొక్క భావనల, ఆలోచనల యొక్క అతి ఘనిష్ట సంబంధం కూడ సూర్యునితో ఉన్నది.

అన్ని రకములైన సూక్ష్మ ప్రాణశక్తులు సూర్యునితో సంబంధం కలిగి ఉన్నాయి. ప్రకాశ రూపముగా సూర్యుని నుండి వచ్చే ప్రాణశక్తి ద్వారానే పృథ్వీ మీద ప్రాణికోటి ఆవిర్భవించింది.

❋ సూర్యుని ప్రకాశములో విద్యుత్తు, వేడి, గతి అనే మూడు గుణాలు ఉన్నాయి.
అవే గుణములు ప్రాణశక్తికి కూడ ఉన్నాయి.

సవితా దేవత యొక్క స్థూల ప్రతీకమైన సూర్యునిలో హైడ్రోజన్ హీలియంగా మారుతుంది.
ఈ రసాయనిక చర్యల వలననే శక్తి, వేడి, కాంతి ఉత్పన్నమవుతాయి.

నిజానికి సూర్యుడు సర్వవ్యాపి, సర్వాంతర్యామి అయిన ప్రాణపుంజము అయినప్పటికి, సమగ్ర సౌరమండలమంతా చేతనా రూపములో వ్యాపించి ఉన్నప్పటికి, పైన చెప్పిన రసాయన చర్య జరిగే స్థలము మాత్రమే దృగ్గోచరమవుతుంది.

❋ కాని ఈ అగ్ని గోళమును దూరదర్శిని ద్వారా అధ్యయనం చేసినపుడు,
సూర్యుని నుండి యజ్ఞ కుండము నుంచి వచ్చు అగ్నిశిఖల వంటివే కాక,
అనేక ఊర్జా చక్రవాకములు (ఎనర్జీ పల్సేషన్స్) కాంతి, వేడి, విద్యుత్తుల సమ్మిశ్రణగా అన్ని వైపులకు వెదజల్లబడుట చూడగలము.

❋ ఈ విధమైన అదృశ్య స్పందనలే ఆలోచనల రూపముగా మన శరీరంలో కూడా జరుగుచున్నది.

-- సూర్యుడిని ఈ విధమైన భావనల, ఆలోచనల అతి విశాల, అనంతశక్తి భాండాగారముగా తెలుసుకొనగలిగితే, వ్యక్తి తను కోరిన శారీరక, మానసిక, సామాజిక, భౌతిక మొదలగు అనేక వరదానములు పొందగలడు.

శ్రీ గాయత్రీ మంత్రము ద్వారా ఈ విద్య యొక్క రహస్యోద్ఘాటనే పృథ్వీ మీద తెలియజేయబడినది.

శాంతముగా ప్రసన్నముగా ఉన్న వ్యక్తి వద్దకు ఎవరైనా వెళ్ళి వినమ్రులై ఏదైనా కోరినపుడు ఆశించిన దానికంటె ఎక్కువ పొందగలుగుతారు.

పూజ్యగురుదేవులు వ్యక్తిగతంగా కాక సంపూర్ణ సమాజ రాష్ట్ర, విశ్వ, సుఖ సమృద్ధి, శాంతి కొరకు అక్టోబరు 1958 లో సహస్రకుండి యజ్ఞ ప్రయోగము చేసారు.

❋ ఆ తరువాత ఖగోళ శాస్త్రజ్ఞులు జూలై 1, 1957 నుండి 31 డిశంబరు 1958 వరకు అంతర్ రాష్ట్రీయ శాంత సూర్య సంవత్సరముగా తెలిపినారు.

ఈ ఒకటిన్నర సంత్సరముల కాలములో సూర్యుడు మిక్కిలి శాంతముగా ఉన్నాడు.

ఈ అవధిలోనే గురుదేవుల సహస్ర కుండియ యజ్ఞ ప్రయోగము జరిగినది.

ఒక సంవత్సరము ముందుగానే సాధకుల ద్వారా గాయత్రీ మంత్ర విశేష పురశ్చరణలు ప్రారంభింపబడి అక్టోబరు 1958 లో 4 రోజుల పాటు సహస్రకుండములతో యజ్ఞము నిర్వహించబడి శరత్ పూర్ణమినాడు పూర్ణాహుతి అర్పించబడింది.

ఆ యజ్ఞము తరువాత ప్రపంచంలో వచ్చిన మార్పులేకాక ఈనాడు జరుగుచున్న అశ్వమేధ యజ్ఞముల అద్భుత ఫలితాలు భారతదేశానికే కాక సంపూర్ణ విశ్వానికి సునిశ్చితంగా లభిస్తుంది.

కాని దీని ప్రత్యక్ష భౌతిక ఫలితాలు 1999 తర్వాత నుండే కన్పిస్తాయి.

❋ నిత్య జీవితంలో సూర్యుని యొక్క శాంతస్థితి ప్రాతః, సాయం, సంధ్యాసమయాలలో ఉంటుంది.

-- అందువల్ల భారతీయులు ఈ సమయమును జపానికి చాల అనుకూలము అని నిర్ధారణ చేసారు.

-- నవరాత్రి విశేష సాధనలు కూడ ఈ ఆధారముగానే నిర్మించబడ్డాయి.

దీర్ఘకాలీన చక్రములో 2000 ఎ.డి. సంవత్సరం నాటికి అత్యధిక తీవ్రాతి తీవ్ర గతిలో మార్పులు జరుగనున్నవి.

❋ భారతదేశము మీద ముస్లిమ్, బ్రిటిష్ సభ్యతాభావము సుమారు గత 1,500 సం॥ నుండి ఉన్నది.

-- సూర్య విద్య ఆధారముగా 1500 సం॥ల చక్రము ఈ శతాబ్ది అంతానికి పూర్తి అవుతుంది.

-- సూర్యుని చుట్టూ పృథ్వి ఒక 'ప్రదక్షిణ' పూర్తి చేసుకొని తిరిగి అదే కక్ష్యలోనికి రావడానికి 1461 సం॥లు పడుతుంది. 1461 సం॥ల ఈ క్రమము 2000 ఎ.డి. నాటికి పూర్తి అవనున్నది.

ఈ మధ్య కాలములో "1995 - 2000" సూర్యుని యొక్క ప్రచండ శక్తి ప్రవాహాల వల్ల మానసికంగా ఆధ్యాత్మిక దృష్టికోణములేని అన్ని శక్తులు నాశనమయిపోతాయి.

❋ సూర్యశక్తితో సంబంధము పెట్టుకొన్న ఉపాసకులు, భయంకర ఆటు, పోటులు వచ్చినపుడు సముద్రములోని పెద్ద పెద్ద ఓడలు నాశనమయిపోయినా, సముద్రములో పువ్వులకు ఏ విధమైన హాని వాటిల్లనటుల రక్షింపబడతారు.

✻ ఈ విషయములను అర్థము చేసుకొన్న వ్యక్తులు గాయత్రి సాధన లోతులలోనికి ప్రవేశించి సాధన, జ్ఞానార్జన, సంయమములలో వారి ప్రవృత్తి పెరిగి,
రానున్న కాలములో సంపూర్ణ విశ్వమునకు మార్గదర్శకులవుతారు.

**గాయత్రి యొక్క అనేక ముఖములు**

ఈనాడు గాయత్రి మాత యొక్క భిన్న భిన్న ఆకృతులు చిత్రముల రూపములో కాగితము మీద ముద్రింపబడి మనకు లభిస్తున్నాయి. అందువల్ల సామాన్య సాధకులకు,

ఎన్ని రూపాలలో గాయత్రీమాత ఉన్నది?
అవన్నీ ఒకే శక్తి విభిన్న రూపాలా? లేక భిన్న శక్తులా?
లేని యెడల ఎందువల్ల ఇన్ని ఇన్ని విభిన్న ఆకృతులున్నాయి? అనే అనుమానాలు కలుగుతాయి.

✻ ఏక ముఖి, హంసారూఢ, పుస్తక, కమండలధారిణి బ్రాహ్మీ గాయత్రి యొక్క చిత్రము గాయత్రీ తపోభూమి, యుగ నిర్మాణ యోజన ద్వారా ప్రచారము చేయబడుచున్నది.

ఈ గాయత్రీ మాత యొక్క ఈ స్వరూపము "ఆది శంకరాచార్యుని" ద్వారా ప్రతిపాదింపబడిన మూడు రూపాలలో మొట్టమొదటిది, అతి ముఖ్యమైనది.

✻ త్రికాలసంధ్యలలో బ్రాహ్మీ, వైష్ణవి, శాంభవి రూపాలు బ్రహ్మ, విష్ణు, రుద్ర స్వరూపాలతో సంగతీ కరణము చేయబడి వారి పోలిక వున్న స్త్రీ రూపాలతో గాయత్రీ మాత రూపము చిత్రించబడినది.

-- ఉదయం హంసారూఢ, మధ్యాహ్నము గరుడారూఢ, సాయంత్రము వృషభారూఢ రూపములలో ఉపాసించ బడుచున్నవి.

-- ఈ వాహనాలే బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల వాహనాలు.

✻ స్తోత్ర రత్నాకరములో పంచ ముఖములు గల దశ భుజములుగల గాయత్రి మాతా స్వరూపము ఈనాడు ఎక్కువ ప్రచారములో ఉన్నది.

ఈ నిజానికి గాయత్రి స్త్రీ కాదు, పురుషుడు కాదు.
అది విశుద్ధ దివ్య చేతన.
దానికి భౌతిక స్వరూపమివ్వదలచుకొంటే, దానికి దివ్య ప్రకాశ స్వరూపమే ఇవ్వగలము.

కాని శ్రద్ధ ప్రేమలు ప్రోది చేసుకొనుటకు స్వరూపము చాల అవసరము.
దీని కొరకు హంసా రూఢయైన ఏకముఖి గాయత్రి రూపము ఏర్పరచబడినది.

మహామహిమామయి శక్తి సాక్షాత్కారము సాధకుడు సాధించుటకు ఆయుధ వాహనాలు చాల సహకరిస్తాయి.



| | |
|---|---|
| హంస | శ్వాసకు, |
| పుస్తకము | సద్జ్ఞానానికి, |
| కమండలము | సదాచరణకు ఉత్ప్రేరకాలుగా పనిచేస్తాయి. |

❋ పంచముఖి గాయత్రి 5 చేతనత్వముల ప్రతీక.
5 కోశముల జాగరణ ఈ స్వరూపము యొక్క ముఖ్య ఉద్దేశ్యము.

**మొదటి శిరస్సు - అన్నమయ కోశము**

❋ మొదటి కోశము విశుద్ధ పదార్థపరమైన అన్నమయ కోశము.

-- దీనిని సిద్ధించుకొనుటవల్ల రోగరాహిత్యము, దీర్ఘజీవనము, చిరంజీవిత్వము లభిస్తుంది.

-- అన్నమయ కోశ సాధన ప్రారంభం స్వాదేంద్రియ, కామేంద్రియ నిగ్రహంతో ప్రారంభమవుతుంది. ఉపవాస, బ్రహ్మచర్యములు దీని ముఖ్య చరణాలు.

**రెండవ శిరస్సు - ప్రాణమయ కోశము**

❋ రెండవ కోశమైన ప్రాణమయకోశమును పదార్థము యొక్క ఊర్జాక్షేత్రముగా గుర్తించవచ్చును.

-- ప్రాణతత్వమును ఒక చేతన శక్తిగా తెలుసుకొనవచ్చును.

-- భౌతిక విజ్ఞానుసారము ఊర్జ అరు రకములు.
1. వేడి 2. కాంతి 3. అయస్కాంతము 4. విద్యుత్తు 5. ధ్వని 6. ఘర్షణ లేక యంత్రశక్తి.

-- పై శక్తులు నశింపబడవు, రూపాంతరణ చెందగలవు.



* యోగ గ్రంథములలో శరీరములోని విభిన్న క్రియలను సంచాలనము చేసే ప్రాణతత్వములను విభిన్న పేర్లతో తెలిపారు.

① సంపూర్ణ శరీరములో ఒక చివర నుండి వేరొక చివర వరకు జరిగే విద్యుతీయ సంవాహన ప్రక్రియ ద్వారా జరిగే సంచార క్రమవ్యవస్థను భారతీయ ఋషులు "వ్యానము" అని అన్నారు.

ఆమాశయము ప్రేగులలో తీసుకొన్న ఆహారము జీర్ణము అయి అనుకూలమైన రసాయనిక రసములుగా మారుతుంది. ఈ రసములు ప్రేవుల నుండి ఒక అతి సన్నని పొర నుండి దాటి శరీరమంతటా సంచరిస్తాయి. కొన్ని రసాయనిక పదార్థములు సామాన్య సంచరణ క్రమములోనే రక్తములో కలుస్తాయి.

కొన్ని రసములు శరీర రక్తప్రసరణలో కలవడానికి శరీరము కొంత శక్తిని ఖర్చు చేయవలసి వస్తుంది. సోడియం కణములలో ధన ధృవ ఆవేశాలు మార్చటం వల్ల అవి సెల్ యొక్క గోడలను సులభంగా దాట గలుగుతాయి. దీని సంసర్గము వల్ల పోషక రసముల శక్తి పెరుగుతుంది.

② ఈ ప్రక్రియకు పంచ ప్రాణాలలోని "ప్రాణము" అనే దానితో సామ్యము కుదురుతుంది.

పైన చెప్పిన ప్రక్రియ ప్రతీ సెల్‌లోనూ జరుగుతుంది.
పాచన ప్రక్రియ ప్రేవులలోనే కాక శరీరములోని ప్రతిసెల్‌లోను జరుగుతుంది.

③ ఏ శక్తి ద్వారా ఈ ప్రక్రియ జరుగుతుందో,
దానిని భారతీయ ప్రాణ విద్యావేత్తలు "సమానము" అన్నారు.

④ ఇదే విధముగా ప్రతి కోశములో రస పరిపాకము జరిగేటప్పుడు ఏర్పడ్డ మలము విసర్జించుట కొరకు జరిగే విద్యుత్ రసాయన క్రియను "అపానము" అన్నారు.

⑤ శరీర అవయవములను ధృఢంగా ఉంచే ఎలక్ట్రికల్ స్టిమ్యులైజేషన్‌కి కారణమైన ప్రాణశక్తిని "ఉదానము" అంటారు.

-- దీని కొరకు లోమవిలోమ ప్రాణాయామము చాల ప్రముఖ పాత్ర వహిస్తుంది.

✳ ప్రాణమయ కోశ జాగరణ వల్ల సాహస, శౌర్య, పరాక్రమ ప్రతిభా సంవర్ధనే కాకుండ ఆకర్షక వ్యక్తిత్వము కూడా ఏర్పడుతుంది.

ఈ రెండు కోశముల తర్వాత చేతనత్వ క్షేత్రము మొదలవుతుంది.

**మూడవ శిరస్సు - మనోమయ కోశము**

వ్యక్తి యొక్క జ్ఞానము రెండు భాగములుగా విభజింపబడుతుంది.

1. జ్ఞాతము 2. అవిజ్ఞాతము.

✳ జ్ఞాత క్షేత్రము మనోమయకోశ ప్రశిక్షణ ఆలోచనలు, బౌద్ధిక ఇచ్చి పుచ్చుకొనుట వల్ల జరుగుతుంది.

-- మనస్సు, బుద్ధుల యొక్క శక్తులను ఉపయోగించుటకు స్వాధ్యాయ, సత్సంగ మనన ప్రక్రియ ఉపయోగించుకొనబడుతుంది.

-- తద్వారా పరిస్థితులను మార్చగలిగే సామర్థ్యము ఏర్పడుతుంది.

**నాల్గవ శిరస్సు - విజ్ఞానమయ కోశము**

✳ చిత్త, అహంకారముల కలయిక విజ్ఞానమయ కోశము.

-- ఇక్కడ నుండే అతీంద్రియ సామర్థ్యము వికసిస్తుంది.
సూక్ష్మ జగత్తులో ప్రవేశించి తన ప్రపంచము యొక్క కారణాలను తెలుసుకొనగల్గుతాడు.
వాటితో సంబంధము ఏర్పడుతుంది.

-- మనో వైజ్ఞానికులు ఈ స్థాయిని సూపర్ కాన్షస్‌నెస్ (అతి మానసిక స్థాయి) అంటారు.

విజ్ఞానమయకోశ జాగరణతో అతీంద్రియజ్ఞానము, అపరోక్షానుభూతి, దివ్యదృష్టి లాంటివి లభిస్తాయి.

**ఐదవ శిరస్సు - ఆనందమయ కోశము**

✳ ఆనందమయ కోశము యొక్క అనావరణ అయమాత్మా బ్రహ్మ, తత్వమసి, సోహం అస్మి మొదలగు ప్రతిపాదనల ద్వారా సూచింపబడుతుంది.

-- ఈశ్వర సాక్షాత్కారము, జీవన్ముక్తి దీని ఫలితాలు.

ఈ విధంగా గాయత్రి సాధన అనేక విధానాలలో,
అనేక ఉద్దేశ్యములను పూర్తి చేసుకొనుటకు ఉపయోగపడుతుంది.

**గాయత్రి సాధన - నేటి పరిస్థితులు**


నేటి పరిస్థితులలో విజ్ఞానము పదార్థము యొక్క అంతిమ అవధిని దాటి శక్తి క్షేత్రములో ప్రవేశించుచున్నది. సూర్యునిలో జరిగే మార్పులు కూడా ఆస్తికతను పెంపొందించటానికి అనుకూలముగా ఏర్పడుచున్నాయి.

✳ అందువలన ఈనాటి సాధకులందరూ ఆధ్యాత్మికతను ఒక కర్మకాండగా కాక విశుద్ధ వైజ్ఞానిక ప్రక్రియ ద్వారా సాధించగలిగే ఆత్మ విజ్ఞానముగా తెలుసుకోగలగాలి.

-- దాని కొరకు కర్మ జ్ఞాన, భక్తి సమన్వయము ద్వారా,
ధారణ, ధ్యాన, సమాధులను ఉపయోగించి ప్రజ్ఞావతరణకు కావలసిన పరిస్థితులను నిర్మించాలి.

✳ గాయత్రి మంత్రాన్ని ఉపయోగించి సవిత యొక్క ఆలోచనలను, సంకల్పాలను
భూమి మీదకు దింపటానికి సామూహిక తీవ్ర ప్రయత్నాలు జరపాలి.

ఆస్తికత యొక్క వైజ్ఞానికతను తెలుసుకొనే అభిరుచి కలవారికి
ఈ చిన్న పుస్తకము మార్గదర్శక సూత్రాలను అందివ్వగలదు.



నవ్యయుగావతరణకు అష్టమ పుష్పము

# గాయత్రీ శక్తిధారలతో సంబంధము పెట్టుకొనుటకు అనుష్ఠాన - పురశ్చరణ సాధనలు

✻✧✻

- గాయత్రి మంత్రము భారతీయ ధర్మము, దర్శనము యొక్క "ఆత్మ"
- సూర్యుని యొక్క సహస్ర కిరణములే గాయత్రి యొక్క సహస్ర శక్తులు
- 24 గాయత్రి శక్తులలో 12 దక్షిణ మార్గము లేక జ్ఞాన మార్గమునకు చెందినవి
  12 వామ మార్గము లేక విజ్ఞాన మార్గమునకు చెందినవి
- దక్షిణ మార్గంలో ప్రతిమలు, ఆకృతులు, వాహనాలు, ఆయుధాలు ప్రయుక్త మౌతాయి
  వామ లేక తాంత్రిక మార్గంలో ప్రతిమలకు బదులు యంత్రములను ఉపయోగిస్తారు
- లఘు అనుష్ఠానములో 24 వేల గాయత్రీ మంత్రజపం 9 రోజులలో పూర్తి చేయాలి
- మధ్యమ అనుష్ఠానములో 1 లక్ష 25 వేల జపం 40 రోజులలో పూర్తి చేయాలి
- పూర్ణ అనుష్ఠానములో 24 లక్షల జపం ఒక సంవత్సర కాలంలో పూర్తి చేయాలి
- ఒక మంత్రలేఖన, 10 మంత్రముల జపమునకు సమానము
- అనుష్ఠానము తరువాత జప సంఖ్యలో శతాంశం (100వ వంతు) ఆహుతులుగా వేయాలి
- సామూహిక సాధనలకు నవరాత్రులు అత్యుత్తమము
- గాయత్రీ అభియాన్ సాధనలో ఒక సంవత్సరకాలంలో 5 లక్షల జపం పూర్తి చేయాలి
- గాయత్రీ ఉద్యాపన సాధన నెలలో అమావాస్య, పౌర్ణమి, ఈ 2 రోజుల్లో చేయబడుతుంది
- నెల రోజులపాటు ఆహారాన్ని చంద్రకళలవలె తగ్గిస్తూ, అమావాస్యకు ఉపవాసం ఉండి మళ్ళీ ఆహార పరిమాణాన్ని పూర్ణిమ వరకు పెంచే సాధన, "చాంద్రాయణ తపశ్చర్య"

✻✧✻

గాయత్రి భారతీయ ధర్మము, దర్శనము యొక్క ఆత్మ.
ఇది అద్భుతమైన ప్రేరణలను ఇచ్చే గురు మంత్రము.

- గాయత్రిలో సద్ జ్ఞానము యొక్క బ్రహ్మచేతన, సత్ ప్రయోజనములను సాధించగలిగే ప్రచండ శక్తి నిండి ఉంది. అందువల్లనే దీనిని "బ్రహ్మవర్చస్" అని కూడ అంటారు.

గాయత్రి యొక్క ఉపాస్య దేవత సూర్యుడు - సవిత.
సవితా తేజస్సును సహస్రాంశు అంటారు.

- ఈ సహస్ర కిరణములే గాయత్రి యొక్క సహస్ర శక్తులు. ఇవి గాయత్రి సహస్ర నామావళిలో వర్ణించబడ్డాయి. ఇందులో 108 ఎక్కువ ప్రచారములో ఉన్నాయి.

-- అందులోనూ 24 శక్తులు అతి విశిష్ఠమైన ప్రాముఖ్యత పొంది విశ్వామిత్ర తంత్రములో వర్ణించ బడ్డాయి.

ఈ శక్తులలో 12 దక్షిణ మార్గమునకు చెందినవి. అనగా జ్ఞాన మార్గమునకు చెందినవి.
12 వామమార్గము లేక విజ్ఞాన మార్గమునకు చెందినవి.

ఆద్యశక్తి స్తథా బ్రాహ్మీ వైష్ణవీ శాంభవీ తిచ ।
వేదమాతా దేవమాతా విశ్వమాతా ఋతుంభరా ॥
మందాకిన్యజపా చైవ ఋద్ధి సిద్ధి ప్రకీర్తితా ।
వైదికానితు నామాని పూర్వోక్తాని ద్వాదశ ॥

పైన చెప్పిన ఈ 12 జ్ఞాన పక్షమునకు చెందిన గాయత్రి శక్తులు.

సావిత్రీ సరస్వతీ జ్ఞేయా లక్ష్మీ దుర్గాతథైవచ।
కుండలినీ ప్రాణాగ్నిశ్చ భవానీ భువనేశ్వరీ॥
అన్నపూర్ణేతి నామాని మహామాయా పయస్వినీ।
త్రిపురా చై వేతి విజ్ఞేయా తాంత్రికానిచ ద్వాదశ॥

ఈ 12 విజ్ఞాన మార్గమునకు చెందినవి.

| | శక్తిధార పేరు | బీజము | మంత్ర అక్షరము | ఋషి | దేవత | యంత్రము |
|---|---|---|---|---|---|---|
| 1. | ఆద్యశక్తి | ఓం | తత్ | విశ్వామిత్రుడు | పరబ్రహ్మ | గాయత్రి |
| 2. | బ్రాహ్మీ | హ్రీం | స | వశిష్టుడు | బ్రహ్మ | బ్రహ్మ |
| 3. | వైష్ణవి | ఐం | వి | నారదుడు | విష్ణువు | వైష్ణవి |
| 4. | శాంభవి | శం | తు | అత్రి | శివుడు | శాంభవి |
| 5. | వేదమాత | ఓం | వ | వేదవ్యాసుడు | ఆదిత్యుడు | విద్య |
| 6. | దేవమాత | హ్రూం | రే | భృగు | ఇంద్రుడు | దేవేశ |
| 7. | విశ్వమాత | శ్రీం | ణి | అంగీరసుడు | విశ్వకర్మ | మాతృ |
| 8. | ఋతుంభర | ఋం | యం | భరద్వాజ | హిరణ్యగర్భుడు | ఋత |
| 9. | మందాకిని | ఉం | భ | గౌతముడు | వసువు | నిర్మల |
| 10. | అజప | యం | ర్గో | పతంజలి | మరుత్ | నిరంజన |
| 11. | ఋద్ధి | గం | దే | కణాదుడు | గణపతి | ఋద్ధి |
| 12. | సిద్ధి | క్షం | వ | అగస్త్యుడు | క్షేత్రపాలుడు | సిద్ధి |

| విభూతి | ప్రతిఫలము | వాహనము | వర్ణము | ఆయుధములు |
|---|---|---|---|---|
| ప్రజ్ఞ, దీక్ష | ఆత్మతృప్తి సుసంస్కారములు | హంస | తెలుపు | పుస్తకం, కమండలము |
| శ్రద్ధ, భక్తి | సృజన శక్తి సత్సంతానము | హంస | పసుపు | పుస్తకం, కమండలము, అభయముద్ర |
| ఏకాగ్రత, సుఖ సంతోషములు | కాంతి, దివ్యవైభవము | గరుడ | నీలం | శంఖ, చక్ర గదా, పద్మములు |
| ముక్తి, శుభము | ముక్తిప్రాప్తి దోషనివారణ | ఎద్దు | ఎరుపు | డమరు త్రిశూలము |
| స్ఫూర్తి, విద్య | దివ్యస్ఫురణ సద్జ్ఞానము | హంస | పసుపు | తృతీయ నేత్రము 4 వేదాలు |
| దివ్య, దేవయాని | దేవత్వము సచ్చరిత్రత | పద్మము | నీలము | అభయ వరద ముద్రలు |
| గొప్పదనము లక్ష్యము | గొప్ప అనుభూతి సహకారం, లాభం | పద్మము | ఎరుపు | శంఖం, చక్రం, అభయ వరద ముద్రలు |
| సత్యము అనుకూలత | స్థితప్రజ్ఞత న్యాయము | పద్మము | 7 రంగులు | ఫలము, పాత్ర, అభయ వరద ముద్రలు |
| స్వచ్ఛత, కల్మషం లేకపోవుట | నిర్మలత్వము పాపనాశనం | ఆవు | నీలము | పద్మము, కమండలము |
| దోష రాహిత్యం స్వభావసిద్ధము | శాంతి భయనాశిని | హంస | తెలుపు | శంఖము, జపమాల |
| సంతోషము భద్రత | సంతృప్తి సద్గుణములు | రెండు కాళ్ళు | పసుపు | కుడిచేతి చామరము |
| నిశితదృష్టి యోగశక్తి | తన్మయత్వము కార్యకుశలత | రెండు కాళ్ళు | ఆకుపచ్చ | ఎడమచేతి చామరము |

| | శక్తిధార పేరు | బీజము | మంత్ర అక్షరము | ఋషి | దేవత | యంత్రము |
|---|---|---|---|---|---|---|
| 13. | సావిత్రి | జ్ఞం | స్య | పులస్త్యుడు | సవిత | సావిత్రి |
| 14. | సరస్వతి | ఐం | ధీ | కశ్యపుడు | ప్రజాపతి | సరస్వతి |
| 15. | లక్ష్మి | శ్రీం | మ | అశ్వలాయనుడు | కుబేరుడు | శ్రీ |
| 16. | దుర్గ | క్లీం | హి | దుర్వాసుడు | మహాకాలుడు | కాళిక |
| 17. | కుండలిని | లం | ధి | కణ్వుడు | భైరవుడు | భైరవ |
| 18. | ప్రాణాగ్ని | రం | యో | యాజ్ఞవల్క్యుడు | జాతవేదుడు | ఊర్జ |
| 19. | భవాని | ఖం | యో | | | గౌరి |
| 20. | భువనేశ్వరి | హూం | నః | | | ఘృణి |
| 21. | అన్నపూర్ణ | అం | ప్ర | పిప్పలాదుడు | పూషుడు | అన్నపూర్ణేశ్వరి |

| విభూతి | ప్రతిఫలము | వాహనము | వర్ణము | ఆయుధములు |
|---|---|---|---|---|
| శుభములు ఇష్టములు | బ్రహ్మవిద్య సాఫల్యత | పద్మము | ఎరుపు, పసుపు తెలుపు, నీలం గచ్చకాయ రంగు | శంఖము, పరశు, కొరడా, అంకుశం, వరద అభయ ముద్రలు, గద, పాత్ర పద్మము, చక్రము |
| సంతోషము వైభవము | ఉత్సాహము కళానైపుణ్యత | నెమలి | తెలుపు/ పసుపు | వీణ, జపమాల, పుస్తకము |
| తారిణి శ్రీముఖి | మంచి కోరిక సంపద | గరుడ | పసుపు | శంఖము, చక్రము |
| భవబంధ రక్షణ కఠోరత్వము | దుర్గుణనాశము శతృనాశనము | శివుడు | నలుపు | పాత్ర, నాలిక బయటకు వచ్చిన శిరస్సు, రక్తం అంటిన ఖడ్గం, అభయ ముద్ర |
| ధైర్యము సామర్థ్యము | ఓజస్సు ఉన్నతి | తాబేలు | ఎరుపు | పాము, మురళి, కమండలము, అభయము |
| స్వాహాదేవి, వార్ధ క్యము లేకపోవుట | బలము ఆరోగ్యము | అగ్నిజ్వాలలు | కాషాయము | స్రుక్, స్రువములు |
| దుర్వ్యసనముల నుండి విముక్తి సర్వపాప నివారణ ఈశ్వరప్రాప్తి | యశస్సు కీర్తి, ఐశ్వర్యం | సింహము | ఎరుపు | శంఖ, చక్ర, గదా, ఖడ్గ, పద్మ, అంకుశము, అభయ వరద ముద్రలు |
| అప్రమత్తత స్వీయరక్షణ | సంకల్పసిద్ధి అజేయత అమోఘం | పద్మము | పసుపు | గద, మురళి కమండలము అభయ ముద్ర |
| తృప్త, పూర్ణోదరి | తృప్తి, తాపము (?) | పంటలు | గాఢ నీలవర్ణము | రెండు పద్మములు నాగలి |

| | శక్తిధార పేరు | బీజము | మంత్ర అక్షరము | ఋషి | దేవత | యంత్రము |
|---|---|---|---|---|---|---|
| 22. | మహామాయ | హం | చో | కాత్యాయనుడు | మహాదేవుడు | యోగిని |
| 23. | పయస్విని | వం | ద | ధౌమ్యుడు | వరుణుడు | వరుణ |
| 24. | త్రిపుర | త్రీం | యాత్ | మార్కండేయుడు | త్రయంబకుడు | త్రిద |

✷ గాయత్రీ మంత్రము ఒకటే అయినా,
అది మహావృక్షంగా, 24 శక్తిధారలుగా పరిణతి చెందుతుంది.

సమగ్ర గాయత్రీ ఉపాసనకు మూడు అంగాలు ఉన్నాయి.

① నిత్యకర్మ, లేక దైనిక సాధన

② విశిష్ఠ ఉపచార - అనుష్ఠాన, పురశ్చరణ విధానములు

③ ఉచ్ఛస్థరీయ తపస్సాధన - పంచ కోశముల అనావరణ, కుండలినీ జాగరణ

గాయత్రీ మంత్ర వ్యాహృతుల తర్వాత, "తత్సవితుర్వరేణ్యం" అనే పదానికి ముందు బీజ మంత్రాలను నియోజితం చేస్తారు.

✷ దక్షిణ మార్గంలో ప్రతిమలు, ఆకృతులు, వాహనాలు, ఆయుధాలు ప్రయుక్త మౌతాయి.

-- వామ లేక తాంత్రిక మార్గంలో, సాధనలలో ప్రతిమలకు బదులు యంత్రముల నుపయోగిస్తారు.

వివిధ శక్తులకు భిన్న భిన్న పూజా పద్ధతులు ఉన్నాయి.
వీనిని సాధకుని స్వభావ, సంస్కార, అభావములను గుర్తించి నిర్ధారణ చేస్తారు.
అనుభవమున్న మార్గదర్శకుని ద్వారానే ఇవి నిర్ణయించబడతాయి.

☞ ఏ విధమైన అవసరమున్నా, గాయత్రీ మంత్రానుష్ఠానము తీర్చగల్గుతుంది.

అనుష్ఠానములలో మూడు స్థానాలు ఉన్నాయి. 1) లఘు 2) మధ్యమ 3) పూర్ణ.

| విభూతి | ప్రతిఫలము | వాహనము | వర్ణము | ఆయుధములు |
|---|---|---|---|---|
| స్మరణశక్తి పాశవీశక్తి | తత్వదృష్టి బ్రహ్మముక్తి | హంస | ఎరుపు | చక్రము, పరశు కమండలం, పుస్తకం |
| బాగా విహ-రించుట, దయ | స్నేహము రసపూర్ణత | కామధేనువు | తెలుపు | పద్మము, కలశము కమండలం అభయముద్ర |
| మూడుమార్గములు త్రిశూలము | త్రిగుణాధికారము త్రితాపముక్తి | హంస | త్రివర్ణము | త్రిశూలము, శంఖం, కమండలము అభయముద్ర |

**లఘు అనుష్ఠానము**

① లఘు అనుష్ఠానములో 24 వేల గాయత్రీ మంత్రజపం 9 రోజులలో పూర్తి చేయాలి.

② మధ్యమ అనుష్ఠానములో 1 లక్ష 25 వేల గాయత్రీ మంత్ర జపం 40 రోజులలో పూర్తిచేయాలి.

③ పూర్ణ అనుష్ఠానములో 24 లక్షల గాయత్రీ మంత్ర జపం ఒక సంవత్సర కాలంలో పూర్తి చేయాలి.

మంత్ర లేఖన అనుష్ఠానములోని నియమాలు, జప అనుష్ఠానంలో వలెనే ఉంటాయి.

✺ కాని ఒక మంత్రలేఖన, 10 మంత్రముల జపమునకు సమానము.

అందువల్ల లఘు గాయత్రీ మంత్రలేఖనంలో 9 రోజులలో 2,400 గాయత్రీ మంత్రం వ్రాయబడుతుంది.
అలాగే 40 రోజులలో 12,500 మంత్రాలు,
ఒక సంవత్సరంలో 2,40,000 మంత్రాలు వ్రాయాలి.

✺ అనుష్ఠానము పూర్తి అయిన తర్వాత గాయత్రీ యజ్ఞం చేయాలి.
సాధారణంగా మొత్తం జప సంఖ్యలో శతాంశం (100వ వంతు) ఆహుతులుగా వేయాలి.

☞ కాని సంకల్పిత సంఖ్యకన్న 10వ వంతు అధికంగా జపం చేస్తే ఆహుతుల సంఖ్యా ప్రతిబంధము వర్తించదు. వీలును బట్టి ఎన్ని ఆహుతులైనా వేసుకోవచ్చును.

అనుష్ఠానమునకు ఆదివారము, గురువారము మంచివి.
తిధులలో ప్రతిపద (పాడ్యమి), పంచమి, ఏకాదశి, పూర్ణిమ తిధులు ఉత్తమమైనవి.

తిథి, వారములలో ఏ ఒక్కటైన చాలు.

- చైత్ర నవరాత్రులు (శ్రీరామ నవమి),
ఆశ్వయుజ నవరాత్రులు (దేవీ నవరాత్రులు),
జ్యేష్ఠ నవరాత్రులు (గాయత్రీ-గంగా నవరాత్రులు) లఘు అనుష్ఠానమునకు మంచివి.

✧ అనుష్ఠాన కాలంలో నిత్యము గాయత్రీ ఆహ్వానం,
జపము పూర్తి అయిన పిదప విసర్జన చేయాలి.

-- భావము, శ్రద్ధ చాలా ముఖ్యము.
పూజా స్థలాన్ని ఎంత అందంగా అలంకరించగల్గితే అంత మంచిది.

-- జప కాలంలో నిర్ధారిత ధ్యాన మూర్తిని భావన, శ్రద్ధలతో ఉపాసించాలి.

✳ ఒక సమయం అన్నాహారము, ఒక సమయం ఫలాహారము
రెండు పూట్లా పాలు, పండ్లు
కేవలం పాలు మాత్రమే, ఈ విధంగా ఏ విధమైన ఉపవాసం చేయాలో నిర్ధారించుకోవాలి.

✧ జప కాలంలో జలపాత్ర సమీపంలో ఉండాలి.
జ్యోతి (దీపం), ఊదుకడ్డీ, నిరంతరం వెలుగుతూ ఉండాలి.
ఒకవేళ దీపం కొండెక్కితే కొత్త వత్తివేసి మళ్ళీ వెలిగించాలి.
నూనె లేక నేతిని మార్చనవసరం లేదు.

సాముహిక సాధనలకు నవరాత్రులు అత్యుత్తమము.

## గాయత్రీ అభియాన్ సాధన

✳ పైన చెప్పబడిన అనుష్ఠానముల కంటే కాస్త ఎక్కువ, 24 లక్షల కంటె తక్కువ జపసంఖ్యలో, ఒక సంవత్సరకాలంలో 5 లక్షల జపం పూర్తి చేయుట, గాయత్రీ అభియానం.

-- ఈ సాధనలో జపసంఖ్య ఎక్కువ కాకపోయిన దీర్ఘ కాలీన శ్రద్ధతో కూడిన సాధన ఇది.
ఉపాసకుడి ఆంతరిక అభివృద్ధికి ఇది చాల మహత్వ పూర్ణమైనది.

-- ఒక సంవత్సరము కొనసాగే ఈ "అభియాన్" సాధన, గాయత్రీ శక్తిని సాధకునిలో నింపుతుంది.

✳ ఈ సాధన ఏ మాసంలోనైనా శుక్ల పక్ష ఏకాదశి నుంచి మొదలుపెట్టవచ్చు.

-- గాయత్రీమాత ఆవిర్భావము శుక్ల పక్ష దశమి అర్ధరాత్రి కాలంలో జరిగింది.
అందువల్ల దాని ఉపవాస పుణ్యం రెండవరోజు ఏకాదశినాడు లభిస్తుంది.
అభియాన్ సాధన ఆరంభించడానికి ఇదే మంచి ముహూర్తము.

* ఏ ఏకాదశినాడు ఆరంభించామో, తర్వాత సంవత్సరము అదే ఏకాదశికి వ్రతసమాప్తి చెయ్యాలి.
* నెలలోని రెండు ఏకాదశులలో ఉపవాసం ఉండాలి.
  ఉపవాస కాలంలో సాత్విక ఆహారము మాత్రమే స్వీకరించాలి.
  ఆ రోజు నీరు ఎక్కువ సార్లు త్రాగాలి.
* ఈ రెండు రోజులు 24 మాలల గాయత్రీ జపం చెయ్యాలి.
  మిగతా రోజులలో రోజుకు 10 మాలలు చెయ్యాలి.
* మూడు నవరాత్రులలో (చైత్ర, జ్యేష్ఠ, ఆశ్వయుజ) 24 వేలు అనగా లఘు అనుష్ఠానములు మూడు పూర్తి చెయ్యాలి.

-- అంటే ప్రతిపద పాడ్యమి నుండి దశమి వరకు రోజుకు 24 మాలలు,
ప్రతి ఆదివారం 15 మాలలు జపం చెయ్యాలి.
పూర్ణాహుతి రోజు 24 మాలలు జపించాలి.

ఈ విధంగా ఒక సంవత్సర కాలంలో 5 లక్షల గాయత్రీ మంత్ర జపం పూర్తి అవుతుంది.

* మూడు నవరాత్రులలో కామసేవన, మంచముపై పడుకొనుట, ఇతరుల ద్వారా గడ్డం గీయించు కొనుట, చర్మ పాదరక్షలు, మద్యమాంస సేవన వర్జితము.

-- ఇతర రోజులలో విశేష తపశ్చర్య ప్రతిబంధములు (నియమాలు) లేవు.
నిత్య సాధారణ క్రియలు చేసుకొనవచ్చు.

* ఇంకొక విధానంలో దీనినే నిత్యము 14 మాలలు చొప్పున ఒక సంవత్సరములో చేయవచ్చు.
* పూర్ణాహుతిగా కనీసము 1000 ఆహుతులు వేయాలి.
  ప్రతి నెల లేక ప్రతివారము హవనము 108 ఆహుతులతో చేసుకోగల్గితే ఇంకా మంచిది.

**గాయత్రీ ఉద్యాపన సాధన**

విశ్రాంతి లేకుండ అత్యధిక కార్యభారంతో ఉన్న స్త్రీ-పురుషులు ఈ ఉద్యాపన సాధన చేసుకొనవచ్చు.

* ఈ సాధన నెలలో అమావాస్య, పౌర్ణమ రెండు రోజులు మాత్రమే చేస్తారు.

-- పూర్ణిమనాడు మొదలుపెట్టి సంవత్సరం తర్వాత అదే పూర్ణిమకు పూర్ణాహుతి చేయాలి.

1. గాయత్రీ ఉద్యాపన సాధన కొరకు సుయోగ్యుడైన, సదాచారి, గాయత్రీ విద్యజ్ఞాత అయిన బ్రాహ్మణుడను ఎన్నుకొని, బ్రహ్మగా స్వీకరించాలి.
2. అన్న, వస్త్ర, పాత్ర, దక్షిణ ద్వారా ఉద్యాపన ఆరంభించే ముందు బ్రహ్మను దీని కొరకు వరించాలి.

3. ప్రతి అమావాస్య, పూర్ణిమకు బ్రహ్మ కూడ యజమాని లాగానే తన నివాస స్థానములో, అదే విధానమును ఉపయోగించి అవే నియమములను పాటిస్తూ సాధన చెయ్యాలి. ఇరువురు ఒకే నియమములను ఆచరించాలి.

4. ఈ రెండు రోజులు బ్రహ్మచర్యము పాటించాలి.

5. ఉపవాసము తన సామర్థ్యాన్ని బట్టి (నిర్జల, పాలు, ఫల, ఒకపూట ఫలహారము, రెండవపూట సాత్విక ఆహారము) ఏదైనా చేయవచ్చు.

6. ఆ రోజు స్త్రీలు జడ వేసుకొనుట, పురుషులు గడ్డం చేసుకొనుట కూడదు.

7. ప్రాతఃకాలము జపము మొదలుపెట్టే ముందు బ్రహ్మను స్మరించి నమస్కరించాలి. బ్రహ్మ ఆశీర్వదించాలి.

-- 10 మాలలు జపం చెయ్యాలి.

-- ఒక మట్టితో చేసిన పాత్రలో అగ్ని ఉంచుకొని నేతితో కలిపిన హవన సామాగ్రి వేస్తూ ఉండాలి. యజ్ఞం వంటి సుగంధం వస్తుంది.

-- నేతి దీపం వెలుగుతూ ఉండాలి.

8. జపం తర్వాత కర్పూరము లేక నేతి వత్తి వేసిన దీపముతో హారతి ఇవ్వాలి.

-- తీపి పదార్థము ప్రసాదంగా నివేదన చేసి పంచాలి.

9. పాత్రలోని జలము సూర్యునకు అర్ఘ్యముగా నివేదించాలి.

10. విఘ్నములలో, రెండవరోజు జపం రెట్టింపు చేసి సాధకుని లోటు బ్రహ్మ, బ్రహ్మ యొక్క లోటు సాధకుడు పూర్తి చేయాలి.

11. మిగతా రోజులలో కనీసం 4 సార్లు మంత్రమును స్నానానంతరము మనస్సులో చేసుకోవాలి.

12. ఉద్యాపన పూర్ణమైన పూర్ణిమనాడు గాయత్రీ పూజన, హవనము, జపము, కన్యాభోజనము చేయించాలి.

**చాంద్రాయణ తపశ్చర్య**

✷ చాంద్రాయణ తపశ్చర్యకు ఆశ్వయుజ, శ్రావణ, చైత్రమాసములు చాలా మంచివి.

-- వీలును బట్టి ఆంగ్ల తారీఖులలో కూడ చేసుకొనవచ్చు.

☞ కాని ఇది నెల రోజులపాటు ఆహారాన్ని చంద్రకళలవలె తగ్గిస్తూ, అమావాస్యకు ఉపవాసం ఉండి మళ్ళీ ఆహార పరిమాణాన్ని పూర్ణిమ వరకు పెంచే సాధన మాత్రమే కాదు.

✵ ఇందులో 5 భాగాలు ఉన్నాయి.

① చంద్ర కళలతో పాటు ఆహారాన్ని తగ్గించుట, పెంచుట.

② గుప్త పాపముల ప్రకటీకరణ.

③ ఆంతరిక మార్పులు కలుగచేయగలిగే వాతావరణములో నివసించి క్రమశిక్షణ పాటించుట.

④ అంతఃకరణమును పరిష్కరించే యోగాభ్యాసముతో కూడిన తపశ్చర్యలు చేయుట.

⑤ దుష్కర్మల క్షతిపూర్తి, పుణ్య ప్రవర్ధనకు అవసరమయ్యే కార్యక్రమాలు నిర్ణయించుకొని పాటించుట.

**నియమాలు**

① పూర్ణిమనాడు మొదలుపెట్టి ఆ రోజు తీసుకొన్న ఆహారంలో 14వ వంతు కృష్ణపక్షంలోని ప్రతిరోజు తగ్గించి అమావాస్యనాడు పూర్తి ఉపవాసం.

-- శుక్ల పక్షంలో అదే పరిమాణంలో ఆహారము వృద్ధి చేసుకోవాలి. (కోడిగుడ్డు అంత)

② గుప్త పాపముల ప్రకటీకరణ :

-- పూజ్య గురుదేవుల సమ్ముఖంలో, చేసిన పాపములన్నీ కాగితముల మీద వ్రాసి పెట్టాలి.

-- ఒక అరగంట ఆయన వాటిని చదివి తన అభయాన్ని ఇస్తున్న భావన చేస్తూ, ఆ కాగితాలను గాయత్రీ మంత్రం జపిస్తూ అగ్నిలో కాల్చివేయాలి.

కేశములను ఎంత చిన్నగా కత్తిరించుకుంటే అంత మంచిది.
గుండు గీయించుకోవడం అత్యుత్తమము.
పూర్వ ఆలోచనా సరళి మార్చుకొనుటని దీని భావము.

③ వాతావరణ ప్రభావము వ్యక్తి మీద చాలా ఎక్కువ.
అందువల్ల చాంద్రాయణ వ్రతం ఒక మంచి, అనుకూల వాతావరణములో చెయ్యాలి.
లేకపోతే ఇంటిలోని ఒక గదిని దానికి మాత్రమే కేటాయించాలి.

④ 1,25,000 గాయత్రీ మంత్ర అనుష్ఠానముతో పాటు నిర్ధారిత ధ్యాన, యోగాభ్యాసములు చెయ్యాలి.

-- వీలైతే నిత్యము యజ్ఞము చెయ్యాలి.

⑤ చేసిన తప్పులు సరిదిద్దుకొనుటకు అవాంఛనీయ అలవాట్లు మానుకొని, సమాజానికి ఉపయోగపడే పారమార్థిక కార్యక్రమాలు చేపడతాను అనే సంకల్పము స్వీకరించుట.

-- దీనినే సమయదానము, అంశదానము అని అంటాము.

చాంద్రాయణంలో 4 రకాలు ఉన్నాయి.

1. పిపీలికా 2. యవ మధ్య 3. యతి 4. శిశు

- ఈ భేదములు ఆహార విషయంలోని నియమాల కఠోరతలోని తీవ్రత తగ్గుటలోనే ఉంది. మిగతా నియమాలు సమానమే.
- చాంద్రాయణ వ్రతంలో ఆహారము స్వీకరించే ముందు పంచగవ్యము తీసుకోవాలి. (పాలు, పెరుగు, నెయ్యి, గోమూత్రము, పేడ )
తులసి ఆకులు, గంగాజలము కూడా కలుపవచ్చు.

-- వీలునిబట్టి, అవకాశమును బట్టి ధర్మ ప్రచారము కొరకు పాదయాత్ర కూడా చేయవచ్చు.

- పైన వర్ణించిన గాయత్రీ శక్తిధారల స్వరూప ధ్యానము చేస్తూ చేసే గాయత్రీ మంత్రజప అనుష్ఠానములు, సాధకునికి కోరిన ఫలితాలు సాధన తీవ్రతను బట్టి ఇస్తాయి.
- మనువు, శంఖి, భారద్వజ, వ్యాస, నారద, వశిష్ఠ, గౌతమ, ఉద్దాలక, దేవగురు బృహస్పతి, శృంగి, యాజ్ఞవల్క్యుడు, చరకుడు మొదలగు అనేక ఋషులు ఏక స్వరముతో గాయత్రీ మహిమను గానం చేసారు.

-- నేటి కాలపు అనేక మహాపురుషులు కూడ గాయత్రీ మంత్రం యొక్క సర్వతోముఖీ మహిమను గుర్తించారు.

-- గాంధీ, తిలక్, మదన మోహన మాలవ్య, రవీంద్రనాధ్ ఠాగూర్, యోగి అరవిందులు, శ్రీరామకృష్ణ పరమహంస, వివేకానందులు, ఆదిశంకరాచార్యులు, రామతీర్థ, రమణమహర్షి, టి. సుబ్బారావు, కరపాత్రి స్వామి, రాధాకృష్ణన్, దయానంద్, సర్వదానంద్, శ్రీనివాసన్ గాయత్రీ మంత్ర ఉపాసన అన్నిటి కంటే ముఖ్యమైనది అని తెలిపారు.

బ్రహ్మ, విష్ణు, శివ మొదలగు దేవతల అవతారముల ఉపాస్య శక్తి ఈ గాయత్రీ మంత్రమే.

పాత్రత పెంచుకోండి.

చేసిన ఉపాసన నిశ్చయముగా ఫలిస్తుంది.



## నవ్యయుగావతరణకు నవమ పుష్పము

# యజ్ఞ విధానము యొక్క వైజ్ఞానికత

❋✧❋

- సామాన్య స్థితిలో కంటే అగ్ని సంస్కారము పొందిన పదార్థము యొక్క ప్రభావము అనేక రెట్లు పెరుగుతుంది
- హవనములో మండించబడిన ఓషధుల పొగ వాతావరణ కాలుష్య నివారణను అధిక సమర్థవంతముగా చేయగలదు
- ధనాత్మక ఆవేశములు గల కణాలు ఆరోగ్యమును పాడుచేస్తాయి
  ఋణాత్మక ఆవేశములు గల కణాలు ఆరోగ్యమును మెరుగు పరుస్తాయి
- భారతీయ ఋషుల ప్రజ్ఞ ఈనాటి వైజ్ఞానికుల కంటె వేయి రెట్లు ఎక్కువ ప్రఖరమైనది
- రోగ నివారణలో సూక్ష్మీకృత ఔషది యొక్క ప్రభావము అత్యధికము
- హవనము ద్వారా ఉత్పత్తి అయిన వాయువు రోగ నివారకమే గాక
  రోగ నిరోధకముగా కూడ ఉపయోగపడుతుంది
- మానసిక రోగనివారణలో హవనమునకు అపూర్వ సామర్థ్యము కలదు
- యజ్ఞ భస్మము కూడ బహుమూల్య ఔషధమువలె ఉపయోగపడుతుంది
- విశిష్ట ప్రయోజనముల కొరకు విశిష్టమైన హవన సామాగ్రి నిర్ణయింపబడుతుంది
- యజ్ఞప్రక్రియలో పదార్థము యొక్క "కారణ శక్తి"ని ప్రోధి చేయుట వలన సాధకుని అంతఃకరణములో కోరుకొన్న మార్పులు తీసుకురాగలుగుతుంది
- మంత్రపూత పదార్థములో ఔషధీ ప్రభావము అనేక రెట్లు పెరుగుతుంది
- యజ్ఞ విధానములో మంత్రము, వేడి వల్ల ఆవిర్భవించే శ్రవణాతీత (అల్ట్రా సోనిక్) ధ్వనులు లాభదాయక సత్పరిమాణాలను ఇస్తాయి

❋✧❋

గాయత్రి ఉపాసనతో యజ్ఞము యొక్క అనివార్యత
శాస్త్రాలలో అడుగడుగునా ప్రతిపాదింపబడినది.

- మొదట ఇది శ్రద్ధకు సంబంధించిన విషయము అని అనుకొన్నప్పటికీ విజ్ఞానము ప్రగతి సాధించిన ఈ తరుణములో యజ్ఞము కూడ ఒక వైజ్ఞానిక ప్రయోగమే అని తెలియుచున్నది.
- కడుపులోనికి వెళ్ళిన పదార్థము కంటె, పదార్థము ద్వారా వాయుస్థితిలో ఏర్పడ్డ విక్షోభము ఎక్కువ హాని కలుగజేస్తుంది అని నేటి వైజ్ఞానికులు తెలుపుతున్నారు.

-- సామాన్య స్థితిలో పదార్థము అక్కడ ఉన్న వాతావరణములోని విద్యుత్ ప్రకంపనాల మీద ఎంతో కొంత ప్రభావం చూపుతుంది. అదే పదార్థము అగ్ని సంస్కారము పొందినపుడు వాతావరణములోని విద్యుత్ ప్రకంపనల మీద పదార్థము యొక్క ప్రభావము అనేక రెట్లు పెరుగుతుంది.

పొగాకు ఉపయోగించడంవల్ల కేన్సరు వంటి భయంకర రోగాలు వస్తాయి అనేది నిరూపించబడినది. ఈ దుర్వ్యసన వ్యాప్తిని ప్రభుత్వపు తీవ్రమైన తీర్మానములు ఆపలేకపోయినా, ప్రజలకు తెలియజేయుటకై ప్రాథమిక చర్యగా పొగాకును ఉపయోగించే ప్రతి వస్తువు యొక్క రేపర్ పైన "దాని సేవనము అనారోగ్యకరము అనే హెచ్చరిక వ్రాసితీరాలి" అనే చట్టము ఏర్పరిచినారు.

శోధ కర్తల ద్వారా పొగాకు వలన కేన్సరు ఏర్పడే విధానము గురించి జరిపిన ప్రయోగాలు కొన్ని కొత్త విషయాలు తెలుపుతున్నాయి.

- వారి ప్రకారము పొగాకులో ఉన్న రసాయనిక పదార్థముల కంటె ఎక్కువ హాని దాని పొగ వలన వాయుమండలములో ఏర్పడిన ధనాత్మక ఆవేశములను పీల్చుకొనుట వలన జరుగుతుంది.

-- పొగాకు వలన ఏర్పడిన పొగ నోటి ద్వారా బయటకు వదలివేసినప్పటికి,
దాని వలన శరీరములో ఉన్న వాయువు మీద ధనావేశాలు ఏర్పడుట వలన కేన్సరు వంటి భయంకర రోగాలు వస్తున్నాయని తెలుసుకొన్నారు.

-- బయటకు వదలిన పొగ కూడ తనలోని వేడి మరియు విష పదార్థాల వలన వాతావరణములో ఏర్పరిచే విద్యుదీకరణ వలన ఆ గాలిని పీల్చుకొన్న వారిలో భయంకరమైన మార్పులు ఉత్పన్నమవుతాయి.

పొగాకు కాల్చే వారి దగ్గర కూర్చున్న వారికి కూడ హాని జరుగుతుంది.

ఎవరైన స్వయముగా హాని పొందితే అది వారి ఇష్టము.
కాని ఇతరులకు హాని కలుగజేయుట ఒక అనైతిక సమాజ విరుద్ధమైన కార్యమే.

ప్రపంచములో పెరుగుచున్న యాంత్రీకరణ వలన వాయు మండలములోని వాతావరణము విషాక్తము అగుచుండుట వలన ప్రపంచములోని అనేక ప్రముఖ నగరాలలో వాయు ప్రదూషణము మీద అంకుశము ఏర్పరచడానికి అనేక ప్రయత్నాలు జరుగుచున్నాయి.

ఈ దిశలో సరియైన ప్రయత్నములు చేయకపోతే, కాలిఫోర్నియాలోని ఆరోగ్య సంస్థ నిర్దేశకుడైన డా॥ రాబర్ట్ ఇ. కేరోవ్ ప్రకారము రాబోయే కొన్ని సంవత్సరములలో అమెరికాలోని ప్రతివ్యక్తి హృదయ రోగగ్రస్తుడైనా లేక విక్షిప్తుడైన అవుతాడని తెలుపుచున్నారు. ప్రస్తుతము అమెరికాలో వాతావరణ కాలుష్య నివారణకు ప్రతి సంవత్సరము 120 కోట్ల డాలర్లు ఖర్చు పెట్టుచున్నారు.

అయినప్పటికి కాలిఫోర్నియాలోని కృషి విభాగాధ్యక్షుడు డా॥ పి. ఓస్టర్లి యొక్క భవిష్యవాణి ప్రకారము వాయు ప్రదూషణ నివారణకు ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రదూషణ పెరిగే రేటు ఎంత ఎక్కువగా ఉన్నదంటే, త్వరలోనే ఉదయమున వినిపించే పక్షుల కిల కిల రావములు ఇక వినిపించవు.

ఎందువల్లననగా కిలకిలరావములకు అవి ఎక్కువ గాలి పీల్చుకోవాలి.
కాని వాయు ప్రదూషణవల్ల పక్షులకు సామాన్యముగా గాలి పీల్చుకొనుటయే కష్టమవుతుంది.

- ఈ ప్రమాదాలన్నీ నియంత్రణలోనికి రావడానికి ఈనాడు ప్రపంచమంతా ఇండస్ట్రియలైజేషన్ పేరుతో వాతావరణములో నింపబడుచున్న పొగ యొక్క దుష్ప్రభావాలను ఆకాశములోనే నష్ట పరచగలిగే ప్రణాళిక ఉపయోగించాలి.
- -- ఆకాశములో పరిశుద్ధత తీసుకురావడానికి భారతీయ యజ్ఞ విధానము మీద పరిశోధనలుచేసి, దానిలో అవసరమైన మార్పులు చేసి, విస్తృతమైన ప్రచారములోనికి తీసుకురావాలి.

"ఇనుమును ఇనుముతోనే కోయాలి". తుపాకి చేతిలో ఉన్న వానిని ఎదిరించవలసి వస్తే మన చేతిలో కూడ తుపాకి ఉండాలి. బందిపోటును ఎదుర్కొనడానికి అతనికిలాగే శస్త్రములను ప్రయోగించగలిగే కండలతో ఉండే, లోయలలో సంచరించగలిగే సిపాయిలు అవసరమవుతారు.

- అదే విధముగా హవనములో మండించబడిన ఓషధుల పొగ వాతావరణములో సంవ్యాప్తమై ఉన్న విషపూరిత పొగను నష్టపరచి వనస్పతులను, పశు పక్ష్యాదులకు, మానవకోటికి నూతన ప్రాణ సంచారము చేయగలదు.
- ఫ్రాన్సు విజ్ఞానవేత్త కెల్‌బర్వ్ ప్రకారము బెల్లము లేక శుభ్రము చేయని చక్కెర వలన ఏర్పడిన ధూమము వాయువును శుద్ధి చేసే విలక్షణ శక్తి గలది.

- మసూచికి టీకా కనిపెట్టిన శాస్త్రజ్ఞుడు డా॥ హాఫ్కిన్ ప్రకారము నెయ్యి మండించడం వలన ఏర్పడిన పొగకి రోగ కీటాణువులను నాశనము చేసే అద్భుతమైన లక్షణాలు ఉన్నాయి.
- -- డా॥ ట్రైవిట్ ప్రకారము కిస్మిస్, ఎండు ద్రాక్ష, ఎండిన ఫలముల వలన ఏర్పడిన పొగ టైఫాయిడ్ కీటాణువులను నశింపజేయగలదు.
- -- జాజికాయను మండించుటవలన వచ్చిన పొగ కార్బన్ యొక్క పొగ కణములలో దూరి దానిని పరిశుద్ధ తత్వములోనికి మార్చగలిగే సామర్థ్యము కలదిగా గుర్తించారు.
- శ్వాసలో ఆరోగ్యము కలుగజేసే లక్షణము కేవలము గాలిలోని ఆక్సిజన్ వలన సంభవం కాదు.
- -- వాయువులో ఉండే ధూళి కణముల మీద "ఋణాత్మక విద్యుదావేశము" ఉండుట కూడ చాల ముఖ్యము.

వాయువులో అతి చిన్న ధూళికణములు వుండుట సర్వ విదితమే.
వీటిలోని చాల ఎక్కువ సంఖ్యలోని కణాల మీద విద్యుదావేశాలు వుంటాయి.
ఈ ఆవేశ యుక్త కణాలను "అయానులు" అంటారు.

- ధనాత్మక ఆవేశములు ఆరోగ్యమును పాడుచేస్తాయి.
ఋణాత్మక ఆవేశములు గల కణాలు ఆరోగ్యమును మెరుగు పరుస్తాయి.
- ఏ విధంగా అయితే ఆరోగ్యకరమైన జల-వాయువులు శరీర ఆరోగ్యానికి అవసరమో, అదే విధంగా ఈనాడు విశేషజ్ఞులు ఋణాత్మక ఆవేశముగల వాయువు ఉన్నచోట ఆరోగ్యము కొరకు, జీవించమని సలహా ఇస్తున్నారు.
- -- అయానిక్ థెరపీ ద్వారా వాయు మండలములోని ధూళి కణాల మీద ఋణావేశమును పెంచి, శ్వాస సంబంధ రోగములలో అద్భుతమైన ఫలితాలు పొందుతున్నారు.
- మందు మాత్ర రూపములో గాని చూర్ణముగా గాని ఇచ్చుట కంటె ఇంజక్షను ద్వారా రక్తములోనికి తిన్నగా ఇచ్చుట ఎక్కువ ప్రయోజనకారి అని తెలుసుకొన్నారు.
- -- ఎందువల్లనంటె, కడుపులోని విభిన్న రసముల ప్రభావము ఔషధి మీద పడకుండా అది తిన్నగా రక్తములోనే కలుస్తుంది.
- శ్రీ ఇంజక్షనుల కంటె ఎక్కువ శక్తివంతమైన విధానము శ్వాస ద్వారా శరీరములో ప్రవేశపెట్టుట.
- -- యజ్ఞ విజ్ఞానము యొక్క మొత్తము ఆధారము ఈ తథ్యము మీదనే ఆధారపడి ఉన్నది.
- భారతీయ ఋషుల ప్రజ్ఞ ఈనాటి వైజ్ఞానికుల కంటె వేయిరెట్లు ఎక్కువ ప్రఖరమైనది.
- -- వారు విభిన్న ప్రయోజనముల కొరకు విభిన్న యజ్ఞముల రచన చేసినారు.

## శాస్త్రములలో, పురాణాలలో యజ్ఞముల విశిష్ఠత

"సుఖ శాంతి కోరుకునే ఏ వ్యక్తి కూడ యజ్ఞములను పరిత్యజించ కూడదు.
యజ్ఞమును వదలిన వారిని యజ్ఞరూపుడైన పరమాత్మ కూడ పరిత్యజిస్తాడు.
అందరి ఉన్నతి కొరకు యజ్ఞములలో ఆహుతులు ఇవ్వబడతాయి.
ఈ విధముగా చేయనివాడు రాక్షసుడే".

-- యజుర్వేదము 2/3

"యజ్ఞము చేసేవారికి గ్రహపీడ, బంధునాశనము, ధనక్షయము, పాపము, రోగము, బంధనము మొదలగు కష్టములు రావు. యజ్ఞఫలము అనంతము".

-- కోటి హోమ పద్ధతి.

"రోగి తన జీవన శక్తిని పూర్తిగా కోల్పోయినప్పటికి, ఏ విధమైన ఆశలేనిస్థితికి చేరుకున్నప్పటికి, మృత్యువు ఆసన్నమైనప్పటికి, యజ్ఞము అతనిని మృత్యువు నుండి కాపాడి, వంద సంవత్సరములు జీవించుటకు అవసరమైన శక్తిని ఇస్తుంది.

-- అధర్వవేదము 3/11/2

"రాజ యక్ష్మ (టీ.బి) వంటి రోగములను యజ్ఞ విధానము ద్వారా నష్టము చేయవచ్చును.
రోగ ముక్తులవదలచినవారు వేదవిహిత యజ్ఞమును ఆశ్రయించండి".

-- -- చరక సంహిత 8/122

ఓ యజ్ఞమా ! నీవు సుఖ ప్రదాతవు. ఆశ్రయించదగిన వాడవు. నీ వల్ల రోగములు తగ్గుతాయి. రోగ కీటాణువులు నశిస్తాయి. నీవు పృథ్వికి చర్మమువలె రక్షకుడవు. నీవు అందమైన ఆకుపచ్చని వన మూలికలతో ఆచ్ఛాదితమైన పర్వతానివి. ఈ సువిస్తృతమైన ఆకాశములో నీటితో నిండి వర్షించడాన్కి తయారుగా ఉన్న మేఘానివి."

-- యజుర్వేదం 1/14

ఈ విధముగా అనేక విధములుగా యజ్ఞ ప్రాశస్తి మన ఋషుల ద్వారా కీర్తించబడినది.

## ఆరోగ్యము మీద అగ్నిహోత్రము యొక్క ప్రభావము

- రోగ నివారణలో సూక్ష్మీకృత ఔషధి యొక్క ప్రభావము అత్యధికము.
- మిరపకాయలను నూరి నోటిలో వేసుకొనిన ఒకరికి మాత్రమే ప్రభావము కన్పిస్తుంది.
- దానిని రోటిలో వేసి దంచితే, దగ్గరలో ఉన్న కొంత మంది వ్యక్తుల మీద దాని ఘాటు యొక్క ప్రభావము కనిపిస్తుంది.

-- కాని దానిని అగ్నిలో ఆహుతిగా వేస్తే, దాని ప్రభావము చాల దూరము వరకు అనేక మందిలో దగ్గు, తుమ్ములుగా కన్పిస్తుంది.

❂ దీనిని బట్టి నిస్సందేహముగా పదార్థమును ఎంత సూక్ష్మీకృతము చేస్తామో,
దాని ప్రభావము అంత వ్యాపకమయి, ఎక్కువ శక్తివంతము అవుతుంది.

ఔషధులలో కూడ ఈ ప్రభావము గుర్తించవచ్చును.

❂ హవన విధానము ద్వారా ఔషధములను వాయుస్థితి లోనికి మార్చటం వలన దానికి రోగ నివారణ చేసే అద్భుత సామర్థ్యము లభించుచున్నది.

అనారోగ్య స్థితితో ఉన్న దుర్బల శరీరము పౌష్టిక ఆహారము కోరుకొన్నప్పటికి దానిని జీర్ణించు కొనలేదు. కాని ఎండిన ఫలములు మొదలగు పదార్థములను తద్వారా పుష్టికర ఆహారాన్ని నాశిక ద్వారా లేక రోమకూపముల ద్వారా శరీరములో సులభముగా చొప్పించగలము.

❂ హవనము ద్వారా ఉత్పత్తి అయిన వాయువు రోగ నివారకమే గాక
రోగ నిరోధకముగా కూడ ఉపయోగపడుతుంది.

ఎల్లోపతి వైద్య విధానములో రోగ నివారణకు వేరు వేరు టీకాలు వేయించుకొనవలసి వస్తుంది. కాని హవనము ద్వారా ఉత్పత్తి అయిన వాయువు అన్ని రోగాలను నివారించగలదు.

❂ హవనము శారీరక రోగములనే గాక,
మానసిక రోగనివారణలో కూడ అపూర్వ సామర్థ్యము కలదిగా నిరూపించబడినది.

-- మానసిక ఉద్వేగము, ఆవేశాలు, అవిశ్వాసము, నిరాశ, బద్ధకము, మతిమరపు వంటి అనేక మానసిక వికారాలను హవనము నివారించగలదు.

శ్రీ ఈ విధానములో హవనము యొక్క సుగంధముతో పాటు దివ్య వేదమంత్రముల ప్రకంపనలు మస్తిష్కములోని మర్మ స్థలాలను ప్రభావితము చేస్తాయి.

-- అందు వలననే భారతీయ సంస్కృతిలో పుట్టిన దగ్గర నుండి మృత్యువు వరకు జరుపబడే షోడశ సంస్కారాలు హవన విధానముతో కలుపబడినాయి.

❂ సూక్ష్మీకరణ ద్వారా పదార్థము యొక్క శక్తి విస్తారమును హోమియోపతిలోని పొటన్సి విస్తార సిద్ధాంతము ద్వారా చాల స్పష్టముగా తెలుసుకొనవచ్చు.

సూక్ష్మము యొక్క తనదైన ఒక స్వతంత్ర్య సిద్ధాంతము, దర్శనము ఉన్నది.

❂ పరమాణువు యొక్క స్థూల కణము ఎంత అనంతమైన శక్తిని తనలో దాచుకొని ఉన్నదో పరమాణు విస్ఫోటన ప్రయోగాలు తెలుపుతున్నాయి.

ి హవనము ద్వారా ఉత్పత్తి అయిన వాయువే కాకుండా
యజ్ఞ భస్మము కూడ బహుమూల్య ఔషధమువలె ఉపయోగపడుతుంది.

## యజ్ఞోపచారములో స్వాస్థ్య సంరక్షణ ప్రక్రియలు

సాధారణ హవన విధి అందరికి ఉపయోగకారే.
హవనములో ఎంత తక్కువ వస్త్రములను ధరించి కూర్చున్న అంత మంచిది.

విశిష్ట ప్రయోజనముల కొరకు విశిష్టమైన హవన సామాగ్రి లేక హవిష్యము నిర్ణయించుకోవాలి.
హవిష్యము 3 భాగాలుగా విభజింపబడుతుంది.

① ఔషధుల సమ్మిశ్రణ :
దీనికి ఆధారము చిరకాలము నుండి చికిత్సకుల ద్వారా చేయబడిన రసాయన విశ్లేషణే.
ఈ సమ్మిశ్రణలో ఒకదాని ప్రభావము ఇంకొకటి ప్రోధిచేసే పదార్థములనే వాడాలి.

② సమిధలు : ఒక విధముగా ఇది కూడ హవిష్యమే.
ఏ చెట్టు పడితే ఆ చెట్టు యొక్క కాష్టమును సమిధగా ఉపయోగించకూడదు.

③ పూర్ణాహుతి : ఇది మరల మూడు భాగాలుగా విభక్తమై వుంటుంది.

(ఎ) స్విష్టకృత హోమము : ఇందులో తీపి పదార్థము హవనము చేయబడుతుంది.
సాధారణముగా పటిక బెల్లము. బెల్లము, మిఠాయిలు దీనికి ఉపయోగిస్తారు.
విశేష అవసరాలకు క్షీరాన్నము మొదలగునవి ఉపయోగిస్తారు.

(బి) పూర్ణాహుతి : దీనిలో ఫలములు హోమము చేస్తారు.
సాధారణముగా కొబ్బరి, వక్కను ఉపయోగిస్తారు. అవసరాన్ని బట్టి సమిధల నిర్ధారణ వలెనె పూర్ణాహుతి కొరకు ఫలములను అతి జాగరూకతతో ఎంచుకోవాలి.

(సి) వసోధార : దీనిలో నేతిని ఎక్కువగా వేస్తారు. దీని ద్వారా కుండములో హవనము కాకుండా మిగిలిపోయిన హవిష్యము పూర్తిగా వాయు భూతమగుటకు ఉపయోగపడుతుంది.

రోగనిరోధక సామాగ్రి సమిధ, హవన సామాగ్రిగా ఉపయోగపడితే,
స్విష్టకృత హోమములోని శర్కరాయుక్త అన్నము, పూర్ణాహుతిలోని కాష్టవర్గ అన్నము,
వసోధారలోని ఘృతవర్గ పదార్థములు పోషక తత్వముల వృద్ధికి ఉపయోగపడతాయి.

యజ్ఞావశిష్టములను అనేక రకములుగా ఉపయోగించుకుంటారు.

సాధారణముగా యజ్ఞశాల మీద ఆచ్ఛాదన ఉంటుంది. దీని వలన హవనము చేసేవారికి ఎక్కువ సేపు యజ్ఞీయ వాతావరణములో ఉండుట జరుగుతుంది.

- కాని నలువైపులా ఉన్ముక్త వాతావరణము ఉండాలి.
  లేనిచో యజ్ఞము లోకోపయోగకరమైన పవిత్ర కర్మ కానేరదు.

  పైన తెల్పబడినదంతయు యజ్ఞము యొక్క భౌతికమైన వివేచన.
  ఇంతకంటె ఎక్కువ ప్రభావము సూక్ష్మ కారణ స్థాయిలలో ఉంటుంది.

- యజ్ఞప్రక్రియలో పదార్థము యొక్క "కారణ శక్తి"ని ప్రోధి చేస్తారు.
  అప్పుడు మాత్రమే అది యాజకుని (యజ్ఞము చేయువాని) యొక్క కారణ శరీరములో, అంతఃకరణములో కోరుకొన్న మార్పులు తీసుకురాగల్గుతుంది. ఇటువంటి ప్రయత్నములు చేయనిచో అగ్నిహోత్రము తన ప్రభావము బాష్పీకరణ స్థాయిలోనే చూపించగలదు.

కారణ శక్తి ఉత్పాదన, అభివర్ధన కొరకు మంత్ర విజ్ఞానాన్ని ఆశ్రయిస్తారు. ఉద్గాతా, అధ్వర్యులు, నిర్ధారించబడిన విధి విధాన స్వరమును సక్రముగా పాటింపబడేటట్లు చేస్తారు.

ఉచ్ఛస్థరీయ విధానాలలో "శబ్దము", ఆలోచనలను ఇచ్చిపుచ్చుకొనుటకు మాత్రమే కాక, సృజనాత్మక మహాశక్తిగా ఉపయోగపడుతుంది.

- మంత్రపూత పదార్థములో ఔషధీ ప్రభావము అనేక రెట్లు పెరుగుతుంది.

**అగ్ని హోత్రములో వేడి, ధ్వని శక్తుల సూక్ష్మ ప్రయోగము**

స్థూల దృష్టికి హవనము వాయువును శోధించి రోగనివారణ చేయగలిగే ధార్మిక కర్మకాండగా కనిపిస్తుంది. దీని ద్వారా దేవతలను ప్రసన్నం చేసుకొని వరదానాలు కూడ పొందవచ్చు.

యజ్ఞ విధానము యొక్క వైజ్ఞానిక పక్షము ఇంకా ప్రామాణికతను పొందలేదు. అయినా ప్రస్తుతము లభించే ఆధారాలతో ప్రయోగ పరిశోధనలు చేసి హవనమును విశుద్ధ వైజ్ఞానిక విధానముగా నిరూపించవచ్చు.

- హవనములో ధ్వని, వేడి శక్తిధారల ఉచ్చస్తరీయ ఉపయోగకరమైన సమన్వయము చేయబడినది.
  మంత్రోచ్చారణలో విజ్ఞానము యొక్క రహస్యమయ సిద్ధాంతముల సమావేశము ఉన్నది.
  అగ్నిహోత్ర ప్రక్రియ 'వేడి' శక్తి యొక్క విశిష్ట ప్రయోగము.

మిగతా జంతువులవలె కాక, మనిషి కంఠంతో అనేక ధ్వనులు ఉత్పన్నము చేసి, ఆలోచనలను ఇచ్చి పుచ్చుకొనగలడు. తనలోని భావములను వ్యక్తపరచగలడు.

బాహ్య వస్తువులను ఉపయోగించి సంగీతమును సృష్టించగలడు.

- శ్రవణాతీత (అల్ట్రాసోనిక్) ధ్వనులను శరీరములో ప్రవేశపెట్టి చికిత్సకులు రోగ నిర్ధారణలో అపూర్వ ఫలితాలను సాధిస్తున్నారు.

- యజ్ఞ విధానములో మంత్రము, వేడి వల్ల ఆవిర్భవించే శ్రవణాతీత ధ్వనులు లాభదాయక సత్పరిమాణాలను ఇస్తాయి.

**యజ్ఞానుష్ఠానముల ద్వారా విభిన్న ప్రయోజనముల పూర్తి**

శ్రీ భారతీయ ప్రాచీన విజ్ఞానములో అభిరుచి గలవారు
యజ్ఞము యొక్క రహస్యమయ విధానాలను పరిశోధించాలి.

దిగువన కొన్ని సంకేతములు ఇవ్వబడ్డాయి.

- ఘృత సిక్త మధువు యొక్క హవనము అన్ని దుఃఖములను, వ్యాధులను దూరం చేస్తుంది.
- -- నువ్వులతో హవనము వైభవమును ఇస్తుంది.
- -- సహస్ర ఆహుతులు ధన వైభవమును పెంపొందిస్తే,
  శత ఆహుతులు వ్యాధి నివారణ చేస్తాయి.
- -- పెరుగు హవనం రాజులకు పుష్టి, సహస్ర పరమాన్న ఆహుతుల ద్వారా జ్వర నివారణ చేస్తుంది.
- -- కుష్టు నివారణకు తేనే కలిపిన బియ్యం రోజుకు వేయి చొప్పున నియమ పూర్వకంగా 6 నెలలు చెయ్యాలి.
- -- లక్ష్మీ- సంపత్తి కొరకు సోమవారం ఘృతాన్నము,
- -- కాలదోషము, రోగ శాంతి కొరకు 4 శేర్ల మినపప్పు మరియు పెసరతో హవనము చేయాలి.
- -- సోమ, బుధ, గురు, శుక్రవారము దధి అన్నంతో విష్ణువునకు ఇచ్చే ఆహుతులతో పుత్రులు, స్త్రీలు, మిత్రులు పరిపుష్టులవుతారు.
- -- వటవృక్ష సమిధలు మృత్యువును నివారిస్తాయి.
- -- పాలలో ముంచిన మామిడి ఆకులు జ్వరమును తగ్గిస్తాయి.

యజ్ఞ విధానమును అయుర్వేదముతో కలిపి
ప్రయోగ పరీక్షణ చేయవలసిన అవసరం చాల ఉంది.



నవ్యయుగావతరణకు దశమ పుష్పము

# గాయత్రి విద్య మరియు మేధా యజ్ఞములు

❋✧❋

- ఆకాశములో పృథ్వి మీద కంటె అనంత రెట్ల పదార్థములు ఉన్నవి
- వాయుమండలములోని సూక్ష్మ ప్రాణములు అగ్ని ద్వారా జల, పృథ్వి రూపములు ధరించి అభీష్ట ఫలితాలను ఇస్తాయి
- యజ్ఞ శబ్దము యొక్క అర్థము "దేవశక్తుల పూజ, సంగతీకరణము మరియు దానము"
- జ్ఞాన రూపుడైన బ్రహ్మాగ్నిలో కర్మ బంధములను ఆహుతిగా వేయుట - "బ్రహ్మ యజ్ఞము"
- శారీరిక కష్టములను సహిస్తూ తితీక్ష ద్వారా ద్వందములను దాటుట - "తపో యజ్ఞము"
- సద్ గ్రంథముల ద్వారా, సత్సంగము ద్వారా చింతన మనన ద్వారా ఆత్మ జ్ఞానము సంపాదించుకొనుట - "స్వాధ్యాయ యజ్ఞము"
- భోజనములో పవిత్రతను, ఉత్కృష్టతను సాధించుట - "ఆహార యజ్ఞము"
- ఈనాడు ప్రతి వస్తువును జడ జగత్తులో భౌతిక పరమాణువులలో వెతుక్కొని పొందుతున్నట్లే, పూర్వకాలము ప్రతీదీ ఆత్మిక జగత్తులో అన్వేషణ చేసేవారు
- మన ఆలోచనలు, సంకల్పములు కూడా పదార్థములే
  వీటిని ఉపయోగించుకుని ఒక విశిష్ట అయస్కాంత శక్తిని ఉత్పన్నము చేయవచ్చు
- గాయత్రి - జ్ఞాన రూపిణి అయితే, యజ్ఞము - విజ్ఞానమునకు ప్రతీక
- నాలుగు రకముల మేధా యజ్ఞములు -
  1) సర్వమేధము 2) నరమేధము 3) గోమేధము 4) అశ్వమేధము

❋✧❋



ఋగ్వేదము యొక్క మొదటి ఋచాని ఉపయోగించి ఏ రోజు మానవుడు అగ్నిని ప్రజ్వలించ గలిగాడో, ఆ రోజు నుంచే యజ్ఞము సంసారము యొక్క అత్యంత ప్రభావమును చూపించగలిగే విధానము అయినది.

ॐ కాంతి మరియు వేడి యొక్క స్వేచ్ఛా నియంత్రణ ఎవరికి లభిస్తుందో, వానిని ఎవరు ఎదురించ గలరు?

❁ ఆకాశములో పృథ్వి మీద ఉన్న అన్ని పదార్థముల పరిమాణము కంటె అనంత రెట్ల పదార్థములు ఉన్నవి.

-- వాయు మండలములో అనేక రకముల సిద్ధులు, సమృద్ధులు, సుఖ సంపత్తులు, సంయమము, సదాచారము మొదలగునవి ప్రాణ స్వరూపముగా విద్యమానమై ఉంటాయి.

❁ ఈ సూక్ష్మ ప్రాణములే అగ్ని ద్వారా జల, పృథ్వి రూపములు ధరించి అభీష్టఫలితాలను ఇస్తాయి.

❁ దీనికి వ్యతిరేకంగా పరిశుద్ధమైన, ఉచితమైన స్థూల ద్రవ్యమును అగ్నిలో ఆహుతిగా వేసి వాయు స్థితిలోనికి పరివర్తనము కావించి, వాతావరణములో వాంఛితములను తీర్చగలిగే ప్రాణ శక్తిని అభివృద్ధి చేయవచ్చును.

-- ఈ విధంగా హవన విధానము వల్ల సూక్ష్మ వాతావరణం నుంచి కావలసినది పొందుటకు లేక అనుకూల వాతావరణము నిర్మించుటకు అవసరమయ్యే స్థూల పదార్థములను హవిష్యముగా వేసి సూక్ష్మ వాతావరణము లేక ప్రాణశక్తిని నిర్మించవచ్చు.

పృథ్వి యొక్క తన్మాత్ర గంధము.

❁ పృథ్వి నిరంతరం వాయువుల నుంచి గంధములను శోషించి వాయువును గంధరహితంగా చేస్తుంది.

పృథ్వీ తత్వము యొక్క వికార స్వరూపములైన పశు, మనుష్య, వృక్షాదులు కూడా చంచలమైన వాయువు నుంచి గంధమును పీల్చుకుంటూ ఉంటాయి.

సుగంధిత వాయువు కొంత దూరం ప్రవహించాక గంధరహితము అయిపోతుంది.

❁ అందువల్ల హవనములో కావలసిన ఫలితాల కొరకు బీజ రూపములుగా ఏర్పడిన భాష్పము, పొగ మరియు గంధమును యజ్ఞ స్థలములో వున్న పృథ్వి శోషణ చేసుకుంటుంది. తిరిగి మరలా అక్కడ కోరుకున్న అన్నము, ఫలము, దుగ్ధము (పాలు) సుఖములను ఉత్పత్తి చేస్తుంది.

యజ్ఞముల ద్వారా దేవతత్వముల పరిపుష్టి జరుగుతుంది.

యజ్ఞముల మహిమ గీతలోనూ, వేదాలలోనూ, ఉపనిషత్తులలోనూ, పురాణములలోనూ, భాగవతములోనూ చాలా విశదముగా చెప్పబడ్డాయి.

**యజ్ఞ శబ్దము యొక్క అర్థము**

యజ్ఞ శబ్దము "యజ్" ధాతువుతో నిర్మించబడినది.

❁ దీని అర్థము "దేవశక్తుల పూజ, సంగతీకరణము మరియు దానము".

మనిషి యొక్క శక్తి, అతనికి అందుబాటులో వున్న పరిస్థితులు చాలా సీమితమైనవి.
స్థూల విధానముల ద్వారా అతను దేవ శక్తులతో సబంధము పెట్టుకొనలేడు.

❁ అందువల్ల తత్త్వవేత్తలు దేవతా శక్తులతో సంబంధము పెట్టుకొనుటకు యజ్ఞ విధానాన్ని ఆవిష్కరించారు.

❁ వేద మంత్రముల ఉచ్చారణతో పాటు అగ్నిలో ఆహుతులు వేస్తారు.
శబ్దశక్తి భావనలతో పాటు పదార్థము సూక్ష్మ రూపము చెంది ఊర్ధ్వ లోకములకు వెళుతుంది.

-- అందుకే అగ్నిని 'హుతవాహ' అనగా ఆహుతికి వాహనముగా వుండువాడు అని అంటారు.
మంత్రము ఏ దేవతా శక్తికి ప్రేరణ నిచ్చుచున్నదో,
అగ్ని ఆ అహుతిని ఆ దేవత వరకూ తీసుకొని వెళతాడు.

పైన చెప్పబడిన యజ్ఞార్థములను నేటి పరిస్థితులకు సమన్వయము చేసుకోవాలి.

① దేవ పూజనము : ప్రపంచములో దేవతాశక్తులు, అసురీ శక్తులు, రెండూ పనిచేస్తుంటాయి. వానిలో దేవత్వము సత్ గుణము, న్యాయము, ధర్మ పక్షమునకు సహాయము చేయ్యాలి.

-- మనము వేసే ప్రతి అడుగు ఆ దిశలోనే పడాలి. రాక్షసత్వమునకు విరోధము ప్రకటించాలి. యజ్ఞములో శ్రద్ధ ఉన్న వారు దేవతాశక్తులను ప్రోధి చేసుకోవాలి.

② సంగతీకరణము : ప్రపంచములో ఇప్పటికే ఈర్ష్యాద్వేషములు చాలా ఎక్కువయిపోయి, వేర్పాటు ధోరణులు పెరుగుతున్నాయి. అటువంటి వాటికి చేయూత నివ్వక కలసి మెలసి పరస్పర ప్రేమమయ ఆత్మీయ వాతావరణములో నివసించటానకి తగిన ప్రయత్నాలు చెయ్యాలి.

-- ఒకరికొకరు సహాయము, సేవ చేసుకుంటూ ఉదారంగా జీవించాలి.

③ దానము : భగవంతుడు మనకు ఇచ్చినది ఒంటరిగా అనుభవించమని కాదు.

-- సరోవరాలు, నదులు, వృక్షములు, పుష్పములు, ఆవులు, గుల్మములు మొదలగునవి అన్నీ తమ సామర్థ్యానుసారము ఇతరులకు ఇస్తాయి.

-- వ్యక్తి యొక్క బలము, బుద్ధి, విద్య, ధనము, వైభవము, ఐశ్వర్యము, పలుకుబడి మొదలగు వాటినన్నిటినీ తనకంటే క్రింది స్థాయిలో ఉన్నవారిని పైకి తీసుకురావటానికి ఉపయోగించాలి.

-- వ్యక్తిగత అవసరములను తగ్గించుకొని పరిపూర్ణ శ్రమతో మనస్సును వశం చేసుకుని తన కుటుంబ, మానసిక శారీరక, బౌద్ధిక, అత్మిక శక్తులను పెంచుకోవాలి.

-- ఈ పెంపుదల తన వారికి బాధ్యతా రహితముగా జీవించుటకు వారసత్వముగా ఇవ్వకుండా, తన సంపద మొత్తమునకు ప్రపంచములో సద్గుణములు, సదాలోచనలు, సద్భావనలు, సుఖ శాంతులను పెంపొందించుటయే లక్ష్యము కావాలి.

యజ్ఞము యొక్క సందేశము, ఉద్దేశ్యము ఈ మూడు భావనలే.

1) దేవపూజనము 2) సంగతీ కరణము 3) దానము.

భగవద్గీత నాలుగవ అధ్యాయములో చర్చించబడిన అనేక యజ్ఞములను పైన చెప్పిన భావనలను బట్టి సులభంగా అర్థము చేసుకొనగలము.

1) యోగుల దైవయజ్ఞము : సూర్యుడు, అగ్ని మొదలగు దేవతలతో తన ఇంద్రియముల సంబంధమును తెలుసుకుని శక్తిని అభివృద్ధి చేసుకొనుట.

2) బ్రహ్మ యజ్ఞము : జ్ఞాన రూపుడైన బ్రహ్మాగ్నిలో కర్మ బంధములను ఆహుతిగా వేయుట.

3) సంయమ యజ్ఞము : సంయమనము అనే తపో అగ్నిలో ఇంద్రియ వికారములను మండించుట.

4) ఇంద్రియ యజ్ఞము : మర్యాదిత సీమను ఉల్లంఘించకుండా ఇంద్రియ శక్తులను ఉపయోగించు కుంటూ వాటి శక్తి యొక్క సదుపయోగము చేయుట.

5) ఆత్మ యజ్ఞము : ఆత్మరూపి అగ్నిలో ప్రాణముల గతి విధిని ఉత్సర్గము చేయుట.

6) ద్రవ్య యజ్ఞము : తన భౌతిక సంపదలను సత్కర్మలలో వినియోగించుట.

7) తపో యజ్ఞము : శారిరిక కష్టములను సహిస్తూ తితీక్ష ద్వారా ద్వంద్వములను దాటుట.

8) యోగ యజ్ఞము : యోగాభ్యాసము ద్వారా ఆత్మ వికాసము చేసికొనుట.

9) స్వాధ్యాయ యజ్ఞము : సద్గ్రంథముల ద్వారా, సత్సంగము ద్వారా చింతన మనన ద్వారా ఆత్మ జ్ఞానము సంపాదించుకొనుట.

10) జ్ఞాన యజ్ఞము : సద్జ్ఞానమును అభివృద్ధి చేసుకొనుట.

11) ప్రాణయజ్ఞము : అపానములో ప్రాణమును లయము చేయుట, ప్రాణములో అపానమును సమర్పించుట. ఈ గతులను సంతులము చేయుటకు కుంభకము అభ్యసించుట.

12) ఆహార యజ్ఞము : భోజనములో పవిత్రతను, ఉత్కృష్టతను సాధించుట.

❁ 1) పరిష్కృత వ్యక్తిత్వము లేక దైవీ సద్గుణముల పెంపుదల,

2) సంఘబద్ధమైన పరస్పరమూ సహకరించుకునే సంఘటన,

3) ఉదార సహాయత ఇవ్వగలిగే దాన ప్రవృత్తి అనే మూడింటి కలయికే "యజ్ఞము".

యజ్ఞములో ఉపయోగించే యజ్ఞాగ్నికి అనేక విశేష లక్షణాలు ఉన్నాయి.

① శిరస్సును ఎప్పుడూ ఉన్నతంగా ఉంచుకొనుట.
ఎంత తీవ్ర వత్తిడి వచ్చినా శిరస్సును వంచకుండా ఉండుట.

② సంపర్కములో వచ్చిన వారిని తనకి సమతుల్యులుగా చేయుట.

③ తను పొందిన దానిని సంచయము చేయకుండా విశ్వము అంతటా పంచిపెట్టుట.

④ తనలోని ఉత్సాహము యొక్క వేడి, కాంతి తగ్గకుండా చూచుకొనుట

⑤ తన సామర్థ్యానుసారము లోకహితము కోసము పాటుపడుట.

యజ్ఞ ప్రక్రియలో ముఖ్యమైన ప్రభావము "పర్జన్య వర్షణ".

❁ పర్జన్యము యొక్క స్థూల అర్థము మేఘము.
సూక్ష్మ అర్థము ప్రాణ వర్షణ.

-- ఎప్పుడు దుర్భిక్ష నివారణ కొరకు విశిష్ట యజ్ఞ ప్రయోగాలు జరుగుతాయో, మొదట ఆకాశములో ప్రాణతత్వము (పర్జన్యము) ప్రోధి చెంది, ఆ తరువాత వాయువు, మేఘముల ద్వారా పృథ్వీ మీద వర్షిస్తుంది.

❁ యజ్ఞము ద్వారా వాతావరణములోని వాయువు ఎలాగ పరిష్కరింపబడుతుందో,
అలాగే సూక్ష్మ వాతావరణములో కూడా ఉత్కృష్టత పెరిగి,
లోక ఆలోచనా ప్రవాహదిశను ఉపయుక్త దిశలోకి మార్చగలుగుతుంది.

## గాయత్రి మరియు యజ్ఞము యొక్క సంబంధము

భారతదేశపు నిద్రాణమై ఉన్న అంతరాత్మను మేల్కొలుపుటకు జ్ఞానము, విజ్ఞానము రెండూ అవసరమే. ఆత్మిక, భౌతిక క్షేత్రాలలో సంతులిత ఉన్నతి జరిగినప్పుడే వాస్తవిక వికాసము అనగలము.

ప్రాచీన కాలములో భారత భూమి ఈ స్థాయిలో ఉండేది.

కానీ ఈనాడు భౌతికమైన ఉచ్ఛస్థాయి మార్పుల వల్ల భౌతిక సుఖములు పొందగలుగుతున్న వ్యక్తి స్వార్థపరుడై, ధూర్తుడై, కృత్రిమ గొప్పదనము చూపించుటకు కుతూహలపడుతున్నాడు.

- రసాయనిక ఎరువుల వల్ల దూషిత ఆహారము వ్యక్తి మనస్సులను పాడుచేయుటయే కాక, యాంత్రీకరణవల్ల ఏర్పడిన ప్రదూషణ మానవజాతి ఆలోచనా స్థాయిని పూర్తిగా దిగజార్చి వేసినది.
- ఈనాటి విజ్ఞానము ఇలాగే కొనసాగితే మానవజాతి మొత్తమూ రాబోయే శతాబ్దంలో అంతరించి పోతుంది అని అనేక మంది మేధావులు, శాస్త్రజ్ఞులు, భవిష్యత్ వక్తలు తెలుపుతున్నారు.

ప్రాచీన కాలపు జ్ఞాన విజ్ఞానపు ఆధారములు ఈనాటి కంటె భిన్నములు.

- ఏ విధంగా ఈనాడు ప్రతి వస్తువును జడ జగత్తులో భౌతిక పరమాణువులలో వెతుక్కుని పొందు తున్నారో, పూర్వకాలము ప్రతీదీ ఆత్మిక జగత్తులో అన్వేషణ చేసేవారు.

*అందరికీ తెలిసిన వైజ్ఞానిక తథ్యము ఏమిటంటే,*

దృగ్గోచర ప్రత్యక్ష స్థూల పదార్థము కంటే సూక్ష్మ అదృశ్య పదార్థము ఆకాశములో అనేక రెట్లు ఎక్కువగా ఉంటుంది. ఉదాహరణకి పృథ్వి మీద 100 టన్నుల నీరు వుంది అనుకుంటే ఆకాశములో కోట్లాది కోట్ల టన్నుల నీరు అదృశ్య రూపంలో వుంటుంది.

- మన ఆలోచనలు, సంకల్పములు కూడా పదార్థములే.
  వీటిని ఉపయోగించుకుని ఒక విశిష్ట అయస్కాంత శక్తిని ఉత్పన్నము చేయవచ్చు.
- తద్వారా అదృశ్యజగత్తులో భ్రమణము చేయుచున్న విశేష పదార్థముల పరమాణువులను ఆకర్షిం చుకుని పొందవచ్చును.
- ఋషులు సృష్టిలో ఉన్న అన్ని పదార్థముల అణువులు మన శరీరములోనూ, మనః క్షేత్రములోనూ ఉన్నాయని గుర్తించి, శరీరములోనూ, మనస్సులోనూ దాగియున్న వివిధ శక్తులను ప్రోధి చేసుకుని ఆకాశక్షేత్రములో స్వేచ్ఛగా సంచరిస్తున్న వస్తువులను, శక్తులను పట్టుకొనగలిగారు.
- మన ప్రాచీన దేశపు జ్ఞాన, విజ్ఞాన పరిశోధనలన్నీ "గాయత్రీ మరియు యజ్ఞము" మీద ఆధారపడి జరిగేవి.

  గాయత్రి - జ్ఞాన రూపిణి అయితే,
  యజ్ఞము - విజ్ఞానమునకు ప్రతీక.
- గాయత్రీమంత్రపు 24 అక్షరముల శాస్త్రోక్త ఉపాసనా విజ్ఞానము ద్వారా శరీరము, మనస్సులో నిండియున్న అనేక అలౌకిక శక్తులను జాగృతము చేసుకొనవచ్చును.

❀ వేద మంత్రముల యొక్క విశిష్ట శబ్దశక్తి, విశిష్ట కుండ, సమిధ, హవిష్యముల ద్వారా ఉత్పన్నము చేయబడిన అతి సామర్థ్యవంతమైన అగ్ని, గాయత్రీ మంత్రముతో సమ్మిశ్రితము చేయబడినప్పుడు అద్భుత శ్రవణాతీత శబ్దతరంగములు ఆవిర్భవిస్తాయి.

-- వీటిని ప్రపంచములో ఏ భాగానికైనా పంపించవచ్చు.

-- విశేష వ్యక్తి శరీరములో నింపవచ్చు.

-- విశేష ప్రయోజనము కొరకు ప్రకృతి యొక్క గుహ్య గహ్వరములలో జొప్పించ వచ్చు.

-- వర్షము, ధాన్యము, పాలు, ఆరోగ్యము, ప్రాణము, జీవితము మొదలగు వాటి అభివృద్ధి కొరకు కూడా వీటిని ఉపయోగించుకొనవచ్చును.

❀ భావనలు, ఆలోచనా ప్రవాహములు తద్వారా పరిస్థితులను మార్చడానికి, యజ్ఞము ద్వారా ఉత్పన్నమయిన శక్తులను ఉపయోగించవచ్చు.

శ్రీ కేవలము భౌతిక కర్మకాండ యజ్ఞ ఫలితాలను ఇవ్వజాలదు.

అందుకే ఆథర్వణవేదములో "హే ప్రభో! మాకు మనస్సు ద్వారా యజ్ఞము చేయుట నేర్పించే గురువును పంపించు" అని కోరుతారు.

బృహదారణ్యకములో ఆత్మ యజమానిగా, శ్రద్ధ యజమాని పత్నిగా, వేద శిఖగా, వాణి హోతగా, ప్రాణము ఉద్గాతగా, చక్షువులు అధ్వర్యుగా, మనస్సు బ్రహ్మగా, చెవులు ఆగ్నిధ్రగా, నోరు ఆహవనీయ అగ్నిగా తెలుపబడినది.

❀ యజ్ఞము యొక్క జ్ఞాన పక్షమేమిటంటే, మనిషి వ్యక్తిగత జీవితములో పవిత్రముగా, సామాజిక జీవితములో ఉదారముగా వుండాలి.

-- యజ్ఞము యొక్క వైజ్ఞానిక పక్షములో సామూహికత జాగరూకత, అనుశాసన ప్రియత లాంటి సత్ప్రవృత్తులను అభ్యసించడము, దానికి తగిన వాతావరణము నిర్మించుట.

నేటి స్వార్థపరమైన సంకీర్ణత, ప్రత్యక్ష వాదమునే స్వీకరించి భౌతిక వాదము లోక మానసమును అతి నిమ్నస్థాయికి తీసుకు వెళుతోంది. దీనికి కారణము వాతావరణమే.

శ్రీ ఆలోచనలలోని కుత్సితత్వమును ఆపటము భౌతిక విధానముల ద్వారా సంభవము కాదు.

రావణాసురుని కాలములోని అవాంఛనీయ వాతావరణమును మార్చటానికి గాయత్రీ మంత్ర ద్రష్ట అయిన విశ్వామిత్రుడు సువిస్తృత యజ్ఞా యోజనములు చేసినాడు. వాటి రక్షణబాధ్యతలు రామలక్ష్మణులకు అప్పగించాడు. లంకా విజయము తరువాత కూడా వాతావరణము ఇంకా విషపూరితమై యున్నదని గమనించి మహర్షి వశిష్ఠుని నేతృత్వములో సప్తఋషుల సహాయ సహకారములతో పది

అశ్వమేధముల సునియోజిత శృంఖల జరుపబడినది. ఆ యజ్ఞముల స్మృతియే గంగానది ఒడ్డున దశాశ్వమేధ ఘట్టముగా ఉన్నది.

సూక్ష్మ వాతావరణ నిర్మాణము కొరకు శ్రీకృష్ణుని నేతృత్వములో పాండవులు సువిస్తృత రాజసూయ యజ్ఞము చేసారు.

శ్రీ ఈనాడు మళ్ళీ తిరిగి అటువంటి ఐతిహాసిక ప్రయత్నములు చేయవలసియున్నది.

- యజ్ఞ విధానములో ప్రాణ విద్యను తెలిసికొని యజ్ఞముల కర్మకాండలో శరీరములో ఉన్న వాయువుల యొక్క అలౌకిక శక్తి సామర్థ్యాలను సాక్షాత్కరింపచేసుకోవాలి.

-- కుడి, ఎడమ నాశికల ద్వారా సూర్య చంద్ర నాడుల రహస్యాన్ని తెలుపుటయే "పౌర్ణమాస్యేష్టి".

-- ఐదు ఇంద్రియములు, ఆరవ ఇంద్రియమయిన మనస్సు - ఈ ఆరు పశువుల బంధనమే "పశుబంధ యజ్ఞము".

-- బాహ్య ఇంద్రియ సంయమనము తరువాత ఆంతరిక దుష్ప్రవృత్తులను నివారించడానికి ఇడా, పింగళ స్వరములు సమభావము పొందుటయే "సోమయాగ, వాజపేయ యజ్ఞములు".

-- సుషుమ్నానాడి ద్వారా ప్రాణములను ఊర్ధ్వగమనము చేయించి శీర్షస్థానములో ఉన్న దేవతలకు సోమపానము చేయించుటయే "వాజపేయము".

- ఇటువంటి వంద యజ్ఞములు, తద్వారా నవరాష్ట్ర నిర్మాణానికి చేయవలసిన అశ్వమేధము చేయబడుతుంది.

యజ్ఞములన్నింటిలోనూ గాయత్రీ మంత్రాధిష్టాన దేవతయిన సవితా శక్తిని ఉపయోగించుకోవాలి. ఎందువలనంటే సవిత సంపూర్ణ విశ్వము యొక్క సూక్ష్మ భావనలు, ఆలోచనలకు కారణము.

- యజ్ఞాలలో మేధా యజ్ఞాలకు చాలా ప్రముఖ స్థానము వున్నది.
  "మేధ" అనే శబ్దానికి కలుసుకొనుట, బుద్ధి బలము, శక్తి అనే అర్థాలు ఉన్నాయి.

- వేదవాఙ్మయములో నాలుగు రకముల మేధా యజ్ఞములు బహుళ ప్రచారములో ఉన్నాయి.
  1) సర్వమేధము 2) నరమేధము 3) గోమేధము 4) అశ్వ మేధము.

దేశ కాల పరిస్థితులు, సామాజిక బాధ్యతలను మనస్సులో ఉంచుకుని ఈ మేధా యజ్ఞాలను ఒకదాని తరువాత ఒకటి సాధకుడు మరియు అభిరుచి గల సమూహాలు ఆచరణలో పెట్టాలి.

**1) సర్వ మేధము**

స్వయముగా సంపాదించిన సంపద, ప్రతిభ, ఆయువు సమిష్టి సత్ప్రయోజనాల కొరకు పూర్తిగా సమర్పణ చేయుట. హరిశ్చంద్రుడు, వాజశ్రవ లాంటి వారు ఇటువంటి యజ్ఞాలు చేసారు.

నేటి పరిస్థితులలో ఇటువంటి సమర్పణ సాధ్యమూ కాదు, ఉచితమూ కాదు.

యజ్ఞము యొక్క భావమును అర్థము చేసుకొన్నప్పుడు సమయ దానము, అంశదానము చేయగలిగే ఒక వందమంది వ్యక్తుల సునియోజిత క్రమబద్ధ సామూహిక ప్రయత్నము అనేక సమిష్టిగత సత్ప్రయోజనాలు సాధించుటకు చాలా బాగా ఉపయోగపడుతుంది.

- అందువల్ల భారతీయ యజ్ఞ దర్శనము అర్థము చేసుకున్న వ్యక్తులు పది పది మంది కలిసి, వారికి వీలైన సమయ దాన, అంశదాన నిర్ధారణ చేసుకుని,

-- ఆ సమయాన్ని, ధనమునూ, ఏ సమిష్టి సత్ప్రయోజనముల కొరకు దానిని వినియోగించుకోవాలో తక్షణము నిర్ణయించుకోండి.

**2) నర మేధము**

లోభ, మోహ, అహంకారముల వంటి కుసంస్కారములను వదిలివేసి తపః సంపన్నమయిన జీవిత విధానమునకు అలవాటు పడుట.

- పుత్రేషణ, విత్తేషణ, లోకేషణ, లాంటి కోరికల నుండి విముఖులగుట పైన చెప్పిన ఫలితాలను సాధించుటకు పూజ్య గురుదేవులు అందించిన సూత్రము,

"ప్రతీ రోజూ కొత్త జన్మ - ప్రతి రాత్రి కొత్త మృత్యువు".

పూర్వకాలపు ఋషులు చెప్పిన అనేక తపశ్చర్యలు ఈనాడు చేయగలిగే శారీరక మానసిక సామర్థ్యము కానీ, తదనుకూల వాతావరణము కానీ లేదు.

- కానీ పూజ్య గురుదేవులు నాలుగు సంయమముల అభ్యాసము వలన అనేక తపశ్చర్యల సత్ఫలితాలు పొందవచ్చని తెలిపారు. అవి,

i) <u>సమయ సంయమనము</u> : నిద్రలేచిన దగ్గర నుండి నిద్రపోయే మధ్య కాలమును చాలా జాగ్రత్తగా అతి విలువైన సంపదగా భావించి ఉపయోగించాలి.

ii) <u>ఇంద్రియ సంయమనము</u> : అన్ని ఇంద్రియాలు సాధకుని వశములోనే ఉండేటట్లు అభ్యసించే పరిస్థితులు ఏర్పరచుకోవాలి. ముఖ్యముగా స్వాదేంద్రియ, జననేంద్రియములు, వాక్కు.

iii) <u>విచార సంయమనము</u> : ఆలోచనా శక్తిని అర్థము చేసుకుని మనోమయ, విజ్ఞానమయ కోశములతో క్రమబద్ధ లక్ష్యశుద్ధికల ప్రయత్నాలు చేయుట.

iv) <u>అర్థ సంయమనము</u> : ధనమేకాక, ఉన్న వనరులన్నిటినీ అర్థవంతముగా అత్యధిక లాభము పొందేటట్లు ఉపయోగించుట.

### 3) గోమేధము

నిద్రాణమైయున్న సత్ప్రవృత్తులను జాగరణ చేసుకుని సమాజములో దైవీ గుణములు పెంచుట.

- వ్యక్తిగతముగా స్వాధ్యాయ సంయమనములను పాటిస్తూ, సమాజములో సత్సంగ సేవా కార్యములు ద్వారా ఈ యజ్ఞము యొక్క లక్ష్యములను పొందుటకు వీలవుతుంది.

### 4) అశ్వమేధము

ఈ యజ్ఞ విధానములో వ్యక్తిగత, సమిష్టిగత సామర్థ్యాలు రాష్ట్ర నిర్మాణము కొరకు ఉపయోగ పడతాయి.

- అశ్వమేధ యజ్ఞ ఫలితాలు పొందుటకు ముందు సవితతో మానసిక సంబంధము ఏర్పరచుకొనే గాయత్రీ మహావిద్య బహుళ ప్రచారము పొందాలి.

-- దాని తరువాత సామూహిక ప్రచండ గాయత్రీ ఉపాసన ద్వారా సౌరశక్తి సందోహన గావించి వాతావరణములోని ప్రదూషణను పారద్రోలి,

-- సత్ప్రవృత్తుల ప్రోధి జరగడానికి వీలయిన సూక్ష్మ వాతావరణము నిర్మించుటకు వివిధ సంఖ్యలో కుండములుగల సామూహిక గాయత్రీ యజ్ఞములను నిర్వహిస్తూ,
నాలుగు రోజుల పాటు జరిగే "సహస్ర కుండి గాయత్రి మహా యజ్ఞము" నిర్వహించాలి.

### మన కర్తవ్యము

- గాయత్రి యొక్క జ్ఞాన పక్షము, యజ్ఞము యొక్క విజ్ఞాన పక్షమును అర్థం చేసుకున్న మనము స్వయముగా అంశదాన, సమయదానమును చేస్తూ, నాలుగు సంయమనములను పాటిస్తూ,

-- ప్రతిరోజును భగవంతుడు ఇచ్చిన వరముగా గుర్తిస్తూ,

-- స్వాధ్యాయ, సంయమనములను సామూహిక సేవా సత్సంగాలుగా మలుచుకుంటూ,

-- గాయత్రీ మంత్ర సాధకుల సంఖ్య పెంచి,

-- సామూహిక యజ్ఞ విధానాలు అవలంభిస్తూ,
అశ్వమేధ యజ్ఞానికి కావలసిన వాతావరణమును తయారు చేయాలి.



నవ్యయుగావతరణకు ఏకాదశ పుష్పము

# తీర్థ పరంపర పునరుద్ధరణ శక్తి పీఠ స్థాపన

✲✧✲

- ✧ ప్రతి వ్యక్తిలోనూ సత్-తత్త్వము బీజ రూపములో ఉన్నప్పటికీ దాని జాగరణ ఏ తపశ్చర్యల ద్వారా సంభవమో, వాటిలో గాయత్రి అతి ప్రముఖ పాత్ర వహిస్తుంది
- ✧ వాతావరణం యొక్క సంస్కార ప్రభావమునకు ప్రభావితముకాని మనిషి ఉండడు
- ✧ ఉచ్ఛస్థరీయ గాయత్రీ సాధన చేయుటకు అభిరుచిగల సాధకులకు ప్రాణవంతమైన, సుసంస్కారవంతమైన వాతావరణం ఏర్పరచుటే హరిద్వార్‌లో బ్రహ్మవర్చస్ స్థాపన ఉద్దేశ్యము
- ✧ సాధన యొక్క సఫలత స్థలం, క్షేత్రము మరియు వాతావరణం యొక్క అసాధారణ సంస్కారముల మీద ఆధారపడి ఉంటుంది
- ✧ హరిద్వార్‌లో బ్రహ్మవర్చస్ నిర్మించబడిన స్థలంలో సప్తఋషుల ఆశ్రమాలు ఉండేవి
- ✧ సూక్ష్మ లోకాలలోని జ్ఞానగంగను గాయత్రి అంటారు
  దాని యొక్క భౌతిక స్వరూపము సకల పాపాలను నివారించే గంగ
- ✧ భారతీయ సనాతన ధర్మములో తీర్థముల, శక్తి పీఠముల పాత్ర తిరిగి తమ పురాతన ప్రాముఖ్యతను సంతరించుకొనునట్లు చేయుట ప్రతి భారతీయుని కర్తవ్యము
- ✧ భారతీయ ధర్మమునకు "గాయత్రి మంత్రము" జనని అయితే, "యజ్ఞము" జనకుడు
- ✧ ప్రతి గాయత్రి శక్తి పీఠములో తప్పనిసరిగా ఉండవలసిన పరిస్థితులు -
  గాయత్రి తత్త్వజ్ఞానము గురించి చెప్పుట,
  నిత్య జీవితంలో ఆచరించగలిగే సులభమైన ఉపాసనా విధానములు తెలుపుట
  ఉపాసనా విధి విధానములు తెలిపే చిన్న పుస్తకములు బహుమతిగా ఇచ్చుట
  నిత్య యజ్ఞము, నిత్య జపము యొక్క వ్యవస్థ

✲✧✲



- ఆత్మలో ఉన్న బ్రహ్మవర్చస్ జాగరణ కొరకు "గాయత్రి ఉపాసన" చాలా అవసరము.
- ప్రతి వ్యక్తిలోనూ సత్-తత్వము బీజ రూపములో ఉన్నప్పటికీ దాని జాగరణ ఏ తపశ్చర్యల ద్వారా సంభవమో, వాటిలో గాయత్రి అతి ప్రముఖ పాత్ర వహిస్తుంది.

-- ద్విజత్వము స్వీకరించినపుడు ప్రతి వ్యక్తి గాయత్రి మంత్ర దీక్షనే తీసుకోవలసి ఉంటుంది.

- అందువల్లనే దీనిని "గురు మంత్రము" అంటారు.

అంధకార యుగములో జన్మించిన సాంప్రదాయము అనేక దేవీదేవతలను, మంత్రములను, ఉపాసనా విధానములను నిర్మించి, వ్యక్తులను నిర్దిష్ట మార్గం నుండి చ్యుతులను చేసి వారిని అనేక రకములైన భ్రమలకు లోనుచేసింది. అందువల్ల అనాది కాలముగా భారతీయులకు, నిర్దిష్ట ఉపాసనా పద్ధతి చేజారిపోయి, ఆధార రహితమైన తెగిపోయిన గాలి పటమువలె దిశారహితముగా గాలివాటానికి అటు ఇటు కొట్టుకుంటూ అధఃపతనము చెందాము.

- గాయత్రీ ఉపాసన యొక్క అత్యద్భుత ఫలితాలను స్తుతించే సంఘటనలు భారతీయ దర్శనము మరియు యోగ శాస్త్రములో అడుగడుగునా లభిస్తాయి.

అయినా అనేకసార్లు విధి విధానాలన్నీ పూర్తిగా పాటించినప్పటికీ గాయత్రి మంత్ర ఉపాసన గురించి ఉల్లేఖింపబడిన ఫలితాలను పొందము.

- దీనికి కారణము వాతావరణము యొక్క ప్రభావమే.

ప్రాణవంతులైన వ్యక్తులు తమ తపోసాధన, సంకల్ప శక్తుల ద్వారా వాతావరణమును మార్చ గలుగుతారు. అయినప్పటికీ మానవుని వికాసములో వాతావరణ ప్రభావము చాల ఎక్కువ అన్నది నిర్వివాద సత్యము.

ఉపాసన వ్యక్తి యొక్క సంస్కారములకు సంబంధించినది.

- ప్రతి వాతావరణము మంచి - చెడు సంస్కారాలను కలిగి ఉంటుంది కనుక గాయత్రి ఉపాసనలో స్థానము, మరియు వాతావరణము యొక్క ప్రభావము నిశ్చయంగా అధికంగా ఉంటుంది.

కురు పాండవ యుద్ధము కొరకు స్థలమును నిర్ణయించడానికి శ్రీకృష్ణుడు ఒక విశేష దూతను

నియమించినాడు. అతడు తన అన్వేషణలో కురుక్షేత్రము వద్ద ఇరువురు స్వంత అన్నదమ్ములు పొడుచుకొనుట చూసాడు. ఈ విషయము శ్రీకృష్ణునికి తెలిపాడు.

❋ శ్రీకృష్ణునికి మొదటి నుండి అర్జునుడు అతి భావుకుడు కనుక యుద్ధము పరిత్యజించవచ్చును అనే సందేహము ఉన్నది. అందుచేత అన్నదమ్ములు కలహించుకొనే సంస్కారముగల కురుక్షేత్ర స్థలమును యుద్ధరంగంగా నిర్ణయించాడు.

శ్రవణ కుమారుడు కూడ ఒకసారి తల్లిదండ్రులను తీర్థయాత్ర చేయిస్తున్నపుడు వాళ్ళని ఒక చోట కటుభాషణలతో నిందించినట్లు తెలుస్తోంది. ఆ స్థలం దాటిన తరువాత అతను అత్యధికముగా పశ్చాత్తాప పడ్డాడు. అప్పుడు అతని తండ్రి ఆ సంఘటన యొక్క కారణం ఆ స్థానం యొక్క సంస్కారము అని తెలిపి శ్రవణ కుమారుని ఓదార్చినాడు.

❋ ఆ స్థలములో ఒకప్పుడు మయుడనే దానవుడు అతని తల్లిదండ్రులను బంధించి చంపివేశాడు.

కుంతిదేవి గురించి కూడ ఇటువంటి సంఘటనే పురాణాలలో తెలుపబడి ఉన్నది.

❋ భూమి యొక్క సంస్కారము ఒక సునిశ్చిత వాస్తవమని పవిత్ర జలాశయాలకు, దేవ మందిరాలకు, స్మశాన స్థలాలకు వెళ్ళి ఎవరయిన అనుభవము పొందవచ్చును.

❋ కూలూ లోయలోని భూమి ఆపిల్ పళ్ళకు ప్రశస్తి చెందినది. ఎంత మంచి ఋతువు, నీరు, ఎరువులు వేసినప్పటికి ఆ స్థాయి ఏపిల్ పండ్లు వేరొకచోట ఉత్పత్తి చెందలేవు.

-- అదే విధముగా నాగపూర్ కమలాలు, ఘుసావల్ అరటిపండ్లు, లక్నో ఖర్జూరాలు, కాశీలోని మామిడిపండ్లు విశిష్ట లక్షణాలు కలవిగా రూపొందుతాయి.

-- హర్యానాలోని ఆవులు, కుహాకాఫ్‌లోని సౌందర్యము, రష్యాలోని అజరబేజాన్‌లో శతాయుష్కుల సంఖ్య చాలా ఎక్కువ.

శ్రీ ఇవన్నీ వాతావరణం యొక్క సంస్కార ప్రభావములు.
తద్వారా ప్రభావితముకాని మనిషి ఉండడు.

ఈనాటి పరిస్థితులలో అన్ని స్థలములు సంస్కార విహీనం అయిపోవుటచే అనేకసార్లు గాయత్రీ ఉపాసనలు ఆశించిన ఫలితాలు ఇచ్చుటలేదు.

❋ ఉచ్ఛస్థరీయ గాయత్రీ సాధన చేయుటకు అభిరుచిగల సాధకులకు ప్రాణవంతమైన, సుసంస్కారవంతమైన వాతావరణం ఏర్పరచుటే హరిద్వార్‌లో బ్రహ్మవర్చస్ స్థాపన ఉద్దేశ్యము.

శ్రీ సాధన యొక్క సఫలత స్థలం, క్షేత్రము మరియు వాతావరణం యొక్క అసాధారణ సంస్కారముల మీద ఆధారపడి ఉంటుంది.

అలవాటైన వాతావరణంలో అలవాటుపడ్డ దినచర్యవల్ల ఈ విధమైన సఫలత్వం సంభవం కాదు. ఆహార విహారములు, దినచర్య మారుట వల్ల కుటుంబ సభ్యులు, పరిచితులు విచిత్రముగా చూస్తారు. అద్భుతగులుతారు.

❋ ప్రాచీన కాలంలో హిమాలయ క్షేత్రాన్ని స్వర్గంగా పిలచెడివారు.
దేవమానవులు నివశించే స్థలం ఇదే.

-- థియోసాఫికల్ సొసైటీ ప్రకారం దివ్య ఆత్మలు ఇప్పుడు కూడ అక్కడ నివశిస్తున్నాయి.

-- హనుమంతుడు, అశ్వద్ధామ మొదలగు చిరంజీవులు ఈ క్షేత్ర నివాసులే.

-- ఋషులు, అవతార పురుషులు తమ తపశ్చర్యలను ఇక్కడే చేసారు.
గురు వశిష్టుని గుహ ఇక్కడే ఉన్నది.
ఈ క్షేత్రములోనే వసోధార అనే స్థలంలో వ్యాసుడు, వినాయకుడు కలసి 18 పురాణాలు రచించారు.
భగీరధుడు, పరశురాముడు, విశ్వామిత్రుడు, దధీచి వంటి ప్రతాపవంతుల తపశ్చర్యలన్నీ హిమాలయ క్షేత్రములోనే సుసంపన్నమయినాయి.

❋ హరిద్వార్‌లో బ్రహ్మవర్చస్ నిర్మించబడిన స్థలంలో సప్తఋషుల ఆశ్రమాలుండేవి. వారి తపస్సునకు విఘ్నము కలుగకుండా ఈ స్థలంలో గంగ ఏడు పాయలుగా చీలి ఏడు ద్వీపాలు ఏర్పడ్డాయి.

-- ఈ ఏడు ద్వీపాలలో అత్యంత దట్టమైన పెద్ద పెద్ద వృక్షాలు ఎదిగివున్నాయి.

-- ఈ స్థలములలో ఇప్పటికీ జన ప్రవేశం జరుగలేదు. కనుక సాధకులు బ్రహ్మవర్చస్ ఆశ్రమములో నివశిస్తున్నా, తమ సాధనలు ఈ నిర్జన ద్వీపములో చేసుకుంటారు.

❋ గంగానది ఒడ్డు యొక్క మహాత్మ్యము అందరకు తెలిసినదే.

-- గంగానదిలో ఏర్పడ్డ ద్వీపములు హిమాలయ క్షేత్రము యొక్క సమ్మిళిత ప్రభావము ఎంత మంచి ఫలితాలు ఇస్తుందో సాధకులు ఊహించుకొనవచ్చును.

❋ సూక్ష్మ లోకాలలోని జ్ఞానగంగను గాయత్రి అంటారు. దాని యొక్క భౌతిక స్వరూపము సకల పాపాలను నివారించే గంగ. రెండూ ఒకే తత్వము యొక్క రెండు రూపాలు.

-- శివుని శిరస్సు నుండి ఉద్భవించిన ఈ జ్ఞాన గంగయే భాగీరధి స్వరూపము దాల్చినది.

-- గాయత్రి మరియు గంగ యొక్క జన్మ తిథులు ఒకేరోజు, అదే జ్యేష్ట శుద్ధ దశమి.

ఈనాడు తీర్థములు శక్తి పీఠములుగా కాక సంస్కారహీనుల పర్యాటక కేంద్రములుగా, మనో రంజనము కోసము వెళ్ళే స్థలాలుగా మారాయి. తీర్థ యాత్రలకు వెళ్ళేవారు కూడ ఆ స్థలము యొక్క విశిష్టతను తెలుసుకోకుండా, విభిన్న మనోవృత్తులు గలవారు ఒక బస్సును మాట్లాడుకొని ఎక్కడా ఒకపూట కూడ ఆగకుండా, తమ తమ సూక్ష్మకారణ శరీరాలలో ఆ క్షేత్రపు ప్రభావము పడనీయ

కుండా 4 రోజులలోనే 4 ధామాల యాత్ర అని, 15 రోజులలోనే దక్షిణ దేశయాత్ర పూర్తి చేసుకొని, ఆర్థికంగా కొంత పోగొట్టుకుని ఇంటికి చేరుతారు.

ఆశ్చర్యము ఏమిటంటే, సత్యవాక్ దురంధరులైన తత్వదర్శి ఋషులు, ఏ మూలభూత ఉద్దేశ్యమును మనస్సులో ఉంచుకొని శ్రద్ధ, విశ్వాసాలకు ఆలవాలమైన ధర్మకేంద్రములను నిర్మించి విశిష్ట లక్షణాలు గలదిగా వర్ణించారో, ఆ క్షేత్ర మహిమను ఈనాడు మనం నమ్మలేకపోవుచున్నాము.

❋ ఆ ఫలితాలు ఎందుకు రావటము లేదు అనేది ఎవరూ ఆలోచించరు.

ఇప్పటికీ సమయం మించిపోలేదు. పురాతత్వ శాస్త్రవేత్తలు ధ్వంసావశేషములను చూసి పురాతన వైభవాన్ని కీర్తిస్తారు. అదే విధముగా తీర్థముల గొప్పతనాన్ని కీర్తిస్తూ కూర్చొనుటవల్ల ప్రయోజనం లేదు. గత వైభవమును పునరుద్ధరించుటకు అవసరమైన చర్చలు, ధార్మిక విశ్వాసముగల వ్యక్తులు సత్వరము చేపట్టకపోయిన, తీర్థములలో పుణ్యక్షేత్రములలో దురుపయోగమవుచున్న విపుల ధనరాశి లోకమానసం యొక్క నిందకు గురిఅయి, ఆ విధమైన కార్యక్రమాలకు ప్రజా సహకారము ఆగిపోవచ్చును.

❋ భారతీయ సనాతన ధర్మములో తీర్థముల, శక్తి పీఠముల పాత్ర తిరిగి తమ పురాతన ప్రాముఖ్యతను సంతరించుకొనునట్లు చేయుట ప్రతి భారతీయుని కర్తవ్యము.

❋ కాలము యొక్క ఈ పిలుపును అర్థము చేసుకొని గాయత్రీ తీర్థ స్థాపన హరిద్వార్‌లో గంగానది ఒడ్డున హిమాలయాలలో స్థాపించబడినది.

-- మీ మీ క్షేత్రాలలో ఉన్న పవిత్ర స్థలాలను ఎన్నుకొని ఋషులు ఏర్పరచిన తీర్థ స్థలాలకు ధీటుగా శక్తి పీఠముల నిర్మాణము జరగాలి.

❋ హరిద్వార్‌లోని బ్రహ్మవర్చస్‌లో 24, 24 గదులు గల 3 అంతస్తులు ఉన్నాయి.
ఇది త్రిపదా గాయత్రి యొక్క మూర్తిమంతమైన స్వరూపము.

తీర్థములలో శిక్షణ ఇవ్వబడే (1) సాధన (2) బ్రహ్మ విద్య (3) లోక నిర్మాణము యొక్క ప్రశిక్షణ వ్యక్తిగత ఉపాసనతో పాటు నేర్పబడుతుంది.

శిక్షణ కాలము ఒక నెల అయినా నేటి సమాజంలోని పరిస్థితులను గుర్తించి, పై మూడింటి యొక్క సంక్షిప్త శిక్షణ 10, 10 రోజుల లఘు బ్రహ్మవర్చస్ సత్రములుగా నడుస్తాయి.

❋ భారతీయ ధర్మమునకు "గాయత్రి మంత్రము" జనని అయితే, "యజ్ఞము" జనకుడు.

రానున్న రోజులలో ఎల్లోపతి, క్రోమోపతి, హోమియోపతి, ఎలక్ట్రోపతి మొదలగు చికిత్సా విధానములన్నీ వెనుకబడి యజ్ఞోపతి ప్రపంచంలోని సర్వ శ్రేష్ఠ చికిత్సా విధానముగా అభిరుచిగల సాధకులు తీవ్రయత్నం ద్వారా సంభవం కావచ్చును.

③ బ్రహ్మవర్చస్‌లోని మూడవ అంతస్తులో ఈ విధమైన వైజ్ఞానిక ప్రయోగ పరీక్షల కొరకు ప్రపంచంలో నేడు ఉపయోగంలో ఉన్న అన్ని రకముల యంత్రములు స్థాపించబడి ఉన్నాయి.

② రెండవ అంతస్థులోని 24 గదులలో 48 మంది సాధకులు ఒక నెలపాటు శిక్షణ పొందుతూ సాధన ఉపాసనల యొక్క నిర్ధారించబడిన కార్యక్రమాలు పూర్తి చేస్తారు.

-- వీటిలో గాయత్రి యొక్క వైదిక, సావిత్రి యొక్క తాంత్రిక విధి విధానాల సంతులిత సమన్వయము చేయబడినది. అంతేకాక ప్రపంచంలో లభ్యమయ్యే అన్ని రకముల వైజ్ఞానిక ఆధ్యాత్మికతను ప్రతిపాదించగలిగే పాఠ్య సామాగ్రి సేకరించబడినది.

① క్రింది అంతస్థులో ఉన్న 24 గదులలో గాయత్రి అక్షర శక్తిని తెలిపే 24 శక్తిధారల ప్రతీకమైన ప్రతిమలు స్థాపించబడ్డాయి. సాధకునికి ఏ శక్తిధార అవసరమో దాని సామీప్యము వల్ల సాధకుడు సత్వరమే లాభం పొందగలుగుతాడు.

**ప్రతి గాయత్రి శక్తి పీఠములో దిగువ తప్పనిసరిగా ఉండవలసిన పరిస్థితులు**

① దర్శనము కొరకు వచ్చిన ప్రతి యాత్రికుడికి గాయత్రి తత్వజ్ఞానము గురించి చెప్పుట, దానిని ఉపయోగించుకోమనే ప్రేరణ ఇచ్చుట.

② సామాన్య జీవిత విధానంతో కలిపి ఆచరించగలిగే సులభమైన ఉపాసనా విధానములు తెలుపుట.

③ ఉపాసనలో రుచి కలిగిన దర్శనార్థులకు గాయత్రీ మాత యొక్క చిన్న చిత్రపటములు, ఉపాసనా విధి విధానములు తెలిపే చిన్న పుస్తకములు బహుమతిగా ఇచ్చుట.

④ సులభముగా అర్థమయ్యే, ప్రేరణను ఇచ్చే తక్కువ మూల్యములో లభించే గాయత్రీ సాహిత్యము అందుబాటులో ఉంచుట.

⑤ నిత్య యజ్ఞము, నిత్య జపము యొక్క వ్యవస్థ.

⑥ ఉచ్ఛస్థాయి గాయత్రీ సాధన కోరే వారికి తగిన మార్గదర్శనము, ఉండటానికి వసతి, ఆహార వ్యవస్థ కలిగించుట.

## సాహిత్యం వివరాలు

| | | |
|---|---|---|
| 1. | నవ్యయుగావతరణకు ఏకాదశ పుష్పాలు | 140.00 |
| 2. | నవయుగ సాహిత్యము | 180.00 |
| 3. | పరివ్రాజకుల కరదీపిక | 180.00 |
| 4. | ఐశ్వర్యము యొక్క మానసికస్థితి | 160.00 |
| 5. | సీక్రెట్ డాక్ట్రిన్ ఉపన్యాసాలు | 375.00 |
| 6. | సావిత్రి ఉపన్యాసాలు | 210.00 |
| 7. | నవయుగాన్ని నిర్మించే సావిత్రీ సాధన | 150.00 |
| 8. | యూనివర్సల్ మైండ్ | 130.00 |
| 9. | అమృతత్వ విద్య | 120.00 |
| 10. | పతంజలి యోగసూత్రాలు | 150.00 |
| 11. | భగవద్గీత ఉపన్యాసాలు 5 భాగాలు | 670.00 |
| 12. | ఆణిముత్యాలు (పై 5 భాగాల ముఖ్యాంశాలు) | 130.00 |
| 13. | మాస్టర్ ఆర్.కె. లెటర్స్ | 150.00 |
| 14. | ఆత్మకథ | 60.00 |
| 15. | అకల్ట్ అనాటమీ, ఆస్ట్రాలజీ, వేదిక్ వాస్తు, హోమియోపతి | 40.00 |
| 16. | విశిష్ట యోగసాధనలు | 40.00 |
| 17. | భారతీయ జీవిత విధానము | 30.00 |
| 18. | శ్రీసూక్తము | 20.00 |
| 19. | ప్రకృతి ఎల్లప్పుడూ కరెక్టే | 15.00 |
| | స్వర్ణయుగము మాసపత్రిక సంవత్సర చందా | 240.00 |

ప్రతులకు :


✧ పి. సీతారాముడు, కోమటిగుంట, కాళ్ళ మండలము, ప.గో. జిల్లా. 534 237
ఫోన్ నెం. : 90106 47325, 08816 - 241359

✧ శ్రీమతి ఎమ్.వి. సుబ్బులు — హైదరాబాద్ — 94909 94835, 040-23042320

✧ శ్రీమతి కె. సౌజన్య — విశాఖపట్నం — 98858 74477